అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

శుక్రవారం 7-7-2023 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 138 | Published from Karimnagar, Rangareddy, Hyderabad, Khammam | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50


చట్టాలు రాజ్యాంగ విరుద్ధంగా ఉంటే ఉపసంహరించుకోవాల్సిందే : బాంబే హైకోర్టు



ముంబయి: చట్ట సభలు రూపొందించిన చట్టాలు రాజ్యాంగ విరుద్ధంగా వుంటే వాటిని ఉపసంహరించుకోవాల్సిందేనని బాంబే హైకోర్టు స్పష్టం చేసింది. నకిలీ, తప్పుడు సమాచార వ్యాప్తిని నిరోధించేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ఐటీ నిబంధనలపై విచారణలో బాంబే హైకోర్టు ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. చట్టంలోని నిబంధనలు రూపొందించేప్పుడు మన ఉద్దేశాలు ఎంత ఉన్నతంగా ఉన్నా సరే.. వాటి ప్రభావం రాజ్యాంగ విరుద్ధంగా ఉంటే వాటిని మానుకోవాల్సిందేనని స్పష్టం చేసింది. ఐటీ నిబంధనలకు వ్యతిరేకంగా దాఖలపై పిటిషన్లను హైకోర్టు గురువారం విచారించింది. ఆన్‌లైన్ కంటెంట్‌లో...2లో

తెలంగాణ హైకోర్టు సీజేగా అలోక్ అరదే

ఏపీ హైకోర్టు సీజేగా ధీరజ్ సింగ్ ఠాకూర్



- మరో ఐదు హైకోర్టులకు సీజేలు.. సుప్రీం కోర్టు కొలీజియం సిఫారసు

నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు కొత్త ప్రధాన న్యాయమూర్తుల పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. తెలంగాణ హైకోర్టుకు జస్టిస్ అలోక్ అరదే , ఏపీ హైకోర్టుకు జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ను కొలీజియం సిఫారసు చేసింది. సుప్రీంకోర్టు కొలీజియం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో సహా కేరళ, ఒడిశా, బాంబే, గుజరాత్, మణిపూర్ ఏడు రాష్ట్రాల హైకోర్టులకు కొత్త ప్రధాన న్యాయమూర్తులను సిఫారసు చేసింది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని...9లో

జల్.. జంగల్.. జమీన్ కల సాకారం

ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్



- 6శాతం రిజర్వేషన్లు 10శాతానికి పెంపు
- గడపగడపకూ సంక్షేమ ఫలాలు :మంత్రి కొప్పుల ఈశ్వర్

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోడు హక్కు పత్రాల పంపిణీ

నవతెలంగాణ - సిరిసిల్ల

జల్ జంగల్ జమీన్.. గిరిజన హక్కుల కోసం పోరాడిన కొమురం భీమ్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనుల కల సాకారం చేశారని ఐటీ, పరిశ్రమల, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి గిరిజన రైతులకు పోడు భూముల పట్టాలు పంపిణీ చేశారు. సందర్భంగా సభలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ముందు చూపుతో రాష్ట్ర ప్రభుత్వం ...9లో

త్వరలో ధరణి ఫైల్స్

ఆధారాలతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్

- ధరణిలో పెట్టుబడిదారులెవరో కేంద్రం నిగ్గు తేల్చాలి :రేవంత్ రెడ్డి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ధరణి పోర్టల్ అక్రమాలపై త్వరలో 'ధరణి ఫైల్స్' విడుదల చేస్తామని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ధరణికి సంబంధించి టెర్రాసిస్ కంపెనీ మాత్రమే బయటకు కనిపిస్తున్నదని, కానీ దీని వెనక పెద్ద మాఫియా దాగుందని ఆరోపించారు.దీనికి సంబంధించిన ఆధారాలను సీరియల్‌గా బయటపెడతామనీ, దోపిడీలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని చెప్పారు. ధరణిలో పెట్టుబడిదారులెవరో కేంద్ర ప్రభుత్వం నిగ్గు తేల్చాలని బీజేపీ అధ్యక్షులు కిషన్‌రెడ్డికి సవాల్ విసిరారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేతలతో కలిసి 'కాంగ్రెస్ భూమి డిక్లరేషన్' పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ ధరణి రూపేణా ప్రజల ఆస్తులు, భూములు, వ్యక్తిగత వివరాలు విదేశీయుల చేతుల్లోకి వెళ్తున్నాయని ఆరోపించారు. ధరణి పోర్టల్‌లో బ్రిటిష్ ఐల్యాండ్‌కు సంబంధించిన పెట్టుబడులు ఉన్నాయన్నారు. ధరణి మొత్తం యువరాజు మిత్రుడు గాదె శ్రీధర్‌రాజు చేతుల్లో ఉందని తెలిపారు. దారి దోపిడీ దొంగలకంటే భయంకరమైన దోపిడీ జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల ఎకరాల ప్రభుత్వ భూములు మాయవుతున్నాయని తెలిపారు. ధరణి పోర్టల్ నిర్వహిస్తున్న సంస్థలో పెట్టుబడి పెట్టిన వారంతా ఆర్థిక నేరగాళ్లు అని ఆరోపించారు. ధరణిలోని అనేక లోటుపాట్లను ఆసరాగా చేసుకుని నిషేధిత జాబితాలోని భూములను అనుచరులకు రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వ భూములను అనుచరులకు రిజిస్ట్రేషన్ చేసి వెంటనే ప్రొహిబిషన్ లాక్ చేస్తున్నారని వివరించారు. ప్రభుత్వ భూములకు యజమానులను సృష్టించడం, అనంతరం ఆ భూములను బదలాయించడం, ఆ తర్వాత వాటిని లేఅవుట్లు వేసి అమ్ముకోవడం వంటి తతంగం నడుస్తోందని విమర్శించారు. దేవాదాయ భూములను అక్రమంగా ఫార్మా కంపెనీలకు కట్టబెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. దాన్ని రద్దు చేయాలంటే కేసీఆర్ భయపడుతున్నారని చెప్పారు. ఈ విషయంలో సీఎం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. అందులో జరిగిన అక్రమాలను జులై ...9లో

వితండ వాదం..

లింగ సమానత్వానికే యూసీసీ : బీజేపీ

- వ్యక్తిగత చట్టాలను సవరిస్తే సరిపోతుందంటున్న నిపుణులు



ఎవరెన్ని అభ్యంతరాలు, సందేహాలు వ్యక్తం చేస్తున్నప్పటికీ ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)పై ముందుకే వెళ్లాలని బీజేపీ భావిస్తోంది. 'ఒకే దేశం...ఒకే రాజ్యాంగం' అని ప్రవచిస్తున్న ఆ పార్టీ లింగ సమానత్వం సాధించాలంటే యూసీసీ అవసరమని వితండవాదం చేస్తోంది. తద్వారా ఈ రెండింటికీ లంకె పెట్టాలని చూస్తోంది. మహిళలపై కొనసాగుతున్న వివక్షను అంతం చేయాలంటే దేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న వ్యక్తిగత చట్టాలను (పర్సనల్ లా) సవరించాలని 21వ లా కమిషన్ నివేదిక సూచించింది. అయితే 22వ లా కమిషన్ గత నెలలో ఇచ్చిన నివేదికలో తాజా అంశాలను చేర్చింది.

న్యూఢిల్లీ : భోపాల్‌లో జరిగిన సభలో ప్రధాని నరేంద్ర మోడీ యూసీసీ అంశాన్ని లేవనెత్తి ఈ తేనెతుట్టెను కదిల్చారు. ఎన్నికలలో లబ్ధి పొందేందుకు వీలుగా హిందూ శక్తులను ఏకం చేయడానికి యూసీసీని తెర పైకి తెస్తున్నారని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. అయితే బీజేపీ 1996లో తన ఎన్నికల ప్రణాళికలోనే లింగ సమానత్వం సాధించాలంటే యూసీసీ అవసరమని అభిప్రాయపడింది. యూసీసీ అంటే లింగ సమానత్వమే అని బీజేపీ జాతీయ ప్రతినిధి ఆర్‌పీ సింగ్ చెబుతున్నారు. కులాలు, మతాలు, జాతులకు అతీతంగా మహిళలందరికీ సమాన హక్కులు ఉండాలని ఆయన తెలిపారు. 'దేశంలోని అన్ని మతాల బాలికలకు వివాహ వయసు 18 సంవత్సరాలు కాకుండా 15 సంవత్సరాలు ఎందుకు ఉండాలి? దేశంలోని మహిళలందరికీ దత్తత చట్టాలు ఒకేలా ఎందుకు ఉండకూడదు? బహుభార్యత్వంతో మహిళలు ఎందుకు బాధపడాలి? ఇవన్నీ ఆందోళన కలిగించే విషయాలు' అని ఆయన వివరించారు. ఆ విధంగా ఆయన లింగ సమానత్వానికి, యూసీసీకి ముడిపెట్టారు.

బీజేపీ ఏం చెబుతోంది?

బీజేపీ ఎన్నికల ప్రణాళికలను పరిశీలిస్తే 1996 ప్రణాళికలో 'మహిళా శక్తి : సాధికారత దిశగా' అనే శీర్షిక కింద యూసీసీ ప్రస్తావన ఉంది. 1998 ప్రణాళికలో 'మహిళా శక్తి : మహిళల సాధికారత' అనే శీర్షిక కింద మరోసారి యూసీసీ ప్రస్తావన తెచ్చారు. 2004 ప్రణాళికలో 'మా కర్తవ్యం-కట్టుబాట్లు' అనే శీర్షిక కింద యూసీసీపై ఏకాభిప్రాయం సాధిస్తామని తెలిపారు. లింగ సమానత్వం కోసం యూసీసీని తీసుకొస్తామని, తిరోగమన వ్యక్తిగత చట్టాల రాజ్యాంగ బద్ధతకు చెల్లుచీటీ ఇస్తామని ప్రకటించారు. యూసీసీని రూపొందించేందుకు కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని 2009 ప్రణాళికలో తెలిపారు. 2014 ప్రణాళికలో ,2019 ఎన్నికల ప్రణాళికలో కూడా ఇవే పదాలను చేర్చారు.

వ్యక్తిగత చట్టాలను సంస్కరిస్తే చాలు

లింగ సమానత్వం కోసం చట్టపరమైన సంస్కరణలు తేవాలంటే యూసీసీ అవసరమే లేదని న్యాయ నిపుణులు, హక్కుల కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. లింగ సమానత్వం కోసం నిబంధనలు రూపొందించడానికి వ్యక్తిగత చట్టాలను సంస్కరించాలంటూ 21వ లా కమిషన్ చేసిన సూచన అనుసరణీయమని ...2లో

తొందరపాటు తగదు

యూసీసీపై అమర్త్యసేన్



శాంతినికేతన్ : ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)కి, హిందూ రాష్ట్ర భావనకు సంబంధం ఉన్నదని నోబెల్ బహుమతి గ్రహీత, ప్రముఖ ఆర్థికవేత్త అమర్త్యసేన్ చెప్పారు. భారతదేశ అభివృద్ధికి హిందూ రాష్ట్రం సరైన దారి కాదని వ్యాఖ్యానించారు. పైగా అది కొన్ని అభివృద్ధి కట్టడాలను కూల్చివేస్తుందని తెలిపారు. కష్టమైన విషయాలను సులభతరం చేయడానికి యూసీసీ రూపంలో నిరూపితం కాని ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మన సమాజంలో మతాలు, చట్టాలు, విధేయతలు వంటి వైవిధ్యాలు ఉన్నాయని, విభేదాలను ...2లో

జీపీ కార్మికుల వల్లే అవార్డులు

వారి పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు



- కనీస వేతనం అమలు చేయాలి
- మల్టీపర్పస్ పని విధానాన్ని రద్దు చేయాలి : తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మిక, ఉద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మెన్ పాలడుగు భాస్కర్
- రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలోకెళ్లిన జీపీ కార్మికులు

నవతెలంగాణ- విలేకరులు

"కార్మికుల కష్టం వల్లే గ్రామ పంచాయతీలకు ఎన్నో ఉత్తమ అవార్డులు వస్తున్నాయి.. దేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ట పెరిగింది. అలాంటి కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది.. కనీస వేతనం లేదు.. ఏండ్ల తరబడి పనిచేస్తున్నా పర్మినెంట్ లేదు.. మల్టీపర్పస్ పని విధానంతో శ్రమ దోపిడీకి గురవుతున్నారు.." అని తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మిక, ఉద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మెన్, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ...9లో



19న అఖిలపక్ష సమావేశం


20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమవుతున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశాల్లో ఉమ్మడి పౌర స్మృతి బిల్లును ప్రవేశపెట్టబోతున్నారనే ప్రచారం జరుగుతోంది. మరోవైపు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేను రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఓడించేందుకు కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు ఏకమవుతుండటంతో ఈ సమావేశాలు వాడివేడిగా...9లో

కమ్యూనిస్టులతో కయ్యం వద్దు

మీరో మేమో తేల్చుకుంటాం



- 'స్లమ్స్' అనడానికి సిగ్గు అనిపించడం లేదా?
- కబ్జాకోరులను వదిలిపెట్టి..పేదలపై కేసులా?
- ఇండ్లులేని వారికి గూడు కల్పించే బాధ్యత సర్కారుదే : సీపీఐ ధర్నాలో కూనంనేని

వివరాలు 9లో




అందరూ థెరపిస్టులే

సామాజిక మాధ్యమాలే వేదిక

భారత్‌లో సామాజిక మాధ్యమాల వాడకం తీవ్రంగా పెరిగింది. పిల్లల నుంచి పెద్దల వరకు.. సోషల్ మీడియాను అధికంగా వాడుతున్నారు. అలాగే, ఇటు సోషల్ మీడియా ద్వారా తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తూ ఎందరో అనామకులు సైతం ప్రభావశీలురుగా మారుతున్నారు. ప్రజలు ఇప్పుడు సోషల్ మీడియా మాయలో పడిపోయారు. ముఖ్యంగా, కరోనా, తదనంతర పరిస్థితులు ఈ మార్పునకు కారణమవుతున్నాయి. పేరు కోసమో, సంపాదన కోసమో, ప్రభావితం చేయాలన్న లక్ష్యమో.. ఏదైనప్పటికీ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉండాలని పలు సోషల్ మీడియా ఖాతాల నిర్వాహకులు తహతహలాడుతున్నారు.

- ఆన్‌లైన్ కౌన్సిలింగ్‌లతో ప్రజల జీవితాలతో ఆటలు
- హెచ్చరిస్తున్న ఆరోగ్య,వైద్య నిపుణులు



న్యూఢిల్లీ : సామాజిక మాధ్యమాలే వేదికగా థెరపిస్టుల అవతారమెత్తుతున్నారు. నిపుణులు కాకపోయినప్పటికీ, విషయంపై అవగాహన లేకున్నా.. ఆన్‌లైన్‌లో సలహాలు, కౌన్సిలింగ్‌లు ఇస్తున్నారు. ఇలాంటి వీడియోలు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్‌లలో కుప్పలు తెప్పలుగా వచ్చి పడుతున్నాయి. బయటకు వెళ్లి వైద్యులను కలిసి డబ్బు వృథా చేసుకోవడం ఎందుకని ఆలోచిస్తున్న కొందరు.. ఈ ఆన్‌లైన్ థెరపిస్టులు ఇస్తున్న సలహాలను, సూచనలను పాటిస్తూ కష్టాలను కొనితెచ్చుకుంటున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఆసోం రాజధాని గువహతికి చెందిన 36 ఏండ్ల ఆస్పత్రి నిర్వాహకురాలు ఇలాగే ఆన్‌లైన్‌లో ఎదురైన తన అనుభవాన్ని పంచుకున్నది. నెల రోజుల ముందు పెండ్లిని రద్దు చేసుకున్న ఆమె.. తీవ్రంగా డిప్రెషన్‌లోకి వెళ్లిపోయింది. ఈ సమయంలో ఆమె ఒక మొబైల్ యాప్ ద్వారా అజ్ఞాత 'థెరపిస్టు'ను సంప్రదించింది. ఉచిత చాట్ సెషన్ ద్వారా కౌన్సెలర్‌గా పిలవబడే ఒక వ్యక్తి కొన్ని కథలను ఆ మహిళకు చెప్పటం ప్రారంభించాడు. అయితే, వారు ఇచ్చిన సలహాలు, సూచనలు భరించలేక వెంటనే సెషన్‌ను ముగించినట్టు చెప్పింది. ఆన్‌లైన్‌లో ఇలాంటి వ్యక్తులపై నియంత్రణ, వారి అర్హతలు, శిక్షణ, ప్రమాణాల పూర్తి భయంకరమైన లోపాన్ని హైలైట్ చేస్తున్నదని నిపుణులు హెచ్చరించారు. రెండు రోజుల తర్వాత కౌన్సెలర్‌గా మారాలనుకుంటున్నారా అని యాప్ నుంచి...9లో

అమలు కాని చట్టాలు

2021లో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ రంగాన్ని నియంత్రించేందుకు నేషనల్ కమిషన్ ఫర్ అలైడ్ అండ్ హెల్త్‌కేర్ ప్రొఫెషన్స్ యాక్ట్‌ను ఆమోదించింది. కౌన్సెలింగ్ సైకాలజీలో విద్యా ప్రమాణాలను ఏర్పాటు చేయడం, సంస్థలను అంచనా వేయడం, వారి నైపుణ్యం , సామర్థ్యాలను అంచనా వేసిన తర్వాత నిపుణుల యొక్క సెంట్రల్ రిజిస్టర్‌ను నిర్వహించడం ఈ చట్టం ఉద్దేశ్యం. అయితే ఈ చట్టం ఇంకా అమలుకు నోచుకోలేదు. ఈ సమయంలో, పర్యవేక్షణ లేకపోవడంతో ప్రస్తుత పరిస్థితులు ఏర్పడ్డాయని నిపుణులు తెలిపారు. ఇది మరింత హాని కలిగించవచ్చని హెచ్చరించారు. ఈ ట్రెండ్ ఈ రంగాన్ని చాలా ఏండ్లు వెనక్కి తీసుకెళ్తున్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

శరద్‌ను కలిసిన రాహుల్

న్యూఢిల్లీ : ఢిల్లీలోని శరద్‌పవార్ నివాసంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్సీపీలో అంతర్గత వివాదాలు నెల కొన్న సమయంలో రాహుల్ భేటీ కావటం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు కాంగ్రెస్ మీ వెంటే ఉందని చెప్పారని ఎన్సీపీ అధినేత్రి సోనియా దుహాన్ అన్నారు. సోనియా గాంధీ కూడా శరద్ పవార్‌తో ఫోన్‌లో మాట్లాడారు.ఎన్సీపీ కార్యవర్గ సమావేశం అనంతరం శరద్ పవార్ మాట్లాడుతూ రాహుల్ వచ్చి కలవటంతో.. మాలో నూతన ఉత్సాహాన్ని నింపిందని అన్నారు. ఎన్సీపీ కార్యవర్గ సమావేశం అనంతరం ఎన్సీపీ నేత పిసి చాకో మాట్లాడుతూ తమ పార్టీ కార్యవర్గ సమావేశంలో నాయకులు శరద్ పవార్‌పై విశ్వాసం ఉంచారని అన్నారు. 27 రాష్ట్ర యూనిట్లు శరద్ పవార్ వర్గంతో ఉన్నాయి. సమావేశంలో 8 తీర్మానాలను ఆమోదించారు. ప్రభుత్వంలో చేరిన 9 మంది ఎమ్మెల్యేలను పార్టీ నుంచి బహిష్కరించారు. మరోవైపు అజిత్ పవార్ ఈ సమావేశాన్ని చట్ట విరుద్ధమన్నారు. ఎన్సీపీపై ఎవరికి అధికారం ఉందో నిర్ణయించే అధికారం ఎన్నికల కమిషన్ పరిధిలో ఉందని ఆయన అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జాతీయ కార్యవర్గ సమావేశాన్ని పిలిచే హక్కు పార్టీకి చెందిన ఏ నాయకుడికి లేదు.40 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల మద్దతుతో ఎన్సీపీ పేరు, గుర్తును అజిత్ పవార్ గురువారం ప్రకటించారు. ఎమ్మెల్యేలందరి సంతకాలతో కూడిన అఫిడవిట్లను ఆయన ఎన్నికల సంఘానికి అందజేశారు. పార్టీ ఎన్నికల గుర్తుపై అజిత్ పవార్ చేస్తున్న వాదనపై తనకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని శరద్ పవార్ ఎన్నికల కమిషన్‌కు లేఖ రాశారు.ముంబై ఎన్సీపీ అధ్యక్షుడిగా నరేంద్ర రాణేను అజిత్ వర్గం గురువారం నియమించింది.

పీఎల్ఆర్ ప్రసాదరావుకు కన్నీటి వీడ్కోలు



ఒంగోలు : నవ తెలంగాణ దినపత్రిక సీజీఎం ప్రభాకర్ సోదరుడు, వ్యాపారవేత్త పంగులూరు ప్రసాదరావు అంత్యక్రియలను గురువారం నిర్వహించారు. బంధువులు, ఇతరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఒంగోలులోని ఆయన నివాసం చెన్నకేశవ నగర్ నుంచి ఒంగోలు బస్టాండ్ వద్ద ఉన్న మహాప్రస్థానం వరకు అంతిమయాత్ర చేపట్టారు. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు. ముందుగా ప్రసాద్ భౌతికకాయం వద్ద ప్రజాశక్తి ఎడిటర్ తులసీదాస్, సీజీఎం అచ్యుతరావు నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ప్రజాశక్తి జీఎంలు తిరుపాల్‌రెడ్డి, హరికిషోర్, గడ్డన్న, నవతెలంగాణ ఇన్‌చార్జీ ఎడిటర్ ఆర్. రమేశ్, జీఎంలు అంబటి వెంకటేశ్, భరత్, రఘు, శశిధర్, ఎడిటోరియల్ బోర్డు సభ్యులు కె.ఎస్. హరి, బి. బసవపున్నయ్య, బివిఎన్ పద్మరాజు, మేనేజర్లు వీరయ్య, కిష్టారెడ్డి, గురుదీప్ తదితరులు ఉన్నారు.

రామగుండం మెడికల్ కాలేజీలో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు రిజర్వేషన్

- ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రామగుండం మెడికల్ కాలేజీలో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు ఎంబీబీఎస్ సీట్లలో రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ కాలేజీలో మొత్తం 150 ఎంబీబీఎస్ సీట్లు ఉండగా, 23 ఆల్ ఇండియా కోటాలో భర్తీ చేస్తారు. మిగతా 127 సీట్లలో ఐదు శాతం రిజర్వేషన్ ప్రకారం7 సీట్లు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు కేటాయించారు. నీట్ మెరిట్ ప్రకారం భర్తీ చేసే ఈ సీట్ల విషయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు పరిగణనలోకి తీసుకుంటారు.

సింగరేణి ఉద్యోగుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. వీటితో పాటు మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో 50 పడకలను సింగరేణి ఉద్యోగులకు కేటాయించింది. ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్ సౌకర్యాన్ని సింగరేణి ఉద్యోగుల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు సూచించారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. పెద్దపల్లి జిల్లా రామగుండం మెడికల్ కాలేజీ పేరును సింగరేణి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (సిమ్స్)గా మార్చినట్టు తెలిపారు.

విభజన హామీలను అమలు చేయకుండా మోడీ పర్యటించడం సిగ్గుచేటు

రేపు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు :డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విభజన చట్టంలోని హామీలను అమలు చేయకుండా కేంద్రప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదనీ, ప్రధాని మోడీ తెలంగాణ పర్యటనకు రావడం సిగ్గుచేటని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ విమర్శించింది. డీవైఎఫ్ఐ రాష్ట్ర ఆఫీస్ బేరర్ల సమావేశాన్ని గురువారం హైదరాబాద్‌లోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణకు బయ్యారం ఉక్కు పరిశ్రమ, ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, మెడికల్ కాలేజీలు, ఐఐటీలు, ఐఐఎం, ట్రిపుల్‌ఐటీ, గిరిజన, మైనింగ్ విశ్వవిద్యాలయాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తొమ్మిదేండ్లు గడుస్తున్నా ఇప్పటివరకు ఇవ్వ కుండా మోసం చేసిందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం రాష్ట్రాల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతున్నదని అన్నారు.

ప్రజల మధ్య చిచ్చు పెట్టి రాజకీయాలు చేస్తున్నదని చెప్పారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా మోసం చేసిందన్నారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భవిష్యత్తులో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తా మని హెచ్చరించారు. ఇప్పటికైనా విభజన హామీలను



నెరవేర్చాలని డిమాం డ్ చేశారు. మోడీ పర్యటనను వ్యతిరేకిస్తూ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆఫీస్ బేరర్లు బషీరుద్దీన్, తిరుపతి, జావెద్, జగన్, కార్తీక్, శివవర్మ, తిరుపతి నాయక్, క్రిష్ణ నాయక్, గడ్డం వెంకటేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వితండ వాదం..

(మొదటిపేజీ తరువాయి)

మహిళా హక్కుల న్యాయవాది ఫ్లావియా ఆగ్నేశ్ చెప్పారు. వ్యక్తిగత చట్టాలన్నింటిలోనూ మహిళలపై ఉన్న వివక్షను పరిశీలించి, ఆ చట్టాలను సవరించాలని లా కమిషన్ సూచిందని తెలిపారు. కాబట్టి మైనారిటీల విషయంలో వివక్షతో కూడిన యూసీసీకి బదులు చట్టాలను సవరించడమే మంచిదని తాను భావిస్తున్నానని చెప్పారు. 'గత కొన్ని సంవత్సరాలుగా లా కమిషన్ చేసిన సిఫారసులను ప్రభుత్వం అమలు చేయడం లేదు. పైగా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ చర్యగా యూసీసీని ముందుకు తెచ్చింది' అని వివరించారు.

యూసీసీ లేకుండానే లింగ సమానత్వాన్ని సాధించవచ్చునని బెంగళూరుకు చెందిన న్యాయ శాస్త్ర ప్రొఫెసర్ సరసు ఎస్తేర్ థామస్ స్పష్టం చేశారు. లింగ సమానత్వాన్ని సమర్థించే చట్టాలను రూపొందించడం చాలా సులభమని, అన్ని చట్టాలను మార్చడం ఆచరణ సాధ్యం కాదని ఆమె తెలిపారు. ఇందుకు ఉదాహరణగా ఆమె గృహహింస చట్టాన్ని ప్రస్తావించారు. వివిధ మతాల వారికి వ్యక్తిగత చట్టాలు ఉన్నప్పటికీ మహిళలందరికీ ఈ చట్టం వర్తిస్తుందని అన్నారు. చట్టాలలో చిన్న చిన్న మార్పులు చేసుకుంటే సరిపోతుందని చెప్పారు. హిందువుల కోసం ఉద్దేశించిన వేర్వేరు చట్టాలలోనే లింగ సమానత్వం లేదని ఆమె గుర్తు చేశారు. హిందూ వారసత్వ చట్టాన్నే తీసుకోండి. ఒక వ్యక్తి చనిపోయాడనుకోండి. అతని భార్య అంతకుముందే చనిపోతే, వారికి పిల్లలు ఎవరూ లేకపోతే అతని కుటుంబానికి ఆ ఆస్తి చెందుతుంది. కానీ ఓ మహిళ చనిపోతే, భర్త అంతకుముందే చనిపోతే, వారికి పిల్లలు లేకుంటే, ఆమె ఆస్తి ఆమె కుటుంబానికి చెందదు. భర్త బంధువులకు వెళుతుంది. కాబట్టి ఈ చట్టాలేవీ యూసీసీకి ప్రాతిపదిక కాజాలవు. హిందూ వివాహ చట్టం ఉన్నప్పటికీ అది ఒకేలా లేదు. అందులో లింగ సమానత్వమూ లేదు' అని వివరించారు.

లింగ సమానత్వం కోసమే యూసీసీని తెస్తే క్రోడీకరించిన వ్యక్తిగత చట్టాలు లేక ముస్లిం మహిళలు నష్టపోతారని భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ అనే హక్కుల బృందం వ్యవస్థాపక సభ్యురాలు జకియా సోమన్ అన్నారు. క్రోడీకరించిన ముస్లిం చట్టాల కోసం తాము 20 సంవత్సరాల నుండీ డిమాండ్ చేస్తున్నామని, కానీ ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లిం చట్టాలలో సంస్కరణలు లేవని, అందువల్ల హిందూ క్రైస్తవ మహిళలకు ఉన్న హక్కులు ముస్లిం మహిళలకు ఉండవని చెప్పారు.

బీజేపీ పాలిత రాష్ట్రాల సంసిద్ధత

మధ్యప్రదేశ్, అస్సాం, ఉత్తరప్రదేశ్, హర్యానా సహా పలు బీజేపీ పాలిత రాష్ట్రాలు యూసీసీ అమలుకు సిద్ధపడ్డాయి. యూసీసీ ముసాయిదా సిద్ధంగా ఉన్నదని ఉత్తరాఖండ్ ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుతం యూసీసీ అమలులో ఉన్న ఏకైక రాష్ట్రం గోవా. యూసీసీని వ్యతిరేకించే వారు లింగ సమానత్వాన్ని, మహిళా సాధికారతను కోరుకోవడం లేదని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ విమర్శించారు. అయితే క్రోడీకరించిన హిందూ చట్టం గోవాలో లేదని న్యాయవాది ఆగ్నేశ్ చెప్పారు. అందరికీ వర్తించేలా ఒకే చట్టాన్ని తీసుకొని రావడానికి ప్రయత్నించే ముందు లింగ వివక్షను అంతం చేయాల్సిన అవసరం ఉన్నదని నిపుణులు సూచిస్తున్నారు.

తొందరపాటు తగదు

(మొదటిపేజీ తరువాయి)

పక్కనపెట్టి అన్నింటినీ ఏకం చేయాల్సిన అవసరం ఉన్నదని సూచించారు. శాంతినికేతన్‌లో ఆయన విలేకరులతో ముచ్చటిస్తూ యూసీసీపై ఇక ఎంతమాత్రం ఆలస్యం చేయకూడదని కొందరు అంటున్నారని, అయితే ఇంతకంటే తెలివి తక్కువ తనం ఏముంటుందని ప్రశ్నించారు. యూసీసీపై తొందరపాటు తగదని సూచించారు. సమస్య పరిష్కారానికి ఒకే దారి ఉన్నదని భావించడం సరికాదని చెప్పారు. 'అభిప్రాయబేధాలతో మనం వేల సంవత్సరాల నుంచి జీవిస్తూనే ఉన్నాం. మరో వెయ్యి సంవత్సరాలు జీవిస్తాం. యూసీసీని ఎలా ప్రవేశపెడతారు? ఎందుకు ప్రవేశపెడతారు? దీని అమలుతో ఎవరు ప్రయోజనం పొందుతారు? అభివృద్ధి పథంలో ఇది ఒక పెద్ద తప్పిదమని మనం గుర్తించాలి' అని ఆయన అన్నారు. ఎన్నికల సందర్భంగా ఎందుకు హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయో అర్థం కావడం లేదని చెప్పారు. ఒకే దేశంగా ఉన్నంత మాత్రాన అన్ని సమస్యలు పరిష్కారం కావని అమర్త్యసేన్ తెలిపారు.

చట్టాలు రాజ్యాంగ విరుద్ధంగా ఉంటే..

(మొదటిపేజీ తరువాయి)

నకిలీ, తప్పుడు సమాచారాన్ని గుర్తించేందుకుగాను ఫ్యాక్ట్‌చెక్ యూనిట్‌ను తీసుకువస్తామని కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది ఏప్రిల్‌లో పేర్కొంది. ఇందుకోసం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రూల్స్-2021కు సవరణలు చేసింది. అయితే, ఈ కొత్త నిబంధనలు ఏకపక్షంగా, రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలోనే ఐటీ నిబంధనల చెల్లుబాటను సవాల్ చేస్తూ స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రా, ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా, అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ మ్యాగజైన్స్ బాంబే హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు.

నేడు ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు శుక్రవారం విడుదల కానున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు ఆన్‌లైన్ ద్వారా ఫలితాలను విడుదల చేస్తామని తెలిపారు. గతనెల 12 నుంచి 20 వరకు ఈ పరీక్షలను నిర్వహించిన విషయం తెలిసిందే. ఇంటర్ ప్రథమ సంవత్సరం నుంచి 2,70,583 మంది, ద్వితీయ సంవత్సరం నుంచి 1,41,742 మంది కలిపి మొత్తం 4,12,325 మంది హాజరయ్యారు. ఫలితాల కోసం విద్యార్థులు https://tsbie.cgg.gov.in, http://results.cgg.gov.in వెబ్‌సైట్లను సంప్రదించాలని సూచించారు.

నిందితులకు జీవిత ఖైదు విధించాలి

- జార్ఖండ్ హైకోర్టును ఆశ్రయించనున్న
- మూకదాడి బాధితుడు తబ్రేజ్ అన్సారీ భార్య

న్యూఢిల్లీ : దాదాపు నాలుగేండ్ల క్రితం మూకదాడిలో హత్యకు గురైన తాబ్రేజ్ అన్సారీ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ ఘటనలో పది మంది నిందితులకు శిక్షా కాలాన్ని పెంచాలని తబ్రేజ్ అన్సారీ భార్య జార్ఖండ్ హైకోర్టులో అప్పీలు చేయనున్నారు. బుధవారం సెరైకెలాలోని అదనపు జిల్లా కోర్టు జడ్జి-1 అమిత్ శేఖర్ దోషులకు పదేండ్ల జైలుశిక్ష విధిస్తూ తీర్పునిచ్చిచ్చారు. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 304 కింద పది మంది నిందితులను దోషులుగా నిర్ధారించారు. అంతేకాకుండా, నిందితులందరికీ ప్రత్యేకంగా రూ.15,000 జరిమానాగా డిపాజిట్ చేయాలని ఆదేశించారు. అయితే, ఈ తీర్పుపై తబ్రేజ్ అన్సారీ తరపు న్యాయవాది అసంతృప్తిని వ్యక్తం చేశారు. "మేము సెక్షన్ 302 (హత్యకు సమానమైన నేరపూరిత నర హత్య) కింద శిక్ష విధించాలని డిమాండ్ చేశాం. అయితే కోర్టు దానిని తోసిపుచ్చింది. గాయపడిన బాధితుడు నాలుగు రోజుల తర్వాత మరణించాడని చేసిన అభ్యర్థనపై ఐపీసీలోని సెక్షన్ 304కు మార్చింది. హత్య చేయాలనే ఉద్దేశ్యంతో రాత్రంతా నిర్దాక్షిణ్యంగా కొట్టినందున మేము దానిపై హైకోర్టులో అప్పీల్ చేస్తాం. శిక్ష మొత్తాన్ని జీవిత ఖైదుకు పెంచాలని కోరుకుం టున్నాము" అని తబ్రేజ్ భార్య శైస్టా పర్వీన్ తరపు న్యాయవాది అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. ఈ కేసులో మొత్తం 36 మంది సాక్ష్యం చెప్పారని తెలిపారు. ఈ కేసులో ఇద్దరు నిందితులు (సుమంత్ ప్రధాన్, సత్యనారాయణ నాయక్) సాక్ష్యాధారాలు లేని కారణంగా నిర్దోషులుగా విడుదలయ్యారు. నిందితులలో ఒకరైన కుశాల్ మహాలీ విచారణ సమయంలో మరణించారు. 2019, జూన్‌లో తెల్లవారుజామున బైక్‌లను దొంగిలించారనే ఆరోపణపై సెరైకెలా-ఖర్సవాన్ జిల్లాలోని ధాత్కిడిహ్‌లో తబ్రేజ్‌ను ఒక గుంపు కొట్టి చంపిన విషయం విదితమే. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి జూన్ 22న ప్రాణాలు కోల్పోయాడు.

ఎన్సీపీ తిరుగుబాటులో 'బాహుబలి' పోస్టర్లు..



ముంబయి: ఎన్సీపీపై పట్టు నిలబెట్టుకునేందుకు అటు శరద్ పవార్, ఇటు అజిత్ పవార్ వర్గాలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో అజిత్ పవార్ తిరుగుబాటును ఉద్దేశిస్తూ కొన్ని పోస్టర్లు వెలిశాయి. వాటిలో జూనియర్ పవార్‌ను ద్రోహి అని అభివర్ణించారు. ఇలాంటి వారిని ప్రజలు ఎన్నటికీ క్షమించరని విమర్శించారు. ఢిల్లీలోని శరద్ పవార్ ఇంటి వెలుపల ఈ పోస్టర్లను ఏర్పాటుచేశారు. 'మన మధ్యలోనే ఉన్న ద్రోహులను దేశం మొత్తం చూస్తోంది. వారిని ప్రజలు ఎన్నటికీ క్షమించరు' అని సీనియర్ పవార్ వర్గం విమర్శలు గుప్పించింది. అలాగే పోస్టర్లపై తెలుగు బ్లాక్ బస్టర్ 'బాహుబలి' చిత్రంలోని ఓ సన్నివేశాన్ని ప్రచురించింది. బాహుబలిని కట్టప్ప వెనక నుంచి కత్తితో పొడిచే దృశ్యమది. అయితే కట్టప్ప స్థానంలో అజిత్ పవార్, బాహుబలి స్థానంలో శరద్ పవార్ ఫొటోలను ఉంచారు. అత్యంత ఆత్మీయంగా మెలిగిన వ్యక్తే వెన్నుపోటు పొడిచారనేది దీని సారాంశంగా కనిపిస్తోంది. ఎన్సీపీ విద్యార్థి విభాగం దీనిని ఏర్పాటు చేసిందని తెలుస్తోంది. '(ద్రోహి)' అనే హ్యాష్‌ట్యాగ్‌తో దీనిని ప్రస్తావించారు.

మా తెలంగాణ పార్టీకి సుప్రీం చురకలు

న్యూఢిల్లీ : మా తెలంగాణ పార్టీకి సుప్రీం కోర్టు చురకలంటించింది. అనవసర పిటిషన్లతో కోర్టు సమయం వృథా చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కాగా తెలంగాణ హైకోర్టులో తప్పుడు పిటిషన్ వేసినందుకు మా తెలంగాణ పార్టీకి ధర్మాసనం రూ.50 వేల జరిమానా విధించింది. హైకోర్టు తీర్పుపై సదరు పార్టీ సుప్రీంకోర్టు ను ఆశ్రయించింది. హైకోర్టు జరిమానాను మాఫీ చేయాలని కోరుతూ సర్వో న్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది. మా తెలంగాణ పార్టీ పేదదని, హైకోర్టు విధించిన జరి మానా కట్టలేమని మా తెలంగా ణ పార్టీ తరపు న్యాయవాది కోర్టు ను కోరారు. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు మా తెలంగాణ పార్టీపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇష్టానుసారంగా పిటిషన్‌లు దాఖలు చేస్తే పేద పార్టీ అంటారా? అని సీజేఐ జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహ ధర్మాసనం ప్రశ్నించింది. పేద పార్టీ అంటూ న్యాయవాదిని తప్పుపట్టించినందుకు పెనాల్టీ కట్టాలని మా తెలంగాణ పార్టీని ఆదేశించింది.

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు & భవనముల శాఖ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

ఇ-నిట్ నెం.09/ఇ-ఇన్-సి/డిసిఇ(ఆర్)/ఇఇ(సిఆర్ఎన్)/డిఇఇ9/ఎఇఇ5/2023-24, తేది:03.07.2023

ఈ ఇ-నిట్ తేది.03.07.2023 ఆధారంగా ఆ.సం-2022-23 కొరకు నాన్-ప్లాన్ క్రింద ఆదిలాబాద్ జిల్లాలో 1 రోడ్ పనికి టెండర్లను ఆహ్వానిస్తున్నారు. టెండరుదారులు టెండరు షెడ్యూల్స్ మరియు తదుపరి వివరాలను www.eprocurement.gov.in నందు చూడవచ్చును. టెండర్ల స్వీకరణ చివరి తేది: 14.07.2023

సం/- ఇంజనీరు-ఇన్-చీఫ్ (ఆర్&బి), స్టేట్ రోడ్స్ & సిఆర్ఎన్

DIPR R.O.No. 922-DP/CL/ADVT/1/2023-24, Dt. 06-07-2023

మరింత తీవ్రస్థాయికి యుద్ధం..!

- రష్యా సరిహద్దుల్లో సైన్యం మోహరింపు
- నాటో సైనిక కూటమి సన్నహాలు



న్యూయార్క్ : ఈ నెల 11-12 తేదీల్లో లిథ్యూనియా రాజధాని విల్నియస్‌లో నాటో దేశాల శిఖరాగ్ర సమావేశం జరగనున్నది. ఈ సమావేశంలో ఉక్రెయిన్ యుద్ధాన్ని మరింత తీవ్రస్థాయికి తీసుకు రావాలని, సైనిక వ్యయాన్ని పెంచాలని, రష్యా సరిహద్దుల్లో సైన్యాన్ని మోహరించాలని నిర్ణయాలు చేసేందుకు నాటో సైనిక కూటమి సన్నహాలు చేస్తోంది. 2022 జూన్‌లో జరిగిన గత శిఖరాగ్ర సమా వేశంలో "పూర్తి స్థాయిలో రక్షణ దళాలను పంపాలి" అని నిర్ణయం చేశారు.

ఉక్రెయిన్ సైన్యం కొనసాగిస్తున్న ప్రతిదాడి ఆశించిన ఫలితాలను సాధించటంలో విఫలమవుతున్న స్థితిలో యుద్ధంలో నాటో ప్రత్యక్షంగా పాల్గొని రష్యా 'వెన్ను విరవాలి' అన్న భావనతోవున్న వాళ్ళపై వత్తిడి ఎక్కువవుతోంది. ఇటువంటి ఉద్రిక్త వాతా వరణం నేపథ్యంలో జాపోర్జిజియా అణువిద్యుత్ కేంద్రాన్ని పేల్చాలనే లక్ష్యంతో రష్యా మందు పాతర లను పెడుతోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు, వ్లాదీమీర్ జెలెన్ స్కీ ఆరోపిస్తున్నారు. జెలెన్ స్కీ ఆరోపణలకు భిన్నంగా తమ పర్యవేక్షణలోవున్న జపోర్జిజియా అణు విద్యుత్ ప్లాంటు మీద అటువంటి మందు పాతరలుగానీ, మరే ఇతర పేలుడు పదార్థాలుగానీ లేవని అంతర్జాతీయ ఆటమిక్ ఏజెన్సీ డైరెక్టర్ జన రల్, రాఫెయిల్ మరియానో గ్రోస్సి ప్రకటించాడు.

జెలెన్ స్కీ ఆరోపణల వెనుక ఏదో ఒక సంఘటన జరిగేలా చేసి లేదా ఎలాగోలా రెచ్చగొట్టి ఉక్రెయిన్ యుద్ధంలో నాటో సైనిక దళాలు ప్రత్యక్షంగా పాల్గొనేలా చేయాలనే లక్ష్యం ఉందనేది సుస్పష్టం. అణ్వస్త్ర సంబంధిత సంఘటన ఏమి జరిగినా అది ఉక్రెయిన్ యుద్ధంలో నాటో ప్రత్యక్షంగా పాల్గొనటానికి దారితీస్తుందని, అది ఉక్రెయిన్ కోల్పోయిన ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకుని యుద్ధాన్ని వేగంగా ముగించేదాకా సాగుతుందని నాటోలో అమెరికా రాయబారిగావున్న ఇవో డాల్డర్ పొలిటికోలో రాసిన వ్యాసంలో పేర్కొన్నాడు. జర్మనీ-రష్యాల నార్డ్ స్ట్రీమ్ గ్యాస్ పైప్ లైన్‌ను పేల్చివేయటంలో అమెరికా, ఉక్రెయిన్‌లకు ప్రత్యక్ష సంబంధం ఉందని ఫిబ్రవరిలో ప్రముఖ జర్నలిస్టు సేమౌర్ హెర్ష్ రాశారు. ఏదోలా ప్రత్యక్ష జోక్యం చేసుకోవటానికి అమెరికా రెచ్చగొట్టే చర్యలకు దిగటం చారిత్రక సత్యమని అందరికీ తెలుసు: 1898లో హవానా ఒడరేవులోవున్న యూఎస్ఎస్ మైనే అనే యుద్ధ నౌకలో జరిగిన పేలుడును యుద్ధ చర్యగా ఉపయోగించటంతో స్పానిష్-అమెరికా యుద్ధం మొదలైంది. క్యూబా, ఫిలిప్పైన్స్‌లో అమెరికా సైన్యాన్ని దింపింది. 1964లో వియత్నాం యుద్ధం లో అమెరికా ప్రత్యక్షంగా పాల్గొనటానికి దారితీసిన గల్ఫ్ ఆఫ్ టోన్కిన్ సంఘటన ఒక బూటకం. 2001 సెప్టెంబర్ 11 సంఘటనతో ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్ పైన అమెరికా చేసిన యుద్ధాలు, మొత్తం "టెర్రర్ పై యుద్ధం" బూటకాలే. యుద్ధం ఎంత తీవ్రతరమైతే బూటకం అంత పచ్చిగాను, నిస్సిగ్గుగాను ఉంటుంది. రెచ్చగొట్టటం, మీడియాలో పచ్చి అబద్ధాలను ప్రచారం చేయటం ద్వారా యుద్ధానికి ప్రజల మద్దతును కూడగట్టి దురాక్రణకు దిగటం అమెరికా అధ్యక్ష భవనానికి వెన్నతో పెట్టిన విద్య.

అటువంటి రెచ్చగొట్టే సంఘటన నాటో శిఖరాగ్ర సభ జరగటానికి ముందే సంభవించే అవకాశం ఎంతవరకు ఉందనేది ఇంకా తేలలేదు. అయితే అమెరికా, రష్యాల సంఘర్షణ మరింత తీవ్రతరం కావటానికి నాటో శిఖరాగ్ర సభను ఉపయోగించటం జరుగుతుందనే విషయం సుస్పష్టంగా కనపడుతున్నది. నాటో శిఖరాగ్ర సభకు ముందు ఉక్రెయిన్ తను కోల్పోయిన క్రిమియా తదితర ప్రాంతాలను తిరిగి జయించటానికి అమెరికా సైనికంగా రష్యాతో తలపడాలని పదవీ విరమణ చేసిన కొందరు సైనికాధికారుల, విదేశాంగ శాఖలో పని చేసిన అధికారుల గ్రూపు ఒక లేఖ ద్వారా అమెరికా అధ్యక్షుడిని కోరటం ఈ కుతంత్రంలో భాగమే.

సాయిచంద్ కుటుంబానికి కవిత పరామర్శ

కన్నీరు పెట్టుకున్న ఎమ్మెల్సీ



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఇటీవల గుండెపోటుతో మరణించిన తెలంగాణ ఉద్యమకారుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్, ప్రముఖ గాయకుడు సాయిచంద్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. గురువారం సాయిచంద్ నివాసానికి వెళ్లగానే ఎమ్మెల్సీ కవితను చూసి సాయిచంద్ భార్య భోరున విలపించారు. వారిని ఓదార్చే క్రమంలో కవిత సైతం భాగోద్వేగానికి గురై కన్నీరు పెట్టుకుంది. చిన్న వయసులోనే సాయిచంద్ మరణించడంపట్ల ఎమ్మెల్సీ కవిత విచారం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తన పాటలతో ఎంతోమందిని చైతన్యవంతం చేశారని ఆమె గుర్తుచేశారు. అందరికీ ఆత్మీయుడు చనిపోయాడనే వార్త జీర్ణించుకోలేకపోతున్నామని తెలిపారు. సాయిచంద్ మరణం తీరని లోటన్నారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి:కేవీపీఎస్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ, టి స్కైలాబ్‌బాబు గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.కార్మికుల వేతనాలు పెంచాలనీ, కారోబార్లు , బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని కోరుతున్నారని గుర్తుచేశారు. పీఆర్‌సీ నిర్ణయించినట్టు జీవో నెం 60 ప్రకారం రూ. 19వేలు కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51 ప్రకారం మల్టిపర్పస్ విధానాన్ని రద్దు చేసీ, పాత కేటగిరి విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రమాదంలో మరణించిన కార్మికుడికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని డిమాండ్ చేశారు.కార్మికుల నిరవధిక సమ్మెకు అన్ని పార్టీలు ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాలని కోరారు.

అమెరికా రాకెట్లను రష్యా జామ్ చేస్తోంది!

ఉక్రెయిన్ రక్షణ మంత్రి

కీవ్: హైమార్స్ వంటి అమెరికా రాకెట్ లాంచర్ల నుంచి ప్రయోగించబడుతున్న జీపీఎస్ నిర్దేశిత రాకెట్లను, ఇతర మందు గుండ్లను తప్పుదోవ పట్టించే పద్ధతిని రష్యా ఉపయోగిస్తోందని ఉక్రెయిన్ రక్షణ మంత్రి, అలెక్సీ రెజ్నికోవ్ అన్నారు. గత సంవత్సరం ఈ రాకెట్ లాంచర్లను ఉక్రెయిన్ ప్రయోగించినప్పుడు అవి నేరుగా లక్ష్యాలను ఛేదించేవని ఆయన ఫైనాన్షియల్ టైమ్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. అయితే తనకు బలమైన రేడియో-ఎలక్ట్రానిక్ వ్యవస్థలు ఉండటంవల్ల జీపీఎస్ నిర్దేశిత ఆర్టిలరీ షెల్స్‌ను, హైమార్స్ రాకెట్లను జామ్ చేసే పద్ధతిని రష్యా రూపొందించిందని ఆయన చెప్పాడు.

రష్యా, పశ్చిమ దేశాల ఆయుధాల పనితీరును పరీక్షించే ప్రయోగశాలగా ఉక్రెయిన్ మారింది. 85కిలోమీటర్ల రేంజ్ గల హై మొబిలిటీ ఆర్టిలరీ రాకెట్ సిస్టెమ్స్(హైమార్స్)ను అమెరికా ఉక్రెయిన్‌కు గత సంవత్సరం జూన్ నుంచి సరఫరా చేస్తున్నది. యుద్ధం తీరునే మార్చగల సత్తా వీటికుందని పశ్చిమ దేశాలు గొప్పలు చెప్పాయి. రష్యా సైన్యం ఉపయోగిస్తున్న జామర్స్ కారణంగా ఈ బహుళ రాకెట్ వ్యవస్థ చాలావరకు నిర్వీర్యం అయిపోయిందని అమెరికా, బ్రిటన్, ఉక్రెయిన్‌లోని నిష్ణాతులు ఇచ్చిన సమాచారాన్ని సీఎన్ఎన్ రిపోర్ట్ చేసింది. యుద్ధ క్షేత్రంలో హైమార్స్ వ్యవస్థలను కామికాజీ డ్రోన్లతోను, ఫిరంగి గుండ్లతోని నాశనం చేశామని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. అయితే ఈ ప్రకటనను అమెరికా, ఉక్రెయిన్ కొట్టిపారేశాయి.



అమెరికా, నాటో దేశాలు ఉక్రెయిన్‌కు అత్యంత ఆధునిక ఆయుధాలను సరఫరా చేయటంవల్ల యుద్ధం తీవ్రతరమౌతుందేగాని ఫలితంలో మార్పు ఉండదని రష్యా పదేపదే చెబుతోంది. ఆయుధాల సరఫరాతోను, ఇంటెలిజెన్స్‌ను అందించటంతోను, ఉక్రెయిన్ సైన్యానికి మిలిటరీ శిక్షణ ఇవ్వటంతోను పశ్చిమ దేశాలు ఇప్పటికే యుద్ధంలో భాగమయ్యాయని రష్యా ప్రకటించింది.

ప్రిజమ్ జాన్సన్ లిమిటెడ్

CIN : L26942TG1992PLC014033

నమోదిత కార్యాలయం: 305, లక్ష్మీ నివాస్ అపార్టుమెంట్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500 016
ఫోన్ : + 91 40 2340018, ఫ్యాక్స్ : + 91 40 23402249
e-mail : investor@prismjohnson.in ; website : www.prismjohnson.in
కార్పొరేట్ ఆఫీసు : రహేజాస్, మెయిన్ అవెన్యూ, వి.పి. రోడ్, శాంతాక్రజ్ (వెస్ట్), ముంబయి-400054

31వ వార్షిక సర్వసభ్య సమావేశం గురించిన సమాచారం ప్రకటన

ప్రియమైన సభ్యులారా,

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ఏజీయం నోటీసులో ఇచ్చినట్లుగా వ్యాపార నిర్వహణకు ఉమ్మడి వేదిక వద్ద సభ్యుల భౌతిక హాజరు లేకుండానే కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ మరియు సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియాచే జారీచేసిన అన్ని వర్తించు సర్క్యులర్లతో చదవగల సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వయిర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015, కంపెనీల చట్టం 2013 మరియు అందులో పేర్కొన్న రూల్స్ యొక్క నియమాలను అనుసరించి వీడియో కాన్ఫరెన్స్ ('వీసి') / ఇతర ఆడియో విజువల్ విధానం ('ఓఏవిఎం') ద్వారా **గురువారం 03, ఆగస్టు, 2023న ఉ.10.30గం.లకు (ఐఎస్‌టి)** కంపెనీ యొక్క 31వ వార్షిక సర్వ సభ్య సమావేశం ('ఏజీఎం') నిర్వహించబడును.

సభ్యులకు తెలియజేయునది ఏమనగా 31 మార్చి, 2023తో ముగిసిన సంవత్సరానికి ఏజీఎం నోటీసు మరియు వార్షిక రిపోర్టును కంపెనీ వద్ద లేదా కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ (కెఫిన్) లేదా వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ ('డీపి') తో నమోదుచేసిన అట్టి సభ్యులందరికీ ఇ-మెయిల్ ద్వారా పంపబడును. సభ్యులు విసి/ఓఏవిఎం ద్వారా మాత్రమే ఏజీఎంలో పాల్గొనాలి. ఏజీఎం నోటీసు మరియు వార్షిక రిపోర్టు కంపెనీ యొక్క వెబ్‌సైట్‌పై www.prismjohnson.in మరియు బిఎస్ఇ లిమిటెడ్ వెబ్‌సైట్‌పై అనగా www.bseindia.com మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అనగా www.nseindia.com పై మరియు కంపెనీ యొక్క రిజిస్ట్రార్ & ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ అయినటువంటి కెఫిన్ యొక్క వెబ్‌సైట్ https://evoting.kfintech.com వద్ద కూడా అందుబాటులో ఉంటుంది.

ఇమెయిల్ అడ్రస్ నమోదుచేయు/ అప్‌డేట్ చేయు విధానం:

i. **భౌతిక రూపంలో వాటాలను కలిగియున్న సభ్యులు** వారి ఇ-మెయిల్ అడ్రస్ మరియు మొబైల్ నెంబరును ఐఎస్ఆర్-1ఫామ్‌ను నింపి పంపించడం ద్వారా మరియు దీనితో పాటుగా అవసరమైన సపోర్టింగ్ డాక్యుమెంట్లను కెఫిన్ యొక్క చిరునామా: సెలీనియం బిల్డింగ్, టవర్-బి,ప్లాట్ నెం.31-32,ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్‌గూడ, శేరిలింగంపల్లి, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-500032 వద్ద లేదా einward.ris@kfintech.com ఇ-మెయిల్‌పై స్కాన్ కాపీలను పంపడం ద్వారా వార్షిక నివేదికతో పాటుగా ఏజీఎం నోటీసును పొందవచ్చును. ఇ-ఓటింగ్ సూచనలను పొందడంతో పాటుగా లేదా ఇ-మెయిల్ అడ్రస్‌ను కెఫిన్ వద్ద అనగా https://ris.kfintech.com/clientservices/mobilereg/mobileemailreg.aspx వద్ద క్లిక్ చేసి రిజిష్టర్ చేసుకొనవచ్చును.

ii. **డిమాట్ రూపంలో వాటాలను కలిగియున్న సభ్యులు** వారి డిపి/స్ తో వారి ఇ-మెయిల్ అడ్రస్‌ను అప్‌డేట్ చేయాల్సిందిగా కోరుతున్నారు.

ఇ-ఓటింగ్ ద్వారా ఓటు / ఓట్లను వినియోగించు విధానం:

ఏజీఎం నోటీసులో పేర్కొన్నట్లుగా వాణిజ్య నిర్వహణలో భాగంగా సభ్యులంతా ఇ-ఓటింగ్ విధానం ద్వారా వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకోవచ్చు ('ఇ-ఓటింగ్').రిమోట్ ఇ-ఓటింగ్ విధానంతో పాటుగా ఓటింగ్ విధానాన్ని ఉపయోగించుకోనున్న సభ్యులంతా అనగా ఎవరైతే డీమెటీరియలైజ్డ్ రూపంలో, భౌతిక రూపంలో వాటాలను కల్గివున్నవారంతా ఒకవేళ ఇ-మెయిల్ అడ్రస్‌లను నమోదు చేసుకోలేకపోయినట్టయితే వారంతా ఏజీఎం నోటీసులో పేర్కొన్న సూచలను పరిశీలించుకోవాలి. ఏజీఎంకు సమావేశమయ్యే సభ్యులంతా అనగా రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటు/ఓట్లను నమోదు చేసుకోలేకపోయారో వారంతా ఏజీఎం కొనసాగుతున్న సమయంలో ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటు హక్కును నమోదు చేయాలి.

విసి/ఓఏవిఎం ద్వారా ఏజీఎంలో పాల్గొనుటకు

సభ్యులు వీసి/ఓఏవిఎం ద్వారా ఏజీఎంకు హాజరు కావచ్చును. వీసి/ఓఏవిఎం వసతిలో పాల్గొనుటకు సూచనలు మరియు రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్‌లో పాల్గొనుటకు విధానం లేదా ఏజీఎం సమయంలో ఇ-ఓటింగ్ సిస్టమ్ ద్వారా ఓటును వినియోగించు విధానం ఏజీఎం నోటీసులో పేర్కొనబడినది.

ఏజీయం నోటీసులో పేర్కొన్న ముఖ్యాంశాలను సభ్యులందరూ జాగ్రత్తగా చదువుకోవాలని కోరుచున్నాము మరియు ప్రత్యేకంగా ఏజీయంలో పాల్గొనేందుకు అనుచరించాల్సిన సూచనలను మరియు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా లేదా ఏజీయం కొనసాగుతున్న సమయంలో ఓటింగ్ నమోదు చేసేందుకు అనుచరించాల్సిన పద్ధతులను తెలుసుకోవాలి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఉత్తర్వుల మేరకు
ప్రిజమ్ జాన్సన్ లిమిటెడ్ తరఫున

తేది: 06 జులై, 2023
ప్రదేశం : ముంబయి

శైలేష్ ధోలకియా
కంపెనీ సెక్రటరీ& కాంప్లియన్స్ అధికారి


PRISM CEMENT | JOHNSON Not just tiles, Lifestyles. | PRISM RMC

విద్యా సంస్థల్లో కుల వివక్ష అంతానికి తీసుకున్న చర్యలేంటి?

యూజీసీకి సుప్రీంకోర్టు ఆదేశం

పిటిషన్ దాఖలు చేసిన రోహిత్ వేముల, పాయల్ తాడ్వి తల్లులు

'ఎస్సీ, ఎస్టీ వర్గాల విద్యార్థులను ప్రధాన స్రవంతిలో ఎలా ఇమిడి ఉంచగలమో ప్రతిపాదించాలి. భవిష్యత్తులో అలా జరగకుండా కనీస జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ పిటిషన్‌కు అభ్యంతరాల రూపంలో సమాధానం ఇవ్వకుండా, పిటిషన్‌లో లేవనెత్తిన ఆందోళనలను యూజీసీ ఎలా పరిష్కరిస్తుందో, సరిదిద్దుతుందో తెలపాలి'
- న్యాయమూర్తులు



న్యూఢిల్లీ : ఉన్నత విద్యా సంస్థల్లో కుల వివక్షను అంతం చేయడానికి తీసుకున్న చర్యలేమిటో తెలపాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ)ని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ఉన్నత విద్యా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన విద్యార్థులకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించేందుకు మార్గదర్శకాలు ఇవ్వాలని కోరుతూ రోహిత్ వేముల, పాయల్ తాడ్వి తల్లులు రాధిక వేముల, అబేద తాడ్వి దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఎఎస్ బోపన్న, జస్టిస్ ఎంఎం సుందరేష్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం గురువారం విచారించింది. దీనిపై యూజీసీ స్పందనను ధర్మాసనం కోరింది. అంతిమంగా ఇది ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల తల్లిదండ్రుల ప్రయోజనాలకు సంబంధించినది. భవిష్యత్తులో అలా జరగకుండా కనీస జాగ్రత్తలు తీసుకోవాలని యూజీసీకి జస్టిస్ బోపన్న సూచించారు. ఈ పిటిషన్ వ్యతిరేకత లేనిదని, కాబట్టి అభ్యంతరాల రూపంలో సమాధానం ఇవ్వకుండా, పిటిషన్‌లో లేవనెత్తిన ఆందోళనలను యూజీసీ ఎలా పరిష్కరిస్తుందో, సరిదిద్దుతుందో తెలపాలని యూజీసీకి జస్టిస్ బోపన్న తెలిపారు.

యూజీసీ ఇప్పటివరకూ ఎలాంటి చర్యలు చేపట్టిందో, ఏం చేయాలని ప్రతిపాదించారో తెలపాలని యూజీసీని జస్టిస్ ఎంఎం సుందరేష్ కోరారు. ఇది సున్నితమైన అంశమని యూజీసీకి తెలపాలని, ఇది విరుద్ధమైనది కాదు కాబట్టి మీరు సూచనల కోసం పిటిషనర్ తరపు న్యాయవాదితో కూడా చర్చించవచ్చని యూజీసీ తరపు న్యాయవాదికి జస్టిస్ బోపన్న సూచించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల విద్యార్థులను ప్రధాన స్రవంతిలో ఎలా ఇమిడి ఉంచగలమో ప్రతిపాదించాలని యూజీసీకి జస్టిస్ ఎంఎం సుందరేష్ సూచించారు.

పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్, న్యాయవాది దిశా వాడేకర్ వాదనలు వినిపించారు. విద్యా సంస్థల్లో కుల వివక్షకు సంబంధించిన ఫిర్యాదులను పరిష్కరించడానికి 2012లో యూజీసీ రూపొందించిన ఈక్విటీ నిబంధనలు సరిపోవని స్పష్టం చేశారు. ఈ నిబంధనలకు కట్టుబడి ఉండే స్వభావం లేకపోవడం దురదృష్టకరమనీ, ఎందుకంటే నిబంధనలను ఉల్లంఘించినందుకు వాటిపై చర్యలేమీ లేవని అన్నారు. ఈ నిబంధనలు కూడా యాంటీ ర్యాంగింగ్ నిబంధనలు వంటి వాటివేనని, అవి ఎప్పుడూ అమలు కావటంలేదని ఇందిరా జైసింగ్ అభిప్రాయపడ్డారు.

2019 సెప్టెంబర్ నాటికే ఈ విషయంలో కేంద్రానికి నోటీసులు జారీ చేశామని, ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. 2023లో ఇప్పటికీ మరో ముగ్గురు విద్యార్థుల ఆత్మహత్యలు జరగడం దురదృష్టకరమనీ, వారిలో ఒకరు నేషనల్ లా స్కూల్‌లో, ఒకరు మెడికల్ కాలేజీలో, ఒకరు ఐఐటీలో ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. అందువల్ల ఈ పిటిషన్ చాలా ముఖ్యమైనదని, అన్ని ఉన్నత విద్యా సంస్థలకు మార్గదర్శకాలను రూపొందించాలని కోరారు.

రాధిక వేముల కుమారుడు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల 2016 జనవరి 17న ఆత్మహత్య చేసుకోగా, ముంబాయిలోని టిఎన్ టోపివాలా నేషనల్ మెడికల్ కాలేజీలో ఆదివాసీ విద్యార్థిని, అబేదా తాడ్వీ కుమార్తె పాయల్ తాడ్వీ 2019 మే 22న ఆత్మహత్య చేసుకున్నారు. ఈ రెండు ఆత్మహత్యలకు గల ప్రధాన కారణం విద్యా సంస్థల్లో జరిగిన కుల వివక్షేనని స్పష్టమైంది.

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్



నవతెలంగాణ - ధూల్‌పేట్

ల్యాబ్స్, పబ్లిక్ సెక్టార్‌లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ డిమాండ్ చేశారు. కనీస వేతనాల క్యాంపెయిన్‌లో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జీపుజాత గురువారం హైదరాబాద్ కంచన్‌బాగ్ పరిశ్రమకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతున్నదన్నారు. వారికి చట్టపరంగా వచ్చే హక్కులు మాత్రం కాంట్రాక్టర్లు, మేనేజ్‌మెంట్ అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. రక్షణ పరికరాలు, నాణ్యమైన యూనిఫామ్, 30 రోజుల వేతనంతో ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటైర్ అయిన కార్మికులకు కచ్చితంగా గ్రాట్యూటీ అమలు చేయాలని, పీఎఫ్ ఈఎస్ఐ, సెలవులు, బోనస్ సక్రమంగా అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను ఆపాలని, లేని పక్షాన కార్మికులతో కలిసి పెద్దఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్ ఎస్ కిషన్, సత్తన్న బాబురావు, శంకరన్న, మీన, గౌస్, స్వామి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'దళారుల నొక్కుడుపై కదిలిన యంత్రాంగం'

- నవతెలంగాణ కథనానికి విశేష స్పందన
- పలువురిపై కేసు నమోదు

నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం సర్వే నెంబరు 62లో దళిత గిరిజనుల భూమిలో జరిగిన ల్యాండ్ పూలింగ్ అంశంపై "దళితుల భూమిలో దళారుల నొక్కుడు" అనే శీర్షికన నవతెలంగాణలో గురువారం ప్రచురితమైన కథనంతో పోలీసు యంత్రాంగం కదిలింది. ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇచ్చిన కుటుంబాల నుంచి బలవంతంగా అగ్రిమెంట్ చేసుకున్న వారిపై కేసులు నమోదు చేశామని మేడిపల్లి సీఐ గోవర్ధనగిరి తెలిపారు. గురువారం సీఐ మాట్లాడుతూ.. ల్యాండ్ పూలింగ్‌లో భూములు కోల్పోయిన దళిత గిరిజన రైతులకు ప్రభుత్వం ఎకరానికి 600 గజాల చొప్పున ఇచ్చిందని తెలిపారు. కానీ కొంత మంది పైరవీకారులు అధికారులు, లాయర్లు, ప్రజాప్రతినిధులకు డబ్బులు ఇవ్వాలంటూ ఒక్కో రైతు కుటుంబం నుంచి 100 గజాలు బలవంతంగా అగ్రిమెంట్ చేసుకున్నాట్టు ఫిర్యాదు అందిందన్నారు. ఈ మేరకు కేసులు నమోదు చేసి విచారణ జరుపుతున్నామన్నారు. మల్కాజిగిరి ఏసీపీ నరేష్ రెడ్డి నేతృత్వంలో ఇప్పటికే కొన్ని ఆధారాలు సేకరించి లోతుగా దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు ఎంత మంది నుంచి అగ్రిమెంట్లు చేసుకున్నారు, నగదు రూపంలో ఎంతమంది దగ్గర వసూలు చేశారనే కోణంలో విచారణ జరుగుతుందని చెప్పారు. త్వరలోనే పూర్తి వివరాలు మీడియా ముందుకు వస్తాయన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఈ నెల 10,11,12 తేదీల్లో టోకెన్ సమ్మె : ఎస్వీ రమ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల యూనియన్(సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ.రమ డిమాండ్ చేశారు. మిడ్‌డేమీల్స్ కార్మికుల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతూ ఈ నెల 10,11,12 తేదీల్లో టోకెన్ సమ్మె నిర్వహించబోతున్నామని తెలిపారు. హైదరాబాద్‌లోని సీఐటీయూ రాష్ట్ర కార్యాలయంలో టోకెన్ సమ్మెకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ ప్రకటించిన రూ.2 వేల వేతన పెంపును అమలు చేయాలని కోరారు. అప్పటినుండి జీఓ నెం.8 ప్రకారం ఎరియర్స్‌తో సహా చెల్లించాలని విన్నవించారు. కేటాయించిన బడ్జెట్ ప్రస్తుత మెనూకే సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. కొత్త మెనూ (రాగి జావ, అన్ని కూరగాయలతో కూర, వెజిటేబుల్ బిర్యానీ, ఆకు కూర పప్పు)ను పెట్టాలని ఒత్తిడి చేయడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు.. తక్షణమే కొత్త మెనూను సవరించాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయ పాత్రకు అప్పజెప్పే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పోస్టరావిష్కరణలో ఆ యూనియన్ రాష్ట్ర కోశాధికారి ఉన్ని కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్. ప్రవీణ్‌కుమార్, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ. సునీత, భారతి పాల్గొన్నారు.

వేతనాలు పెంచకుండా.. శ్రమ దోపిడీ



- వేతనాలు పెంచకుంటే.. కార్మిక శక్తి ఏంటో చూపిస్తం
- వలస కార్మికులతో వెట్టి చేయిస్తున్న యాజమాన్యాలు : సంగారెడ్డి జీపుజాతాలో భూపాల్, మల్లిఖార్జున్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కార్మికులకు వేతనాలు పెంచకుండా కంపెనీల యాజమాన్యాలు శ్రమదోపిడీకి పాల్పడుతున్నాయని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, మల్లికార్జున్ అన్నారు. షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్‌లో కనీస వేతనాలను సవరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రాష్ట్రవ్యాప్త జీపుజాతా గురువారం సంగారెడ్డి జిల్లాలోని పారిశ్రామిక వాడల్లో పర్యటించింది. కంది, సంగారెడ్డి, హత్నూర, కొండాపూర్, సదాశివపేట, జహీరాబాద్‌లోని వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల్ని కలిసి వారి కష్టనష్టాలను అడిగి తెలుసుకున్నారు. వలస కార్మికుల్ని కలిసి అదనపు పని గంటలు, తక్కువ వేతనాలు, నివాస ప్రాంతంలో కనీస సదుపాయాల లేమీ వంటి అంశాల గురించి మాట్లాడారు. అనంతరం సాయంత్రం సంగారెడ్డిలోని పీఎస్ఆర్ గార్డెన్‌లో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పదేండ్లుగా కనీస వేతనాలు సవరించాలని అనేక రూపాల్లో పోరాటాలు చేసినప్పటికీ వేతనాల సవరణకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవడంలేదని విమర్శించారు.

80 శాతం మంది హిందీ ప్రాంతం నుంచి వలసొచ్చిన కార్మికులున్నారని, వీరందరితో తక్కువ వేతనాలతోనే 12 గంటల పాటు పనిచేయించుకుంటున్నారన్నారు. నివాస ప్రాంతాల్లో బానిసల్ని పెట్టినట్టు పెట్టి పనిచేయించుకోవడం దారుణమన్నారు. సంగారెడ్డి జిల్లాలో 1375 భారీ, మధ్యతరహా పరిశ్రమలున్నాయని, వీటిల్లో లక్షా 80 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు. వీరిలో కేవలం 60 వేల మంది మాత్రమే యూనియన్ల పోరాటం వల్ల పర్మినెంట్ కార్మికులుగా పనిచేస్తున్నారని తెలిపారు.

మిగతా లక్షా 20 వేల మంది కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారని, వీరికి తక్కువ వేతనాలిచ్చి 12 గంటల పాటు పనిచేయిస్తూ శ్రమను దోచుకుంటున్నారని విమర్శించారు. లక్షల కోట్ల విలువ చేసే భూముల్ని ధారాదత్తం చేస్తున్న పాలకులు శ్రమ శక్తితో సంపదను సృష్టిస్తున్న కార్మికులకు వేతనాలు పెంచడానికి ఎందుకు మనసొప్పట్లేదని ప్రశ్నించారు. వేతనాలు పెంచకపోవడమంటే శ్రమను దోచుకోవడమేన న్నారు. కనీస వేతనాల సమస్య అనేది వర్గ పోరాటమని, కనీస వేతనాలను సవరించే వరకూ సీఐటీయూ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. శ్రమదోపిడికి వ్యతిరేకంగా సమరశీలంగా ఉద్యమించి, కార్మిక శక్తి ఏమిటో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చూపిస్తామని హెచ్చరించారు. సభలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బీ.మల్లేశం, జిల్లా కార్యదర్శి జి.సాయిలు, ఉపాధ్యక్షులు బాగారెడ్డి, సహాయ కార్యదర్శి యాదగిరి, నాయకులు ప్రసన్న, బాలరాజు, కొండల్‌రెడ్డి, ప్రవీణ్, శ్రీధర్, నాగభూషణం, జెమినా పాల్గొన్నారు.



నీట మునిగిన పేదల భూపోరాట కేంద్రం

- సందర్శించిన సీపీఐ(ఎం) నేతలు



నవతెలంగాణ-కంఠేశ్వర్

బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నిజామాబాద్ నగరంలోని దుబ్బా ప్రాంతంలో నిరుపేదలు వేసుకున్న గుడిసెలు నీట మునిగాయి. ఈ భూపోరాట కేంద్రాన్ని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మల్యాల గోవర్ధన్, జిల్లా కమిటీ సభ్యులు బెజగం సుజాత గురువారం సందర్శించారు. నీటిని తొలగించేందుకు సహాయక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇండ్ల బాధితులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. నీరు వచ్చిందని.. ఈ స్థలాలను విడిచేది లేదని, పోరాటాన్ని రెట్టింపు ఉత్సాహంతో ఉధృతం చేస్తామని పేదలు స్పష్టం చేశారు. అధికారులు స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని, తాగునీరు కరెంటు తదితర మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. వారి వెంట ఇండ్ల స్థలాల సాధన పోరాట కమిటీ నాయకులు కళావతి, భాస్కర్, రాజు, అంజయ్య తదితరులు ఉన్నారు.

టీఎస్పీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించిన పీఈటీ అభ్యర్థులు

- 2017లో ఎంపికైన వారికి పోస్టింగ్ ఇవ్వాలని డిమాండ్
- టీఎస్‌పీఎస్సీ స్పందించకపోవడంపై ఆగ్రహం



నవతెలంగాణ -సుల్తాన్‌బజార్

గురుకులాల్లో 2017లో విడుదల చేసిన పీఈటీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ అభ్యర్థులు హైదరాబాద్ నాంపల్లిలోని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయాన్ని గురువారం ముట్టడించారు. పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర తోపులాట జరిగింది. అభ్యర్థులను అరెస్టు చేసి అబిడ్స్, నాంపల్లి పోలీసు స్టేషన్‌లకు తరలించారు. ఈ క్రమంలో గాంధీ భవన్‌లో బైటాయించిన కొంతమంది అభ్యర్థులు మాట్లాడుతూ.. తమకు వెంటనే పోస్టింగ్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2017 సంవత్సరంలో విడుదల చేసిన గురుకుల పీఈటీ పోస్టులు ఇప్పటి వరకు భర్తీ చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2017లో 616 పోస్టులతో విడుదలైన నోటిఫికేషన్‌కు సంబంధించిన పరీక్ష రాసిన 1232 మందిని ఎంపిక చేశారని తెలిపారు. మధ్యలో కోర్టు కేసులతో వాయిదా వేస్తూ ఆరు సంవత్సరాలు కాలయాపన చేశారన్నారు. ఇటీవల కోర్టు కేసు పూర్తి అయినప్పటికీ టీఎస్‌పీఎస్సీ స్పందించటం లేదని వాపోయారు. వెంటనే 616 పోస్టులను భర్తీ చేయాలని, లేదంటే ఇక్కడే ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

వ్యాగన్ తయారీ కేంద్రంతో.. 1,200 మందికి ప్రత్యక్షంగా ఉపాధి

- 2025 ఫిబ్రవరి కల్లా పూర్తి
- రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాజీపేటలో వ్యాగన్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల 1,200మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ఈ ఫ్యాక్టరీతో పరిసర ప్రాంతాల్లో పరోక్షంగా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు పెరుగుతాయని దక్షిణ మధ్య రైల్వే జోన్ జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ తెలిపారు. గురువారం హన్మకొండ జిల్లా కాజీపేట రైల్వే జంక్షన్‌ను సందర్శించిన అనంతరం అయోధ్యపురంలో ఈనెల 8న ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్న వ్యాగన్ తయారీ కేంద్రం ప్రతిపాదిత స్థలాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో జీఎం మాట్లాడుతూ.. గతంలోనే ఇక్కడ వ్యాగన్ పీరియాడిక్ ఓవర్ హాలింగ్ యూనిట్ ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయన్నారు. పీఓహెచ్‌ను అప్‌గ్రేడ్ చేస్తూ వ్యాగన్ తయారీ కేంద్రాన్ని నిర్మించాలని రైల్వే మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకుందని తెలిపారు. పీఓహెచ్ యూనిట్‌తోపాటు వ్యాగన్ తయారీ కేంద్రం నిర్మాణంతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. వ్యాగన్ తయారీ కేంద్రం కొల్‌కతాలో ఒకటుందని, దాని తరువాత ప్రభుత్వ నియంత్రణలో ఏర్పాటుచేస్తున్న రెండో వ్యాగన్ తయారీ కేంద్రమిదేనని తెలిపారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారని విలేకరులు ప్రశ్నించగా, తమ చేతుల్లో ఏమీ లేదని, ఇది రైల్వే మంత్రిత్వ శాఖ తీసుకోవాల్సిన నిర్ణయమన్నారు. ఈ పరిశ్రమ 2025 ఫిబ్రవరిలో పూర్తవుతుందని తెలిపారు. యాదాద్రి ఎంఎంటీఎస్‌కు రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులివ్వలేదని, కేంద్రం ఇచ్చే నిధులతోనే వచ్చే 3 నెలల్లో మరోమారు ఎంఎంటీఎస్ నిర్మాణానికి టెండర్ పిలవనున్నట్టు చెప్పారు. రైల్వే కోచ్‌ల కంటే వ్యాగన్‌లకు అధిక డిమాండ్ ఉందన్నారు. వచ్చే నాలుగేండ్లలో వ్యాగన్‌ల డిమాండ్ పెద్ద ఎత్తున పెరగనుందని, దీన్ని దృష్టిలో ఉంచుకునే వ్యాగన్ తయారీ కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. వచ్చే ఆర్డర్‌లను బట్టి వివిధ రకాల వ్యాగన్‌లను, వివిధ సైజ్‌లతో నిర్మించడం జరుగుతుందన్నారు. కాజీపేటను రైల్వే డివిజన్‌గా ప్రకటించాలన్న డిమాండ్‌పై ప్రశ్నించగా, అది విధానపరమైన నిర్ణయమని, రైల్వే మంత్రిత్వ శాఖ పరిధిలోని అంశమని సమాధానం దాటవేశారు. విలేకరుల సమావేశంలో సికింద్రాబాద్ రైల్వే డివిజనల్ మేనేజర్ ఎకే గుప్తా, రైల్వే వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌విఎన్‌ఎల్) ప్రాజెక్టు మేనేజర్ మున్నా కుమార్, సీపీఆర్‌ఓ రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు విడుదల కానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ కృష్ణారావు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. మధ్యాహ్నం మూడు గంటలకు సీడీ పాస్‌వర్డ్‌ను విడుదల చేస్తామని తెలిపారు. అయితే ఈ ఫలితాలను www.bse.telangana.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని పేర్కొన్నారు. గతనెల 14 నుంచి 22వ తేదీ వరకు పరీక్షలను నిర్వహించిన విషయం తెలిసిందే. అబ్బాయిలు 41,526 మంది, అమ్మాయిలు 30,155 మంది కలిపి 71,681 మంది విద్యార్థులు హాజరయ్యారు.

మోడీ సభను విజయవంతం చేయాలి

- పార్టీ శ్రేణులకు ఈటల రాజేందర్ పిలుపు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పైకి లేచి ఒక్కటేసారి కిందకు పడిపోవడానికి బీజేపీ సెన్సెక్స్ కాదని బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మెన్ ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. హన్మకొండ జిల్లాలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో ఈ నెల 8న జరగనున్న ప్రధాని మోడీ బహిరంగసభ ఏర్పాట్లను గురువారం ఆయన పరిశీలించిన ఆయన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కుటుంబ పాలనకు అంతం పలికేది బీజేపీ మాత్రమేనన్నారు. బీజేపీపై అసహనంతో బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని కొందరు దుష్ప్రచారం చేస్తూ విషం కక్కుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందని ప్రధాని ఆందోళన చెందుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఒంటరి మహిళలకు ఇచ్చే పింఛన్ నాలుగేండ్లుగా నిలిచిపోయిందన్నారు. శనివారం ఉదయం 9.30 గంటలకు ప్రధాని మోడీ వరంగల్‌కు రానున్నారని, ఈ సందర్భంగా జరిగే బహిరంగసభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. విజయరామారావు, ప్రధాన కార్యదర్శి జి. ప్రేమేందర్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్ రెడ్డి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు రావు పద్మ వరంగల్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్యేలు ధర్మారావు, వన్నాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో చిన్నారుల కిడ్నాప్

- ఘట్కేసర్‌లో ఒకరు.. సికింద్రాబాద్‌లో మరొకరు..
- ఒకరిని రక్షించిన పోలీసులు.. మరొకరి కోసం గాలింపు



నవతెలంగాణ-ఘట్కేసర్

హైదరాబాద్‌లో వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు చిన్నారుల కిడ్నాప్‌లు కలకలం సృష్టించాయి. ఒకరిని పోలీసులు గంటల వ్యవధిలోనే రక్షించగా.. మరో చిన్నారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వివరాల్లోకెళ్తే.. ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి ఘట్కేసర్ ఈడబ్ల్యుఎస్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల సమీపంలో భరత్- రాజేశ్వరి కుటుంబం నివాసముంటోంది. వారి కుమార్తె కృష్ణవేణి బుధవారం రాత్రి చాక్లెట్‌లు కొనుక్కోవడానికి బయటకు రాగా.. సురేష్ అనే యువకుడు కిడ్నాప్ చేశాడు. చిన్నారి కనిపించకపోవడంతో తల్లిదండ్రులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో చిన్నారితో ఉన్న నిందితున్ని రైల్వే పోలీసులు అనుమానించి విచారించగా కిడ్నాప్ విషయం బయటపడింది. అతన్ని అదుపులోకి తీసుకుని గురువారం మధ్యాహ్నం ఘట్కేసర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహన్, మల్కాజిగిరి డీసీపీ జానకి, ఏసీపీ నరేష్ రెడ్డి, సీఐ మహేందర్ రెడ్డి చిన్నారిని తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఫిర్యాదు అందిన వెంటనే ప్రత్యేక పోలీసు బలగాలు 24 గంటల్లోపు కిడ్నాపర్‌ను పట్టుకున్నారని, వారిని అభినందించారు. కొందరు యువకుల సహకారంతో నిందితున్ని త్వరగా పట్టుకోగలిగామని చెప్పారు.

ఇదిలా ఉండగా, సికింద్రాబాద్ గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఏడు నెలల చిన్నారి అపహరణకు గురయ్యాడు. సీఐ మురళీధర్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పింకీదేవి- అజయ్ దంపతులు పటాన్‌చెరులోని ఇస్నాపూర్‌లో నివసిస్తూ కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌కు వచ్చిన వారు ఈనెల 4న తమ స్వగ్రామానికి వెళ్లేందుకు ముగ్గురు పిల్లలతో కలిసి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. ఆ సమయంలో దంపతులిద్దరూ మద్యం మత్తులో ఉండి గొడవ పడ్డారు. ఈ క్రమంలో వారి ఏడు నెలల కొడుకు కన్నయ్య కనిపించకుండా పోయాడు. రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో వారు వెతికినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో.. గోపాలపురం పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసుకుని అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు రెండు టీంలుగా ఏర్పడి బాలుడి కోసం గాలిస్తున్నారు. ఓ మహిళ బాలున్ని తీసుకెళ్లినట్టు గుర్తించిన పోలీసులు ఆమె చెన్నయ్‌కి చేరుకున్నట్టు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ఎంబీబీఎస్, బీడీఎస్ కన్వీనర్ కోటా సీట్ల ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో వైద్య, దంత ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం అయింది. ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల ప్రవేశాలకు గాను ఆన్‌లైన్ దరఖాస్తుల నమోదుకు కాళోజి నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా యూనివర్సిటీ పరిధిలోని ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలల్లో కన్వీనర్ కోటా సీట్లను భర్తీ చేయనున్నారు. జాతీయ స్థాయి అర్హత పరీక్ష నీట్ 2023లో అర్హత సాధించిన అభ్యర్థులు నమోదు చేసుకోవాలని కోరారు. జులై 7 వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 14వ తేదీ సాయింత్రం 6 గంటల వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశాలకు సంబంధించి అర్హత, ఇతర సమాచారం కోసం యూనివర్సిటీ వెబ్ సైట్ www.knruhs.telangana.gov.inలో సందర్శించొచ్చు.

సంపాదకీయం

పశ్చిమ దేశాలకు ఓ హెచ్చరిక!

"మీరు మమ్మల్ని ముట్టుకోనంతవరకు, మేము ఎవరి మీదా అణ్వాయుధ దాడికి దిగే ఆలోచన లేదు, కనుక దాని గురించి మరచిపోండి. అలాగాక దాడికి దిగారో తక్షణ ప్రతిస్పందన ఉంటుంది, దేన్ని దెబ్బతీయాలో తెలుసు" అని గురువారం నాడు రష్యా మిత్రదేశమైన

చైనాను దెబ్బతీయాలని చూస్తున్న జపాన్, దక్షిణ కొరియా,ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల నేతలు కూడా విలినస్ శిఖరాగ్ర సభకు హాజరౌతున్నారు. ప్రస్తుతం తూర్పు, దక్షిణ చైనా సముద్రాల్లో పరిస్థితి ప్రశాంతంగానే ఉంది. కనుక విలినస్ సమావేశంలో చైనా అంశాలను లేవనెత్తకుండా ఐరోపా, ప్రపంచ భద్రత, శాంతికి నిర్మాణాత్మక చర్చలు జరిపితే అందరికీ మంచిదని చైనా సున్నితంగా హెచ్చరించింది. సామ్రాజ్యవాదులు, యుద్ధోన్మాదులతో ఉన్న నాటో కూటమికి ఈ హితవచనాలు చెవికెక్కుతాయా?

బెలారస్ అధినేత అలెగ్జాండర్ లుకషెంకో పశ్చిమ దేశాలను హెచ్చరించాడు. దీన్ని వాస్తవానికి పుతిన్ హెచ్చరికగానే పరిగణించాలి. గతేడాది మార్చినెల నుంచి రష్యన్ దళాల ఆధీనంలో ఉన్న ఉక్రెయిన్ జపోరిఝియా అణువిద్యుత్ కేంద్రాన్ని పేల్చివేసేందుకు చూస్తున్నారని జెలెన్స్కీ గత కొద్ది రోజులుగా చేస్తున్న ఆరోపణల పూర్వరంగంలో ఈ హెచ్చరిక వెలువడిందని చెప్పవచ్చు. తప్పుడు ప్రచారం చేసి వారే పేల్చివేసి తమ మీద నెట్టేందుకు చూస్తున్నారని రష్యా ప్రకటించింది. మరోవైపున ఏదో ఒక మిషతో జెలెన్స్కీ దళాలకు ఆధునిక ఆయుధాలు అందచేసేందుకు నాటో, పశ్చిమ దేశాలు చూస్తున్న తరుణంలో లుకషెంకో హెచ్చరికను తేలికగా తీసుకోలేము. క్రిమియా వంతెన పేల్చివేతకు, ఐరోపాకు గాస్, చమురును సరఫరా చేసే పైప్‌లైన్ల ధ్వంసానికి ఉక్రెయిన్ దాడులు చేసిన సంగతి తెలిసిందే. కఖోవ్‌ఖా రిజర్వాయర్ ఆనకట్టకు గండికొట్టి దిగువన ఉన్న ప్రాంతాలను ముంచివేసిన కుట్ర గురించి చెప్పనవసరం లేదు. ఆత్మరక్షణకు ఎదురుదాడులు అని చెప్పిన జెలెన్స్కీ నాటో అండ చూసుకొని ఏకంగా మాస్కో మీద దాడులకు డ్రోన్లను పంపటాన్ని కూడా ప్రపంచం చూసింది.



ఈనెల 11-12 తేదీల్లో లిథువేనియా రాజధాని విలినస్ నగరంలో నాటో వార్షిక శిఖరాగ్ర సమావేశం జరగనుంది. ఆ లోపుగా సంచలనం కలిగించే విధంగా జపోరిఝియా అణువిద్యుత్ కేంద్రం మీద ఉక్రెయిన్ కిరాయి దళాలు దాడులకు దిగవచ్చని మాస్కో అనుమానిస్తున్నది. జెలెన్స్కీ ఆరోపణల పూర్వరంగంలో అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ ప్రతినిధులు ఆ కేంద్రాన్ని తనిఖీ చేసి ఎలాంటి అనుమానిత పేలుడు, ఇతర పదార్థాలు లేవని చెబుతూనే, పూర్తిగా తనిఖీకి అనుమతించలేదని ముక్తాయింపునిచ్చారు. ఆ కేంద్రంలోని రెండు చోట్ల పేలుడు పదార్థాల మాదిరి ఉన్న వాటిని అమర్చినట్లు జెలెన్స్కీ ఆరోపించాడు. వాటి కొనసాగింపుగా ఆ కేంద్రంలోని సిబ్బందిని, రష్యన్ మిలిటరీని ఖాళీ చేయించినట్లు కూడా ప్రచారం చేశారు. ఆ కేంద్రాన్ని కవచంగా చేసుకొని తమ ప్రాంతాలపై రష్యా దళాలు దాడి చేస్తున్నట్లు, తాము ప్రతిదాడి జరిపితే అణు విద్యుత్ కేంద్రానికి హాని జరిగే అవకాశం ఉన్నందున ఆ వైపు వెళ్లటం లేదని ఉక్రెయిన్, పశ్చిమ దేశాల మీడియా కూడా ప్రచారం చేస్తున్నది.

తమను వెంటనే నాటోలో చేర్చుకోవాలని, ఆధునిక అస్త్రాలను పెద్ద ఎత్తున సరఫరా చేయాలని ఉక్రెయిన్ డిమాండ్ చేస్తున్నది. గత నెల రోజులుగా ఎదురుదాడుల పేరుతో జరుపుతున్న ప్రచారంలో పసలేకపోగా మిలిటరీ, ఆయుధాలు కూడా పెద్ద ఎత్తున పోగొట్టుకున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ పూర్వరంగంలో నిబంధనలను సడలించి తక్షణమే నాటోలో చేర్చుకొనేందుకు విలినస్ శిఖరాగ్ర సభ పూనుకోవచ్చని చెబుతున్నారు. అదే గనుక జరిగితే ఉక్రెయిన్ సంక్షోభ స్వభావమే మారిపోతుంది. పుతిన్ మీద నేరుగా ఆ కూటమి సేనలు యుద్ధానికి దిగవచ్చు. రష్యా దాడులకు దిగకముందు ఉన్న పరిస్థితి వేరు. తరువాత తమ ప్రాంతాలను ఆక్రమించుకున్నందున నాటో సభ్యత్వం ఇవ్వాలని గతేడాది సెప్టెంబరులో జెలెన్స్కీ దరఖాస్తు చేశాడు. అనేక దేశాలు అందుకు మద్దతు తెలిపినా అమెరికా, జర్మనీ సిద్ధం కాలేదు. కొన్ని ప్రాంతాలు ఉక్రెయిన్నుంచి వేరుపడి స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నాయి. క్రిమియా ద్వీపం తమదే అంటూ 2014లోనే రష్యా స్వాధీనం చేసుకుంది. మరికొన్ని ప్రాంతాలు ఇప్పుడు దాని ఆధీనంలో ఉన్నాయి, పోరు జరుగుతున్నది.అటువంటప్పుడు మధ్యలో సభ్యత్వం ఇవ్వటం, గతం నుంచి వర్తింపచేసి ఎదురుదాడులకు పూనుకోవటం నాటో ఐదవ ఆర్టికల్ నిబంధన పరిధిలోకి రాదని చెబుతున్నారు. సవరించి ఆ పని చేయటమంటే రష్యాతో నేరుగా తలపడేందుకు నాటో సిద్ధమైనట్లే? మాడ్రిడ్‌లో గతేడాది జరిగిన శిఖరాగ్ర సమావేశంలో తొలిసారిగా నాటో కూటమి భద్రతకు చైనా ఒక సవాలుగా ఉందని ప్రకటించారు. ఉక్రెయిన్ సంక్షోభంలో చైనా తటస్థంగా ఉన్నప్పటికీ రాజకీయంగా రష్యాతో ఉన్న పటిష్టమైన సంబంధాలు కలిగి ఉన్న సంగతి తెలిసిందే. చైనాను దెబ్బతీయాలని చూస్తున్న జపాన్, దక్షిణ కొరియా,ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల నేతలు కూడా విలినస్ శిఖరాగ్ర సభకు హాజరౌతున్నారు. ప్రస్తుతం తూర్పు, దక్షిణ చైనా సముద్రాల్లో పరిస్థితి ప్రశాంతంగానే ఉంది. కనుక విలినస్ సమావేశంలో చైనా అంశాలను లేవనెత్తకుండా ఐరోపా, ప్రపంచ భద్రత, శాంతికి నిర్మాణాత్మక చర్చలు జరిపితే అందరికీ మంచిదని చైనా సున్నితంగా హెచ్చరించింది. సామ్రాజ్యవాదులు, యుద్ధోన్మాదులతో ఉన్న నాటో కూటమికి ఈ హితవచనాలు చెవికెక్కుతాయా?

అవార్డులు కాదు, ఏకంగా విజ్ఞాన శాస్త్రాన్నే నిషేధించండి!

భారత ప్రభుత్వం వారి డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మూడు ముఖ్యమైన సైన్స్ అకాడెమీలకు నిధులు సమకూరుస్తుంది. అవి

1. ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడెమీ (INSA)
2. నేషనల్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్, ఇండియా (NASI)
3. ఇండియన్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్ (ఐఎఎస్) (IAS)

ఈ మూడూ స్వయం ప్రతిపత్తి గల సంస్థలు. ఈ దేశ ప్రజలకు ఉపయోగకరమైన పరిశోధనలు చేయడం వీటి ధ్యేయం!అంతే కాదు, దేశంలో ఉత్తమ పరిశోధనలు చేస్తూ, సమాజానికి మేలు చేస్తున్న శాస్త్రజ్ఞుల్ని గుర్తించడం, వారికి అవార్డులు ప్రకటించి ప్రోత్సహించడం వీటి ఉద్దేశం. ఇందులో మూడవది ఇండియన్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్ (IAS) అవార్డులు ప్రకటించదు. కాని, మొదటి రెండు దేశ వ్యాప్తంగా శాస్త్ర, సాంకేతిక, విద్య, ఆరోగ్య రంగాలలో కొన్ని వందల సంఖ్యలో ప్రతి యేటా అవార్డులు ప్రకటిస్తోంది.



డాక్టర్ దేవరాజు మహారాజు

పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయాల సిలబస్‌లోంచి వైజ్ఞానిక విషయాలు, చారిత్రక అంశాలు తొలగించి తమ హిందూత్వ ఎజెండాను అమలు పరచాలనుకుంటున్న ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం 'విజ్ఞాన్ ప్రసార్' లాంటి గొప్ప వైజ్ఞానిక సంస్థను కూడా మూసేసింది. అంటే వైజ్ఞానిక స్పృహకు దేశంలో తలుపులు మూసేసింది. వీటన్నిటిని ప్రారంభించి, ప్రోత్సహించింది భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గనక, ఆయనపై ఉన్న వ్యక్తిగత కక్ష కారణంగానే వైజ్ఞానిక సంస్థలు మూసివేయడం, వాటికి ప్రతి యేటా ఇవ్వాల్సిన నిధులు అందివ్వకపోవడం చేస్తున్నారేమో - ఇటీవల


అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఒక ఇంటర్వ్యూలో భారత ప్రధానిని ఉద్దేశించి సంధించిన ప్రశ్నలు వినిపించినా వినపడనట్లే నవ్వుతూ చెయ్యి ఊపుతూ ఆయనగారు అక్కడ తిరగలేదా? అంత పెద్ద స్థాయిలో ఉన్నవాడికి లేని సిగ్గు - సామాన్య మానవులం మనకు ఎందుకబ్బా? పట్టించుకోవద్దు కదా? మన ఆరోగ్యం మనం కాపాడుకోవాలి. మన చర్మాన్ని మనమే మందంగా తయారు చేసుకోవాలి! తప్పదు మరి...

జవహర్‌లాల్ నెహ్రూ మ్యూజియం పేరు మార్చి - పి.యం. మ్యూజియం అని ప్రకటించడం మనకు తెలుసు. ఎలాగైనా సరే ఎక్కడా నెహ్రూ పేరు వినిపించకుండా చేయాలని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకున్నట్టుగా ఉంది. ఇంతటితో ఆగకుండా ప్రతి యేటా శాస్త్ర వేత్తలకు ఇచ్చే అవార్డులను కూడా రద్దు చేసింది. 2022లో సుమారు 300సైన్స్ అవార్డులను రద్దు చేసిన శాస్త్ర సాంకేతిక మంత్రిత్వశాఖ, ఈ సంవత్సరం మరో ముందడుగువేసి, 92 సైన్స్ అవార్డుల్ని రద్దు చేసింది. ఇలాంటి విషయాలకు పత్రికలు, మీడియా విస్తృత ప్రచారమివ్వవు. అందువల్ల సామాన్య జనానికి విషయాలు తెలియవు.

కేంద్ర ప్రభుత్వ నిధులు అందుకుంటున్న అకాడెమీలు ఇచ్చే అవార్డులు ఇకపై కొనసాగించరాదని ఈ ఆరెస్సెస్-బీజేపీ ప్రభుత్వం భావిస్తుంది. యువ శాస్త్రవేత్తలు, సైన్సు టీచర్లు, లెక్చరర్లు, జాతీయ అంతర్జాతీయ స్థాయి కలిగిన సైంటిస్టుల కోసం వివిధ స్థాయిల్లో ఇస్తున్న పలు రకాల అవార్డులన్నీ ఇప్పుడు రద్దయిపోయాయి. తమకు దక్కాల్సిన గుర్తింపుల్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినందుకు వివిధ పరిశోధనాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో పని చేసే శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, పరిశోధక విద్యార్థులు అందరూ ఆందోళన పడటం, పెద్దఎత్తున తమ నిరసనలు తెలియజేయడం మామూలే! అయితే ఈ కేంద్ర ప్రభుత్వానికి ఎప్పుడు ఏ విషయంలో చీమ కుట్టింది గనుకా? గతంలో పద్మశ్రీలు, పద్మభూషణ్‌లు, సాహిత్య అకాడెమీ అవార్డుల్ని (అవార్డు వాపసీ) ప్రస్తుత ప్రభుత్వానికి తిప్పికొట్టినప్పుడే ఈ ప్రభుత్వం సిగ్గుపడలేదు. ఇక ఇప్పుడు పడాలని ఎందుకు అనుకుంటుందీ?

ఇక మిగిలింది ఒక్కటే... ఈ దేశంలో విజ్ఞాన శాస్త్రం ఎవరూ చదవగూడదు.. అని చట్టం తీసుకురావడమే! ఇంత చేసిన వారు ఇక ముందు అది కూడా చేయరని నమ్మకమేమిటీ? మన కేంద్ర ప్రభుత్వంపై మనకు తప్పకుండా నమ్మకముండాలి. కాబట్టి, వారు సులభంగానే ఈ కింది చట్టాలు తేగలరు.

1. దేశంలో ప్రశ్న బతికి ఉండకూడదు.
2. దేశంలో వైజ్ఞానిక స్పృహ ఉండకూడదు.
3. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పేరెత్తితే ఇకపై కఠిన శిక్షలు.
4. గత జ్ఞాపకాలు ఎవరికీ ఉండకూడదు. ఎవరూ గత చరిత్రను తవ్వి తీయగూడదు.
5. ప్రభుత్వం వారి 'మన్ కి బాత్' మాత్రమే విని చెవులు ఊపుతూ ఉండాలి.
6. దేశంలో మేం ప్రజాస్వామ్యాన్ని గొప్పగా బతకనిస్తున్నాం... అని మన దేశ నాయకులు విదేశాల్లో చెప్పి వస్తుంటారు. వాటిని విని నోరుమెదపకూడదు. గమ్మున కూర్చోవాలి.
7. మైనార్టీలను స్వంత బిడ్డల్లా చూసుకుంటున్నామని అంతర్జాతీయ వేదికల మీద మన నాయకులు ప్రసంగించి వస్తారు. మనమిక్కడ చప్పట్లు చరుస్తుండాలి.
8. బేటీ బచావో బేటీ పడావో - నినాదాన్ని ప్రతి ఊర్లో సందుగొందుల్లో గొంతెత్తి నినదించాలి.
9. దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున మహిళా క్రీడాకారుల మీద దౌర్జన్యం చేశారని తెలిసినా నోరు విప్పగూడదు.
10. అమెరికా పర్యటనలో వైట్‌హౌజ్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో - భారతదేశంలో జరుగుతున్న హిందుత్వ అఘాయిత్యాల మీద, గుజరాత్ మానవ హననం మీద, జాతి వివక్ష మీద, అసమర్థ పాలన మీద విలేకరులు సంధించిన కేవలం రెండు ప్రశ్నలకు కూడా సమాధానమివ్వకుండా 'ప్రజాస్వామ్యం మా DNAలో ఉందని' మన ప్రధాన నాయకుడు పిట్టకథ చెప్పి వచ్చిన అంశాన్ని ఎక్కడా ప్రస్తావించగూడదు.
11. వాషింగ్టన్ డి.సి. ప్రధాన వీధుల్లో భారతదేశంలోని కేంద్ర ప్రభుత్వం మీద అక్కడి జనం విమర్శలు గుప్పిస్తుంటే మన ప్రధాన నాయకుడు నోరు మెదపకుండా నవ్వుతూ ఏడుపు మొహం వేసుకుని రాలేదా?
12. భారతదేశంలో ప్రస్తుత హోమ్‌మంత్రి ఒక జడ్జిని చంపించిన క్రిమినల్ అని వాషింగ్టన్ వీధుల్లో తమ అధ్యక్షుడు బైడెన్‌కు వినపడేంతగా - మైకులు పగిలేట్లు వక్తలు ఉద్రేకంతో ఉపన్యసిస్తుంటే - దేశం వెలిగిపోతోందని... మన మిక్కడ మన్నుదిన్న పాముల్లా పడి ఉండాలా? వద్దా? ఉండాల్సిందే కదా?
13. అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఒక ఇంటర్వ్యూలో భారత ప్రధానిని ఉద్దేశించి సంధించిన ప్రశ్నలు వినిపించినా వినపడనట్లే నవ్వుతూ చెయ్యి ఊపుతూ ఆయనగారు అక్కడ తిరగలేదా? అంత పెద్ద స్థాయిలో ఉన్నవాడికి లేని సిగ్గు - సామాన్య మానవులం మనకు ఎందుకబ్బా? పట్టించుకోవద్దు కదా? మన ఆరోగ్యం మనం కాపాడుకోవాలి. మన చర్మాన్ని మనమే మందంగా తయారు చేసుకోవాలి! తప్పదు మరి...



భారత ప్రధాని పర్యటనపై స్పందిస్తూ ముగ్గురు ప్రతిభావంతులైన ప్రముఖ అమెరికా సెనెటర్లు చెప్పిన విషయాలు చూద్దాం. ఇందులో మొదటి ఇద్దరు మహిళలు. చాలా తీవ్రమైన పదజాలంతో నేటి భారత ప్రభుత్వం పట్ల తమ అసహనాన్ని, ఆగ్రహాన్ని వెలిబుచ్చారు.

మానవ హక్కులకు విఘాతం కలిగిస్తూ, జర్నలిస్టులను హింసిస్తూ ప్రజాస్వామ్యాన్ని అభాసుపాలు చేసిన ఘనమైన చరిత్ర ప్రస్తుత భారత ప్రధానిది.

- కోరి బుష్.

మానవ హక్కులకు తీవ్ర విఘాతం కలిగించిన వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ మనం గౌరవించకూడదు.

- ఒకసియో కోర్జ్.

ప్రధాని మోడీ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను, స్వేచ్ఛాలోచనను ధ్వంసం చేసింది. ప్రతిపక్ష సభ్యుల మీద నేరాలు మోపింది. జైలు పాలు చేసింది. పౌర సంఘాల స్వేచ్ఛను హరించింది. తనను కలిసినప్పుడు అమెరికా అధ్యక్షుడు బైడెన్, తప్పక ఈ సమస్యల్ని భారత ప్రధానికి ఎత్తి చూపాలి! ప్రశ్నించాలి!!

- బెర్ని సాండర్స్.

దేశంలో అవార్డులు రద్దు చేసి, తగుదునమ్మా అని ఈజిప్టు వారిచ్చిన అవార్డు పుచ్చుకుని రావచ్చా? అలాంటి వారికి ఆ అర్హత ఉంటుందా? ఈ దేశ ప్రజలు ఆలోచించాలి. ఇటీవలి కర్నాటక ఎన్నికల్లో ప్రజాసంఘాలు నిర్వహించినపాత్ర గుర్తుతెచ్చుకుని, మతం అన్నవాణ్ణి మట్టి కరిపించాలి - అనే ధ్యేయంతో - దేశంలో అన్ని రాష్ట్రాల్లో ప్రజా సంఘాలు ఏర్పడాలి! జనచైతన్యానికి సమాయత్తం కావాలి!!

దేశంలో ఇన్ని ఘోరాలు జరుగుతున్నా, అమెరికా అధ్యక్షుడు ఎందుకంత ఘనంగా భారత ప్రధానిని ఆహ్వానించాడూ? అందులో ఉన్న రహస్యమేమిటీ? అంటే ఇరు దేశాల మధ్య ఉన్న లావాదేవీలు ముఖ్య కారణం - అంతకు మించి అక్కడ భారత ప్రధానికి వ్యక్తిగతంగా లభించిన గౌరవమేమీ లేదు.

1. భారతదేశం మంచి కొనుగోలుదారు. ఆయుధాలు డ్రోన్లు అమ్మడంలో అమెరికాది అగ్రస్థానం. కొనుగోలు చేయడంలో ప్రపంచ దేశాల్లో భారత దేశానిది అగ్రస్థానం. మంచి కొనుగోలుదారుణ్ణి ఏ అమ్మకందారుడూ వదులుకోడు కదా?
2. భారత్‌లో జరుగుతున్న అంతర్గత విషయాలను విమర్శిస్తూ - వ్యాపార పరంగా వచ్చే లాభాల్ని చెడగొట్టుకోవడం ఎందుకూ? అది అక్కడి ప్రభుత్వానికి నచ్చదు కదా?
3. అమెరికాలో భారత సంతతి వారు ఎక్కువ. పైగా అక్కడ ముఖ్యభూమిక పోషిస్తున్నవారు కూడా ఎక్కువే. భారత ప్రధాని పట్ల బైడెన్ ప్రభుత్వం గౌరవంగా వ్యవహరించినట్లయితే భారత సంతతికి చెందిన అమెరికా పౌరుల నుండి బైడెన్ ప్రభుత్వానికి మద్దతు బలంగా ఉంటుంది కదా?
4. అమెరికా అధ్యక్షుని నివాస భవనంలో అక్కడి విలేకరులు అడిగిన రెండే రెండు ప్రశ్నలకు భారత ప్రధాని నేరుగా సమాధానం చెప్పకపోయినా కూడా అక్కడి విలేకరులు విరుచుకుపడలేదు. కారణం అధ్యక్ష భవనంలోని ప్రొటోకాల్. అయితే టెలివిజన్‌లలో ప్రత్యక్షంగా చూసిన ప్రపంచ పౌరులంతా భారత ప్రధాని మేధోసంపత్తిని బేరీజు వేసుకునే ఉంటారు.
5. దేశంలో అవార్డులు రద్దు చేసి, తగుదునమ్మా అని ఈజిప్టు వారిచ్చిన అవార్డు పుచ్చుకుని రావచ్చా? అలాంటి వారికి ఆ అర్హత ఉంటుందా? ఈ దేశ ప్రజలు ఆలోచించాలి. ఇటీవలి కర్నాటక ఎన్నికల్లో ప్రజాసంఘాలు నిర్వహించినపాత్ర గుర్తుతెచ్చుకుని, మతం అన్నవాణ్ణి మట్టి కరిపించాలి - అనే ధ్యేయంతో - దేశంలో అన్ని రాష్ట్రాల్లో ప్రజా సంఘాలు ఏర్పడాలి! జనచైతన్యానికి సమాయత్తం కావాలి!!

- వ్యాసకర్త: సుప్రసిద్ధ సాహితీవేత్త, జీవశాస్త్రవేత్త.

సేద్యంపై కేంద్రం సమ్మెట పోటు!

ఎరువుల విధానం, చెరకు ధర విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు సేద్యానికి సమ్మెట పోటుగా తయారయ్యాయి. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రీయ ఎరువుల (బయో ఫెర్టిలైజర్స్) వైపు మళ్లించడమే లక్ష్యంగా కేంద్ర మంత్రివర్గం ఇటీవల జరిగిన సమావేశంలో కొత్త విధానానికి ఆమోదముద్ర వేసింది. రసాయనిక ఎరువుల వాడకానికి బదులు సేంద్రీయ ఎరువులను వాడడం వల్ల శ్రీలంకలో ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పడిపోయి తీవ్ర ఆహార సంక్షోభంలో ఎలా చిక్కుకున్నదీ అందరికీ తెలిసిందే. విఫలమైన ఆ విధానాన్నే మోడీ ప్రభుత్వం దేశంలో అమలు చేయడానికి ఆతత ప్రదర్శించడం ప్రమాదకరం. భూమాతను రసాయనిక కాలుష్యం బారి నుండి కాపాడవచ్చని, పంటల్లో పోషక విలువలు పెరుగుతాయని సర్కారు సెలవిస్తోంది కానీ ఆహార భద్రతకు ఏర్పడే ముప్పును గమనించడం లేదు. పాలకుల అసలు లక్ష్యం ఎరువుల సబ్సిడీని తగ్గించుకోవాలన్నదే! రైతుల కోసం మూడేళ్లలో రూ.3,70,128 కోట్లతో ప్రత్యేక ప్యాకేజీని ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సిసిఇఎ) ఆమోదించిందని మంత్రులు ప్రకటించారు. భారీగా చెప్పిన ఈ మొత్తంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఖర్చు చేసిన మొత్తాన్ని కూడా కలిపి చెప్పారంటే రైతాంగాన్ని, దేశ ప్రజలను సర్కారు ఎంతలా బురిడీ కొట్టిస్తోందో అర్థం చేసుకోవచ్చు.




కేంద్ర ప్రభుత్వం టన్ను చెరకుకు ఫెయిర్ రెమ్యూనరేటివ్ ప్రైస్ (ఎఫ్ఆర్‌పి) కేవలం రూ.3150గా ప్రకటించడం చెరకు రైతుకు మళ్లీ మొండిచెయ్యి చూపడమే. చెరకు పంటకు అవసరమైన అన్ని ఇన్‌పుట్స్ ధరలు పెరిగిన నేపథ్యంలో ఈ ఏడాది టన్నుకు రూ.100 మాత్రమే పెంచడం రైతులను వంచించడమే అవుతుంది. దేశవ్యాప్తంగా ఐదు కోట్ల మంది చెరకు రైతులు, మరింతమంది వ్యవసాయ కార్మికులు, కౌలుదార్లు ఈ నిర్ణయం వల్ల తీవ్రంగా నష్టపోతారు. బేసిక్ రికవరీ రేటు 10.25 శాతంగా నిర్ణయించడమూ దారుణం. సరళీకరణ విధానాలు రాకముందు కనీస రికవరీ 8.5 శాతంగా ఉన్నదాన్ని తొలుత 9.5శాతానికి, 2018-19లో 10శాతానికి, గత ఏడాది 10.25శాతానికీ పెంచారు. కనీస రికవరీని పెంచడం ద్వారా కూడా రైతుకు చెల్లించవలసిన సొమ్ముకు కోత పడుతోంది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పంట ఉత్పత్తికి అయ్యే మొత్తం ఖర్చు (సి2)కు మరో 50శాతం అదనంగా వచ్చే విధంగా మద్దతు ధరల్ని ప్రకటిస్తామని చెప్పిన కేంద్రం చెరకు రైతును నిలువునా మోస గించింది. మరోవైపున చక్కెర పరిశ్రమాధిపతులకు మాత్రం ప్రోత్సాహకాల పేరిట సర్కారు ఖజానాను దోచిపెడుతోంది. ఆధునీకరణకు వడ్డీలేని రుణం మొదలు ఇథనాల్ తయారీ అమ్మకాల్లో భారీ రాయితీ లిస్తోంది. చక్కెర విధానం కూడా దేశ విదేశీ కార్పొరేట్లకు అనుకూలంగానే ఉంటోంది. కాకుల్ని కొట్టి గద్దలకు వేయడమంటే ఇదే కదా !

మోడీ సర్కారు అనుసరిస్తున్న విధానాల మూలంగా ఏడాదికేడాది చెరకు సాగు తగ్గిపోతూ వస్తోంది. చక్కెర ఉత్పత్తి కూడా తగ్గి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. రైతుకు గిట్టుబాటయ్యేలా ధర నిర్ణయించడం తొలి చర్యగా ఉండాలి. అతిగా రసాయనిక ఎరువుల వాడకంవల్ల కలిగే నష్టాలను రైతాంగానికి వివరించి, ఆయా భూముల స్వభావం, పంటల సరళికి అనుగుణంగా ఎరువుల వినియోగం, మరోవైపు భూసారాన్ని కాపాడేందుకు పచ్చిరొట్ట ఎరువులు, పంటల మార్పిడి వంటివాటిని శాస్త్రీయ పద్ధతుల్లో అమలు చేసేలా రైతులను విజ్ఞాన వంతుల్ని చేయాలి. సమగ్రమైన ప్రణాళికాబద్ధమైన వ్యవసాయ విధానం, పంటల సరళి, సస్యరక్షణ, మార్కెటింగ్ వంటివాటిని సన్న చిన్నకారు రైతాంగాన్ని దృష్టిలో ఉంచుకొని రూపొందించాలి. కానీ కేంద్రానికి అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లు, వాణిజ్య పంటల్లో సాగించే కాంట్రాక్టు వ్యవసాయాన్ని లక్ష్యంగా చేసుకొని సేద్య విధానాలు రూపొందించడం నష్టదాయకం. ఒకవైపు ఆత్మనిర్భర్ భారత్ అని గొప్పలు చెబుతూ ఇంకోవైపున వ్యవసాయ రంగాన్ని కునారిల్లజేయడం మోడీ సర్కారుకే చెల్లింది. చారిత్రాత్మక సుదీర్ఘ పోరాటంతో నల్ల వ్యవసాయ చట్టాలను తిప్పికొట్టిన రైతాంగం మోడీ సర్కారు వ్యవసాయ విధానాల్ని గట్టిగా ప్రతిఘటించాలి. మరిన్ని ఐక్య పోరాటాలకు సిద్ధపడాలి.

- ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

మణిపూర్ మంటలు ఆరవెందుకు?

మణిపూర్ 67రోజులుగా మండుతోంది. ఇప్పటికే నూట ఇరవైకి మందికి పైగా చనిపోయినట్టు వార్తలు. నాలుగు రోజుల కిందట కూడా ఈ గొడవల్లో ముగ్గురు మరణించారు. ప్రధాని మౌనం వహించారని ప్రతిపక్షాల, సామాజిక ఉద్యమ కారుల విమర్శ. మణిపూర్ గురించి ప్రధాని రోజూ చర్చిస్తున్నారని కేంద్ర గృహమంత్రి అమిత్ షా, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేంద్ర సింగ్ అన్నారు. జర్మన్ నియంత హిట్లర్ కూడా మౌనమునే. గృహమంత్రి హేన్రిచ్ హిమ్లర్, చైతన్య ప్రచార మంత్రి జోసెఫ్ గోబెల్స్, ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ ఎర్విన్ రోమెల్, శాఖారహిత మంత్రి జర్మన్ వాయుసేన అధిపతి హెర్మన్ గోరింగ్‌లతో మాత్రమే మంతనాలాడేవారు. కశ్మీర్, లక్షద్వీప్ ఘటనలతో మణిపూర్ మంటలకు సారూప్య ముంది. రాజ్యాంగ అధికరణలు 370, 35ఎ కశ్మీర్ ప్రజలకు భూమిపై హక్కులనిచ్చాయి. వీటి రద్దుతో కశ్మీర్ భూములను ఆశ్రిత కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పారు. లక్షద్వీప్‌లో కేంద్ర అడ్మినిస్ట్రేటర్ రాజ్యాంగ పరిమితిని దాటి చట్టాలు చేశారు. ప్రకృతి వనరులను, సుందర సముద్ర తీరాలను, జనులు లేని ద్వీపాలను కార్పొరేట్లకు పంచారు. నేటి మణిపూర్ అల్లర్లకు పాలక వర్గాల ఇలాంటి చర్యలే కారణం.



సంగిరెడ్డి హనుమంతరెడ్డి

2017లో బీజేపీ 21 సీట్లతో మణిపూర్‌లో ఎత్తుగడలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. వైదిక మతవాద అధిక సంఖ్యాక మేతేయిలను, సనమహిలను సంఘ్ సంస్థలు సంఘటితపర్చి గిరిజన కుకిలపై దాడిచేశాయి. కుకిలతో ఆస్తులు, ఆవాసాలు, పొరుగు పంచుకోవద్దని గతేడాది ఎన్నికల్లో బీరేన్‌సింగ్ మేతేయిలకు చెప్పారు. ఈ గుజరాత్ హిందూత్వ నమూనాను మేతేయిలు పాటించారు. క్రైస్తవులుగా మారిన మేతేయిలనూ తరిమేశారు. కుకిలు, నాగాలు మణిపూర్ లోయలో పిల్లలను చదివించుకుంటారు. చిన్న పనులతో అద్దెఇళ్ళలో బతుకుతారు. మేతేయిల చర్యలతో పిల్లల చదువు, పెద్దల బతుకుదెరువు ఆగమయ్యాయి. డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని ఎన్నుకుంటే, శాంతిభద్రతలు, జీవన ప్రమాణాలు పెంచుతామని ప్రధాని ప్రచారం చేశారు. 36వేర్పాటువాద సంస్థల్లో ప్రభుత్వంలో భాగస్వాములైన మేతేయిల తీవ్రవాద సంస్థల నిర్వహణ ఆంక్షలను 2022 ఏప్రిల్‌లో ఎత్తేశారు. అవి విజృంభించాయి. మేతేయిలకు షెడ్యూల్డ్ ట్రైబ్ హోదా ఇస్తామని ప్రధాని వాగ్దానం చేశారు. సామాజిక, ఆర్థిక వెనుకబాటుతో రాజకీయ ప్రాతినిధ్యం సాధించలేని మారుమూల ప్రాంతాల గిరిజనులకు రాజ్యాంగం షెడ్యూల్డ్ ట్రైబ్ హోదాను ఇచ్చింది. ఈ అర్హతలేని మేతేయిలకు ఈ హోదా ఎలా ఇస్తారు? ఆ హోదా కోసం మేతేయిలు ఉద్యమించారు. మేతేయి తీవ్రవాద సంస్థలు, సంఘ్ వత్తాసు పలికాయి. దీనికి గిరిజనులు నిరసన తెలిపారు. దీన్ని అడ్డుకునేందుకు మేతేయిలు హింసకు పాల్పడ్డారు.

రాష్ట్రంలో మయన్మార్ వలసదార్లు చొరబడ్డారని సంఘ్ ప్రచారం. మణిపూర్‌లో విదేశీయుల ప్రవేశానికి నియంత్రిత ప్రాంత అనుమతి కావాలి. ఇది 10రోజులకే ఇస్తారు. అక్రమ వలసదారులు రాలేరు. మయన్మార్ చిన్ తెగ వలసదార్లు, అధికారుల నిర్లిప్తతతో మణిపూర్‌లో చొరబడ్డారు. మయన్మార్ రోహింగ్యా ముస్లింలను అడ్డుకున్న కేంద్రం వీరిని ఆపలేదు. 2013లో బీజేపీ ప్రభుత్వాలు గుజరాత్, రాజస్థాన్, హరియాణాలకు వైదిక మతస్తులను రానిచ్చాయి. వారికి పౌరసత్వం, ఓటు హక్కు ఇచ్చాయి. సాధారణ ఎన్నికల్లో సీట్లు పొందారు. ఇదే ప్రయోజనాన్ని ఆశించి కేంద్ర రాష్ట్ర పాలకులే మణిపూర్‌లోకి బర్మీయులను రానిచ్చారని అనుమానం. కుకిలు నివసించే మణిపూర్ పర్వత ప్రాంతాల్లో బొగ్గు నిలువలున్నాయి. ఇటీవల పెట్రోలియం నిక్షేపాలు బయటపడ్డాయి. వాటిని తమ కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టాలని బీజేపీ పాలకుల పన్నాగం. రక్షిత, వన్యప్రాణ అభయారణ్య అడవుల సాకుతో కుకిల భూములను ఆక్రమించారు. వారిని అక్కడి నుండి తరిమేశారు. కుకిలలో మాదకద్రవ్యాల అలవాటు, ఎయిడ్స్ వ్యాధి ఎక్కువ. యువత నిర్వీర్యమైంది. కుకిలు నల్లమందు పండిస్తున్నారని నేరాలు మోపారు. నల్లమందు తోటలను ధ్వంసం చేశారు. నల్లమందు పండించడం నేరం కాదు. మత్తు పదార్థాల, మాదక ద్రవ్యాల తయారీ నేరం. మేతేయి వాణిజ్యవేత్తలే ఈ పని



జాతీయ, అంతర్జాతీయ సంస్థలు, ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సంస్థ, 550మంది పౌరసమాజ ప్రతినిధులు, కేంద్ర పాలకులు జోక్యం చేసుకోవాలని, హత్యలను, హింసను, దమనకాండను ఆపాలని ఉత్తరాలు రాశారు. అయినా ప్రధాని, రాష్ట్రపతి పట్టించుకోలేదు. సుత్తి చేతిలో ఉన్నవాడికి ప్రపంచమంతా మేకే. బీజేపీ పాలకుల వద్ద మతోన్మాద, అధికార, ధనబల, ప్రభుత్వ విభాగాల సుత్తులు ఉన్నాయి. సామాన్య ప్రజానీకం, గిరిజనులు, ముస్లింలు, క్రైస్తవులు వారికి మేకుల్లాగా కనిపిస్తున్నారు. అగ్ని ప్రమాదాన్ని ఆర్పచ్చు. రక్షకులే కాల్చితే ఆర్పేదెవరు?

చేస్తారు. పాలకవర్గ మేతేయిల డ్రగ్ సిండికేట్‌లు కుకిల నుండి నల్లమందు పంటను నామమాత్రపు ధరకు కొంటారు. పంటతో సహా నల్లమందు వ్యాపారాన్ని సొంతం చేసుకోవాలని డ్రగ్ సిండికేట్‌ల పథకం. ఇటీవల పోలీసులు నల్లమందు ముఠాలను అరెస్టు చేశారు. వారిలో ముఖ్యమంత్రి బంధువులున్నారు. ఆర్థిక అసమానతలు, పేదరికం, నిరుద్యోగం, జాతుల వైషమ్యాలు కుకిలను నల్లమందు పంటవైపునకు, గిరిజన స్త్రీలను వ్యభిచారం వైపునకు నెట్టాయి.

మణిపూర్‌లో క్రైస్తవ జనాభా పెరిగిందని, వారు మేతేయిలను దాటిపోతారని సంఘ్ ప్రచారం. దేశంలో ముస్లింలు పెరిగి హిందువులను అపాయంలో ముంచుతారన్న ప్రచారం లాంటిది. 1961-2011 మధ్య 50ఏండ్లలో క్రైస్తవులు 5లక్షలు పెరిగారు. వైదికమతస్తులూ పెరిగారు. కాలక్రమంలో పెరిగిన జనాభా, ఓట్ల కోసం పాలకులు అనుమతించిన వలసలు, వైదికమత వివక్షను భరించలేక క్రైస్తవం పుచ్చుకున్నవారు ఈ పెరుగుదలకు కారణం. శాతాలతో మోసం చేస్తున్నారు. రూపాయికి రూపాయి కలిపితే 100శాతం పెరుగుదల. 1,000కి వంద కలిపితే పెరిగేది 10శాతం. 100 కంటే రూపాయి తక్కువ. క్రైస్తవమత పెరుగుదలను అరికట్టడానికి జాతీయ పౌరసత్వ, జాతీయ జనాభా జాబితాలను తయారుచేయమని, 1951 జనాభా ప్రకారం పౌరసత్వాన్ని సవరించమని సంఘ్ గొడవచేసింది. 1961 జనాభా ప్రకారం పౌరసత్వాన్ని సవరిస్తే 80శాతం కుకిలు పౌరసత్వం కోల్పోతారు. 1951 ఆధారంగా సవరిస్తే 95శాతం కుకిలు, నాగాలు పౌరసత్వం కోల్పోయి రాష్ట్రాన్ని వదలాలి. ఈ అల్లర్లలో ఆరువేలు ఆయుధాలు భాండాగారాల నుండి చోరీ అయ్యాయి. ఒక్కటీ పట్టుబడలేదు. వెయ్యి ఆయుధాలే పోయాయని, 200 రికవరీ చేశామని ముఖ్యమంత్రి చెప్పారు. అల్లర్లు జరిగిన చురాచంద్‌పుర్ ప్రాంతంలోనే కాక రాష్ట్రమంతా చోరీలు జరిగాయి. చిన్న కారణాలకే సామాన్యులను చంపే పోలీసులు వీరిని ఎందుకు కాల్చలేదు? అన్ని స్టేషన్లలో భద్రతారాహిత్యం, నిర్లిప్తత ఎలా వచ్చాయి? కేంద్ర, సైనిక, ప్రత్యేక దళాల భాండాగారాల జోలికి పోకుండా రాష్ట్ర రక్షణదళాల భాండాగారాల నుంచే చోరీ జరిగింది. పాలకుల, అధికారుల మద్దతు లేనిదే ఇలా జరుగుతుందా? దోపిడీ ఆయుధాలు సంఘ్ సంస్థలకు చేరాయని అనుమానం.

రాష్ట్రం కాలుతున్నప్పటి నుండి మణిపూర్ పాలక వర్గాలు 45 ట్వీట్లు చేశాయి. వాటిలో 13 మాత్రమే మణిపూర్‌కు సంబంధించినవి. మిగిలినవి కేంద్ర పాలకుల ట్వీట్ల రిట్వీట్లే. రాహుల్ గాంధీని ఎగతాళిచేసేవి, ఇందిర ఎమర్జెన్సీ, 1984 సిక్కుల ఊచకోత, 1985 షా బానో కేసు లింగవివక్షతల గురించిన విమర్శలే. రోమ్ కాలుతుంటే ఫిడేల్ వాయిస్తూ నీరో చక్రవర్తి వినోదించారు. నేటి ఇండియాలో సామంతులూ నీరోలే. చనిపోయినవారిలో 98శాతం, పారిపోయినవారిలో 70శాతం కుకిలు. 120మంది చనిపోగా, 500మంది గాయపడ్డారు. 20వేల ఇళ్ళు కూలాయి. 6,500 మంది పారి పోయారు. కుకిల ఆస్తులు, వాహనాలే బూడిదయ్యాయి. కుకిలను తీవ్రవాదులుగా చిత్రించి పాలకవర్గ అధికారులే చంపారు. 200చర్చిలు, 17గుళ్ళు, 124గిరిజన గ్రామాలు, 1700 కుకిల ఇండ్లు నేలమట్టమయ్యాయి. వీరు తిరిగి రావడానికి సైన్యం సహాయం కోరుతున్నారు. గిరిజనులు ప్రత్యేక రాష్ట్రం కావాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ అవకాశాలను అందిపుచ్చుకొని మయన్మార్ సైనిక ఝుంతా మణిపూర్‌లో చొరబడగలదు.

రెండు నెలలుగా ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహిళలు, క్రీడాకారులు, కళాకారులు, మేధావులు నిరసన ప్రదర్శనలు చేస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ సంస్థలు, ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సంస్థ, 550మంది పౌరసమాజ ప్రతినిధులు, కేంద్ర పాలకులు జోక్యం చేసుకోవాలని, హత్యలను, హింసను, దమనకాండను ఆపాలని ఉత్తరాలు రాశారు. అయినా ప్రధాని, రాష్ట్రపతి పట్టించుకోలేదు. సుత్తి చేతిలో ఉన్నవాడికి ప్రపంచమంతా మేకే. బీజేపీ పాలకుల వద్ద మతోన్మాద, అధికార, ధనబల, ప్రభుత్వ విభాగాల సుత్తులు ఉన్నాయి. సామాన్య ప్రజానీకం, గిరిజనులు, ముస్లింలు, క్రైస్తవులు వారికి మేకుల్లాగా కనిపిస్తున్నారు. అగ్ని ప్రమాదాన్ని ఆర్పచ్చు. రక్షకులే కాల్చితే ఆర్పేదెవరు?

సెల్: 9490204545

భూతగాదాలపై గొడ్డలితో దాడి.. శ్రీరాములపేటలో ఘటన

నవతెలంగాణ - వీణవంక : భూ తగాదాలపై ఒకరిపై ఒకరు గొడ్డలితో దాడికి పాల్పడిన ఘటన మండలంలోని శ్రీరాములపేట గ్రామంలో గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మండలంలోని శ్రీరాములపేటకు చెందిన చుక్కల బుచ్చయ్య, అదే గ్రామానికి చెందిన చుక్కల శ్రీనివాస్‌కు భూ తగాదాలు కొనసాగుతున్నాయి. ఈ విషయంపై పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయగా పంచాయితీలు పలుమార్లు జరిగాయి. అయితే భూ వివాదం ముగియకపోగా బుచ్చయ్యపై శ్రీనివాస్ కక్ష పెంచుకుని గొడ్డలితో దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో బుచ్చయ్య తలకు, భుజంపై తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు, బంధువులు బాధితుడిని చికిత్స నిమిత్తం జమ్మికుంట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ విషయంపై ఎస్సై శేఖర్ ను వివరణ కోరగా బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు.


గాయపడిన బుచ్చయ్య

ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై విచారణ చేపట్టాలి..
నియోజకవర్గ ఇన్‌చార్జిగా తొలగించాలి
బీసీలకు స్థానం లేకుండా చేస్తున్నారు
మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి లేఖ

నవతెలంగాణ - జమ్మికుంట

ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిపై వస్తున్న వార్తలపై సీఎం కేసీఆర్ సమగ్ర విచారణ జరపాలని, నియోజకవర్గంలో బీసీలకు స్థానం లేకుండా చేస్తున్న ఆయన్ని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బాధ్యతల నుంచి తొలగించాలని జమ్మికుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తుమ్మేటి సమ్మిరెడ్డి అన్నారు.


సీఎం కేసీఆర్‌కు రాసిన లేఖను చూపుతున్న సమ్మిరెడ్డి

గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. హుజురాబాద్ నియోజకవర్గానికి సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధచూపి ఎంతో అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈ నియోజకవర్గానికి సీఎం కేసీఆర్ గొప్ప పదవులు ఇచ్చి, ఆశీర్వదించిన కూడా ఆశించిన స్థాయిలో పార్టీ పరిస్థితిలేదని అన్నారు. కేసీఆర్‌కు ఇక్కడి నాయకులు తప్పుడు సంకేతాలు, తప్పుడు నివేదికలు ఇస్తున్నారని ఆరోపించారు. మొదటి నుండి కష్టపడుతూ వచ్చిన వారిని పట్టించుకునే నాయకులు లేరని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఇన్‌చార్జి తనకు, అవినీతీ అక్రమాలకు అనుకూలంగా ఉన్న వారిని అందలం ఎక్కిస్తున్నారని విమర్శించారు. 2వేల కోట్లతో 20వేల దళిత కుటుంబాలకు దళిత బంధు పైలట్ ప్రాజెక్టు పెట్టినా ఆరుగురికి రాష్ట్ర స్థాయి పదవులు ఇచ్చినా, పార్టీ ప్రజలతో మమేకం కాలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి వాతావరణాన్ని అధిష్టానానికి చేరకుండా ఇక్కడ డివిజన్ అధికారులను మార్చి తనకు అనుకూలంగా పెట్టుకుని రిపోర్టు కౌశిక్ రెడ్డి పంపిస్తున్నాడని ఆరోపించారు. వాస్తవ పరిస్థితులు చెప్పకుండా దాచిపెడుతున్నారని, ప్రజలు, నాయకులు పార్టీపై అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో వర్గాలు ఏర్పడి, ఎవరి దారి వారు చూసుకునే పనిలో నిమగ్నమై ఉన్నారన్నారు. వీటికి సంబంధించి తప్పుడు నివేదికలు వెళ్తున్నాయని అన్నారు. బీఆర్ఎస్ క్యాడర్ పార్టీని విడిచి వేరే పార్టీకి వెళ్లే అవకాశం ఉందని వాపోయారు. ప్రస్తుతం ఇన్‌చార్జిగా ఉన్న ప్రభుత్వ విప్ కౌశిక్‌రెడ్డిపై సమగ్ర నివేదిక తెప్పించుకొని, విచారణ జరిపి అతని స్థానంలో వేరే ఎవరినైనా నియమించాలని సీఎం కేసీఆర్ కు లేఖ రాసి పంపిస్తున్నట్లు సమ్మిరెడ్డి తెలిపారు.

ఓపెన్ డ్రింకింగ్‌పై నిషేధాజ్ఞలు కొనసాగింపు
పోలీస్ కమిషనర్ సుబ్బరాయుడు

నవతెలంగాణ - కరీంనగర్ క్రైం : కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించినట్టు కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు తెలిపారు. అలాగే డీజే సౌండ్ వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను ఈ నెల 31 వరకు పొడగించినట్టు తెలిపారు. నిషేధాజ్ఞలు ఉల్లఘించే వారిపై ఐపీసీ 188, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలి నిబంధనలనుసరించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

డ్రైంక్అండ్‌డ్రైవ్‌లో పట్టుబడిన వారికి కౌన్సిలింగ్

నవతెలంగాణ - కరీంనగర్ క్రైం : కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో డ్రంక్అండ్‌డ్రైవ్ కేసులో దొరికిన 115 మంది వ్యక్తులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ట్రాఫిక్ ఏసీపీ విజయ కుమార్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పర్శ రమేష్ కౌన్సిలింగ్ ఇచ్చారు. మద్యం తాగి వాహనం నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, దాని వల్ల కుటుంబ సభ్యులు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. మద్యం తాగి వాహనం నడిపితే కోర్టు ఆదేశాల మేరకు వారి డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేస్తామని, జైలు శిక్ష అనుభవించవలసి ఉంటుందని హెచ్చరించారు. ఈ సంవత్సరం ఇప్పటి వరకు 10 మంది వ్యక్తులకు జైలు శిక్ష పడిందని తెలిపారు. ఒకవేళ త్రాగి ఉంటే డ్రైవింగ్ చేసుకుంటూ వెళ్లకుండా ఆటోలలో వెళ్లాలని, దాని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదని సూచించారు.


మాట్లాడుతున్న ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

కరెంట్ షాక్‌తో వృద్ధుడు మృతి

నవతెలంగాణ - శంకరపట్నం

కరెంట్‌షాక్‌తో ఓ వృద్ధుడు మృతిచెందిన ఘటన శంకరపట్నం మండలం కరీంపేట గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంపేట్ గ్రామానికి చెందిన గడ్డం ఓదెలు (72) గురువారం తన వ్యవసాయ పొలం వద్ద బావి వద్ద మోటర్ పెట్టే సమయంలో కరెంట్‌షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య గడ్డం లచ్చమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ దేశ్ చంద్రశేఖర్ తెలిపారు.



కోల అన్నారెడ్డి కుమారుడికి మంత్రి, మేయర్ నివాళి

నవతెలంగాణ-కరీంనగర్

కరీంనగర్ శ్రీపురం కాలనీకి చెందిన ప్రముఖ ఇంజనీర్, అలయన్స్ క్లబ్ బాధ్యుడు, రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గ సభ్యుడు, రేకుర్తి కంటి ఆస్పత్రి నిర్వహణ కమిటీ బాధ్యుడు, లయన్స్‌క్లబ్ బాధ్యులు ఇంజనీర్ కోల అన్నారెడ్డి కుమారుడు ఆదిత్యరెడ్డి గత సంవత్సరం కర్ణాటక రాష్ట్రంలోని ఉడిపి జిల్లా కంబడకోనే జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఆయన సంవత్సరీకాన్ని గురువారం పెద్దపల్లి బైపాస్ రోడ్డులోని శివశాంతి శిల్పకళా గార్డెన్స్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, గంగుల కమలాకర్ సతీమణి, మాజీ ఎమ్మెల్సీ టి.సంతోష్‌కుమార్, బిరుదు రాజమల్లు, కొండూరి సత్యనారాయణగౌడ్, వుచ్చిడి మోహన్‌రెడ్డి, అర్బన్ బ్యాంక్ చైర్మెన్ కర్ర రాజశేఖర్‌రెడ్డిలు పాల్గొని ఆదిత్య చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళు లర్పించారు. అలాగే మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, ఎంపీ బండి సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ టీ.జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సాన మారుతి తదితరులు కోల అన్నారెడ్డికి సంతాపం తెలిపారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మీనర్సింహారావు, టీపీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్‌కుమార్, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్, నాయకులు జోగినపల్లి రవీందర్ రావు, బొమ్మ శ్రీరాం చక్రవర్తి, కరీంనగర్ డెయిరీ చైర్మెన్ చల్మెడ రాజేశ్వర్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్, కార్పొరేటర్లు కోల మాలతి ప్రశాంత్, వంగల శ్రీదేవి పవన్‌కుమార్, గుగ్గిళ్ల జయశ్రీ, ఏసీపీ తుల శ్రీనివాస్ రావు, సీఐ దామోదర్ రావు, నాయకులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులున్నారు.



పిడుగుపాటుకు ఇల్లు ధ్వంసం

నవతెలంగాణ - హుజూరాబాద్ : హుజురాబాద్ పట్టణంలోని గ్యాస్ గోదాం ఏరియాలో గురువారం రాత్రి గడ్డం సరస్వతి అనే మహిళ ఇంటిపై పిడుగు పడి ధ్వంసం అయింది. ఇంటిలోని టీవీ, ఫ్రిడ్జ్, ఇన్వర్టర్, ఇతర సామగ్రిలు కాలిపోగా.. పై అంతస్తులోని గోడలకు పగుళ్లు ఏర్పడ్డాయి. పిడుగుపడ్డ ప్రాంతం నుండి కింది వరకు కూడా పగుళ్లే చూపాయి. పట్టణంలోని పలు వీధుల్లో ఇండ్లలోని టీవీలు. ఫ్రిడ్జిలు కాలిపోయినట్లు పలువురు తెలిపారు. పిడుగు పడ్డ ఇంటిని కౌన్సిలర్ కల్లపెల్లి రమాదేవి, మున్సిపల్ అధికారులు కిషన్‌రావు, అనిల్, సిబ్బంది శ్రీధర్, పోలీసులు పరిశీలించారు.

పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె ప్రారంభం


సైదాపూర్ : సమ్మె దీక్షలో కార్మికులు నాయకులు


వీణవంక : ఎంపీడీవో కార్యాలయం వద్ద సమ్మె దీక్షలో కార్మికులు, నాయకులు

నవతెలంగాణ - సైదాపూర్

తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గురువారం నిరవధిక సమ్మె ప్రారంభించారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట సమ్మె శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ గ్రామపంచాయతీ ఉద్యోగ సంఘాల వర్కర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని, సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని, పిఆర్‌సిలో నిర్ణయించిన మినిమమ్ బేసికు రూ.19వేలు వేతనంగా చెల్లించాలని కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించాలని, జీవో నెం.51ని సవరించి మల్టీ పర్పస్ సర్వర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఎంపీడబ్ల్యూ ఉపాధ్యక్షుడు జంగ చంద్రయ్య, మండల అధ్యక్షుడు మొలుగురి ప్రేమ్‌కుమార్, కార్మికులు తంగళ్ళ రాజమౌళి, స్వరూప, ఎల్లయ్య, కుమారస్వామి, సదానందం, దాసరి రాజు, సంపత్, తిరుపతి, రాజేష్, కుమారస్వామి, మోలుగురు సదయ్య కాశపాక శ్రీను, తిప్పారపు శ్రీను పాల్గొన్నారు.

నవతెలంగాణ - వీణవంక

తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు డిమాండ్ చేశారు. తమకు కనీస వేతనాలు రూ.19వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆ సంఘం జిల్లా కన్వీనర్ కండె సదయ్య, జిల్లా కమిటీ మెంబర్ కిషన్ రావు ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట గురువారం సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీపీ కార్మికుల సమస్యలైన జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలని అన్నారు. కార్యక్రమంలో మహంకాళి కొమురయ్య, మిట్టపల్లి సదానందం, దాసారపు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - శంకరపట్నం

తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగకార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాచర్ల మల్లేశం ఆధ్వర్యంలో శంకరపట్నం మండల కేంద్రంలో గురువారం అంబేద్కర్ విగ్రహం ముందు గ్రామపంచాయతీల కార్మికులు మొదటి రోజు నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా రాచర్ల మల్లేశం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,700 గ్రామ పంచాయతీలలో 50వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని. సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలని, సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమం అన్ని గ్రామాల కార్మికులు పాల్గొన్నారు.


శంకరపట్నం : సమ్మె చేస్తున్న కార్మికులు

వీణవంక ఎస్సైగా ఎండి.ఆసీఫ్

సవాల్‌గా మారనున్న సివిల్ సమస్యలు

నవతెలంగాణ-వీణవంక

వీణవంక ఎస్సైగా ఎండీ ఆసీఫ్ నియమిస్తూ కరీంనగర్ సీపీ సుబ్బారాయుడు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్సై శేఖర్‌ను కరీంనగర్ వీఆర్‌కు బదిలీ చేశారు. ఎండీ ఆసీఫ్ హుజురాబాద్ టౌన్ ఎస్సైగా పనిచేస్తున్నారు. త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో పులువురు ఎస్సైలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీణవంకకు వస్తున్న ఎస్సై ఆరీఫ్‌కు సివిల్ సమస్యలు సవాల్‌గా మారనున్నాయి. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్సై శేఖర్ సివిల్ కేసుల్లో జోక్యం చేసుకుని బాధితులకే అన్యాయం చేసిన సంఘటనలు ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. అంతే కాకుండా పలువురు మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదులు సైతం చేసిన సంఘటనలు ఉన్నాయి. బొంతుపల్లి, హిమ్మత్‌నగర్, కనపర్తి, రెడ్డిపల్లితో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బాధితులు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వస్తే నిందితులతో చేతులు కలిపి బాధితులపైనే కేసులు నమోదు చేసిన సంఘటనలు ఉన్నట్లు బాధితులు వాపోతున్నారు. ఈ ఘటనలపై పోలీసు ఉన్నతాధికారులైన సీపీ, డీజీపీలకు సైతం పలువురు బాధితులు ఫిర్యాదు చేసిన ఘటనలూ ఉన్నాయి. అంతేకాకుండా ఇసుక అక్రమ రవాణా, గంజాయి, పేకాట, రేషన్ బియ్యం అక్రమ సరఫరాను ప్రోత్సహించి అక్రమ సంపాదన సంపాదించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ సంపాదనతో కరీంనగర్ జిల్లా కేంద్రంలో రెండుచోట్ల విలువైన ఇంటిస్థలాలు కొనుగోలు చేసి ఇల్లు నిర్మాణం చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. అంతేకాకుండా ఎస్సై శేఖర్ ఆగడాలపై ఉన్నతాధికారులకు మరిన్ని ఫిర్యాదులు వెళ్లే అవకాశాలు ఉన్నట్లు గుసగుసలు వినపడుతున్నాయి. ఈ క్రమంలో వీణవంకకు బదిలీపై వస్తున్న ఎస్సైకి ఈ సమస్యలు సవాల్‌గా మారనున్నాయి. ఈ సమస్యలపై దృష్టి సారించి స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేయాలని పలువురు కోరుకుంటున్నారు.


డీజీపీకి ఫిర్యాదు చేసిన బొంతుపల్లి బాధితులు

ముస్తాబాద్ పోస్టింగ్ కోసం ప్రయత్నం..

అధికారుల ట్రాన్స్‌ఫర్ తప్పదనే సంకేతాలు ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఇవ్వడంతో మంచి పోస్టింగ్ కావాలని ఎస్సై శేఖర్ ప్రయత్నాలు సైతం రెండు నెలల నుండే మొదలు పెట్టినట్లు మండలంలో ఆరోపణలు వెల్లువెత్తాయి. ఎలాగైనా సిరిసిల్ల జిల్లాలో ముస్తాబాద్‌కు బదిలీపై వెళ్లాలని తీవ్ర ప్రయత్నాలు చేసినట్లు మండలంలో బహిరంగ చర్చకు దారి తీసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. అందులో భాగంగా ప్రస్తుతం వీఆర్ కు బదిలీ అయినా కూడా తర్వాత ముస్తాబాద్‌కే బదిలీ తప్పదనే చర్చ కొనసాగుతోంది.

శ్రీవేణుగోపాలస్వామి ఆలయానికి రూ.10లక్షలు మంజూరు

నవతెలంగాణ - రామడుగు

మండలంలో గుండి గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయానికి 10లక్షల రూపాయల అభివృద్ధి నిధులు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మంజూరు చేసారు. ఈ సందర్భంగా బూరుగుపల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో సర్పంచు గుండి మానసప్రవీణ్, ఎంపీటీసీ మద్ది శ్యాం, ఉప సర్పంచ్ మేడి శ్రీనివాస్, గ్రామస్తులు, నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

మండల క్రీడాపోటీల్లో విన్నర్స్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ


నవతెలంగాణ - రామడుగు

మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి క్రీడాపోటీలో విన్నర్స్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. విద్యార్థు లు వేముల మాన్విత, బత్తిని సిద్ధార్థ, అనుపురం అక్షిత్, బూత్కూరి మనువర్షన్, పంజాల నవ్యశ్రీని కరస్పాండెంట్ పంజాల జగన్ మోహన్‌గౌడ్ అభినందించారు. జిల్లాస్థాయి క్రీడాపోటీల్లో ఇలాగే ప్రతిభచూపాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు గజ్జెల నరసయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ జగన్‌గౌడ్

విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ - గన్నేరువరం : లయన్స్ క్లబ్ సభ్యులు జీల ఎల్లయ్య, తెల్ల రవీందర్ జన్మదిన వేడుకలను క్లబ్ సభ్యులు కేకు కోసి ఘనంగా నిర్వహించారు. మాజీ అధ్యక్షుడు పుట్టిన రోజున చాకలివానిపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఎలక్ట్రికల్ వైరింగ్ వేయించారు. తెల్ల రవీందర్ జన్మదినం పురస్కరించుకొని గన్నేరువరం, జంగపల్లి ప్రభుత్వ పాఠశాలలో త్రిబుల్ ఐటీ బాసరలో సీటు సాధించిన విద్యార్థులు వేముల సుష్మిత, వేముల సుప్రియ, వంగ రమను సన్మానించి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు కాంతాల కొండారెడ్డి, జోన్ చైర్మన్ బొడ్డు సునీల్, పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం శరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నేత మహేందర్‌రెడ్డి మృతి

నవతెలంగాణ - హుజరాబాద్ : హుజురాబాద్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు నందగిరి మహేందర్‌రెడ్డి(40) గురువారం గుండెపోటుతో మృతిచెందాడు. మహేందర్‌రెడ్డి ఇంట్లో బాత్రూంకి వెళ్లగా అక్కడే పడిపోయాడు. వెంటనే అతడిని చుట్టుపక్కల వారు 108లో హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకొని రాగా గుండెపోటుతో మృతిచెందినట్టు వైద్యులు తెలిపారు. ఆయనకు భార్య, ఒక కుమారుడు ఉన్నారు. ఆయన మృతిపట్ల ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి సంతాపం తెలిపారు.

ఉన్నత పాఠశాలలో డీఈఓ తనిఖీ



నవతెలంగాణ - శంకరపట్నం : శంకరపట్నం మండలం మొలంగూర్ ఉన్నత పాఠశాలను గురువారం కరీంనగర్ డీఈఓ జనార్ధన్‌రావు తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల బయోమెట్రిక్ హాజరును పరిశీలించి సూచనలు చేశారు. అనంతరం విద్యార్థుల రోజువారి రిజిష్టర్లు పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలని నిర్వాహకులకు సూచించారు.

'జెడ్‌పి చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం సరికాదు'

నవతెలంగాణ-తిమ్మాపూర్ : కరీంనగర్ జెడ్‌పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయపై అవిశ్వాస తీర్మానం పెట్టడం సరైంది కాదని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి ఈటల రాజేందర్‌కు కనుమల్ల విజయ రాజకీయంగా దగ్గరగా ఉండడం వల్లనే బిఆర్ఎస్ జెడ్‌పిటీసీలు అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. ఒకవేళ అవిశ్వాస తీర్మానం పెడితే రాష్ట్ర వ్యాప్తంగా మాలలు ఐక్యంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు.

ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి
వైద్యుల నిర్లక్ష్యమే కారణమని బంధువుల నిరసన

నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట పట్టణంలోని సురక్ష ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తి మృతిచెందాడు. కాగా వైద్యుల నిర్లక్ష్యం వల్లే మరణించాడని మృతుడి బంధువులు నిరసన తెలిపారు. మృతుడి కుమారుడు కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. సైదాపూర్ మండలం గొడిశాల గ్రామానికి చెందిన మిడిదొడ్డి ఐక్కయ్య (55) అనే వ్యక్తికి ఆయాసం బాగా రావడంతో బుధవారం రాత్రి హుజురాబాద్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ ప్రాథమిక చికిత్స చేస్తుండగా డ్యూటీలో ఉన్న వైద్యుడు వేరే ఆస్పత్రికి తీసుకెళ్లాలని చెప్పడంతో అర్ధరాత్రి 12గంటలకు జమ్మికుంట పట్టణంలోని సురక్ష ఆస్పత్రికి తీసుకువచ్చినట్లు తెలిపారు. గురువారం తెల్లవారుజామున మృతిచెందాడు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని బంధువులు ఆస్పత్రి ఎదుట నిరసన తెలిపారు.

మండల సూపరెండెంట్ వైఖరికి నిరసనగా జీపీ కార్మికుల ధర్నా


ధర్నా చేస్తున్న జిపి కార్మికులు

నవతెలంగాణ - జమ్మికుంట

ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు గురువారం సమ్మె శిబిరాన్ని వేసుకొని సమ్మె చేస్తామని సూపరెండెంట్‌ను కోరారు. కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తూ సెలవులో ఉన్న ఎంపీడీవోతో మాట్లాడుకోమని, ఈ పరిధిలో టెంటు వేయొద్దని, గ్రామాల్లో సమ్మె చేసుకోమని అనుచిత వ్యాఖ్యలు చేశారని కార్మికులు సూపరెండెంట్ వైఖరికి నిరసనగా ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల కరీంనగర్ జిల్లా జేఏసీ చైర్మన్ కొప్పుల శంకర్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల వేతనాల పెంపు, పర్మినెంట్ కోసం ఈ నెల 6 నుండి రాష్ట్రవ్యాప్త సమ్మె చేస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో 10 మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్మికులు సంపూర్ణంగా సమ్మె చేశారని తెలిపారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు చేశారు. కార్మికులు అనేక సంవత్సరాల తరబడి పోరాడుతున్నా న్యాయం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమ్మె డిమాండ్స్ పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణా పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు పేరుగు అశోక్, ప్రధాన కార్యదర్శి రవీంద్రరావు, నాయకులు పుల్లూరి సారయ్య, మేకమల్ల రాము, గిరవేనా రవి, భద్రయ్య, నారాయణ, భారతి, తదితరులు పాల్గొన్నారు.

ధరణితో రైతులకు దీమా : సుడా చైర్మెన్ జివి.రామకృష్ణారావు



నవతెలంగాణ - మానకొండూర్ : ధరణి పోర్టల్ లక్షలాది మంది రైతులకు ఆధారమైందని, ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపించి కుటుంబాల్లో ఇబ్బందులను తొలగించి రైతులకు దీమా కలిగించిందని బీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మెన్ జివి.రామకృష్ణారావు అన్నారు. మండలంలోని నిజాయితీగూడెం, పెద్దూరుపల్లి గ్రామాలలో గురువారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమన్వయ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. అవగాహన లేకుండా భూసమస్యలకు పరిష్కారం చూపిన ధరణిని కాంగ్రెస్, బీజేపీ నాయకులు రద్దు చేస్తామని మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. సమావేశంలో జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, ఎంపిటిసి గడ్డి రేణుకగణేష్, సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఆడప శ్రీనివాస్, గుర్రం కిరణ్ గౌడ్, గౌస్ పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రం పరిశీలన

పెద్దూరుపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని సుడా చైర్మెన్ జివి.రామకృష్ణారావు పరిశీలించారు. పిల్లలపై ప్రత్యేక దృష్టిసారించి అన్ని రకాల సేవలు అందించాలని అధికారులకు సూచించారు.

మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళి

నవతెలంగాణ - మానకొండూర్

మండలకేంద్రంలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్, బిజెపి నియోజకవర్గ ఇన్‌చార్జి గడ్డం నాగరాజు వేర్వేరుగా హాజరై పూల మాలలు వేసి నివాళు లర్పించారు. జడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, ఎంపిటిసి ఉండింటి సులోచనశ్యామ్సన్, ఉపసర్పంచ్ నెల్లి మురళి, బాబు జగజ్జీవన్ రామ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రొడ్డ అంజి, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మోదుంపెల్లి బాబు, వార్డు సభ్యుడు బిల్లవేణి రమేష్, ఎంపిడివో దివ్యదర్శన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - ఇల్లందకుంట

మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించి నివాళ్లర్పించారు. సీనియర్ నాయకుడు ఇంగిలే రామారావు, జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్, గోడిశాల పరమేష్, పైడిపల్లి దేవేందర్, గడపురం మహేష్, సింగిరెడ్డి గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


ఇల్లందకుంట : నివాళ్లర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ - హుజూరాబాద్

పట్టణంలో భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రాం వర్ధంతని నిర్వహించి ఘనంగా నివాళ్లర్పించారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, కౌన్సిలర్లు, కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

జీపీ కార్యాలయ భవన నిర్మాణ పనులు పరిశీలన

నవతెలంగాణ - శంకరపట్నం

శంకరపట్నం మండలం మక్తా, గొల్లపల్లి, రాజాపూర్, కల్వల గ్రామాల పంచాయతీ భవనాల నిర్మాణ పనులను గురువారం జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య పరిశీలించారు. నాణ్యతతో పనులు చేస్తూ వెంటనే నిర్మాణం పూర్తిచేయాలని సూచించారు. ఆయనవెంట తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎండి.బసిరుద్దీన్, ఏఈ పీఆర్, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.



నాయకత్వ లక్షణాలు చాలా కీలకం
అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ - కరీంనగర్

న్యాయకత్వ లక్షణాలు, భావ ప్రసారం పద్ధతులు చాలా కీలకంగా వ్యవహరిస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో క్యాప్టెన్స్, వైస్ క్యాప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం అట్టహసంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఎంపికైన కెప్టెన్లకు, వైస్ కెప్టెన్లకు పుష్పగుచ్ఛాలను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ట్రాఫిక్ నింబంధనలు పాటించాలి
హుజురాబాద్ ఏసీపీ వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-వీణవంక

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని హుజురాబాద్ ఏసీపీ వెంకట్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో గురువారం ఆటో డ్రైవర్లు, యువకులతో పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ యువత సన్మార్గంలో నడవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా వాహనాలు జాగ్రత్తగా నడపాలన్నారు. అనంతరం గ్రామాల్లోని క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో వీణవంక ఎస్సై శేఖర్, యువకులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.


స్పోర్ట్స్ కిట్లను అందజేస్తున్న ఏసీపీ వెంకట్‌రెడ్డి

ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు



నవతెలంగాణ -మెట్‌పల్లి : మెట్‌పల్లి గంగాపుత్ర సంఘ ఆధ్వర్యంలో గురువారం రేగుంట ఉడుగుల పోచమ్మ తల్లి బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. గంగపుత్ర మహిళలు గోల్లేన్లతో బోనాలు తీశారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు పర్రె శంకర్, పారిపెల్లి కిషన్, ఆర్మూర్ నరేందర్, పర్మి నరసయ్య, మరి నరసయ్య, నాగయ్య ఆర్మూర్ గంగారాం, పోచయ్య, కుడుముల సాయన్న, తదితరులు పాల్గొన్నారు.

బైక్ దొంగల అరెస్టు



నవతెలంగాణ - మెట్‌పల్లి : పట్టణ పరిధిలో బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలను మెట్‌పల్లి ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు వెంపేట రోడ్డులో పట్టుకున్నారు. వారినుండి మూడు బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ శ్యామ్‌రాజ్ తెలిపారు. మెట్‌పల్లి పట్టణానికి చెందిన గడ్డం సాయిలు, అందే భార్గవ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు ఎస్పీ అభినందన



నవతెలంగాణ - జగిత్యాల : పోలీసు మోటార్ ట్రాన్స్‌పోర్టుకు సంబంధించిన ఫ్లీట్ మేనేజ్మెంట్ సిస్టమ్ (ఎఫ్ ఎం ఎస్) నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపరచిన రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ నవీన్, ఎంటీఓ రైటర్ కానిస్టేబుల్ కె.సత్యనారాయణకు డీజీపీ 'కమెండేషన్ లెటర్'ని ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఎగ్గడి భాస్కర్ వారిని అభినందించి సదరు సర్టిఫికెట్‌లను అందజేసి అభినందించారు.

'అందుబాటులో నాగార్జున కాంక్రీట్ సిమెంట్'



నవతెలంగాణ - ఇబ్రహీంపట్నం : ఇటీవలే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొండపల్లిలో ఉన్న నాగార్జున సిమెంట్ ఫ్యాక్టరీలో వినియోగదారులకు నాగార్జున విశిష్ట ప్రీమియం కాంక్రీట్ సిమెంటును ఎన్‌సిఎల్ గ్రూప్ ఆఫ్ కంపెనీ ఆవిష్కరించింది. దీంతో జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో గురువారం ధాత్రి ట్రేడర్, ఇబ్రహీంపట్నం శ్రీ ఆంజనేయ సిమెంట్ ట్రేడర్ల ఆధ్వర్యంలో కరీంనగర్ ఏరియా మేనేజర్ నరేందర్‌రెడ్డి, ఆదిలాబాద్ ఏరియా మేనేజర్ మోహన్‌రెడ్డి నాగార్జున కాంక్రీట్ సిమెంట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యున్నత ప్రమాణాలతో నాగార్జున విశిష్ట ప్రీమియం కాంక్రీట్ సిమెంట్‌ను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీలర్లు కొండలరావు, పసునూరి ఆంజనేయులు పాల్గొన్నారు.

బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మెన్‌ను కలిసిన ముదిగంటి

నవతెలంగాణ - జగిత్యాల టౌన్ : బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మెన్‌గా నియమితులై హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను పార్టీ రాష్ట్ర నాయకుడు ముదుగంటి రవీందర్‌రెడ్డి గురువారం కలిసారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట నారపక అశోక్, తదితరులు ఉన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

టీపీసీసీ అధికార ప్రతినిధి, చొప్పదండి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం



మల్యాల: ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిరవధిక సమ్మె

నవతెలంగాణ - మల్యాల : తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో నిరవధిక సమ్మెకు దిగారు. జీపీ కార్మికులను ఉద్యోగ భద్రతతోపాటు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు కోరపు మల్లేశం, ఉపాధ్యక్షుడు చిట్టు ధర్మయ్య, కార్యదర్శి మ్యాదరి సుదర్శన్, ప్రధాన కార్యదర్శి శ్రీను, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. జీపీ కార్మికుల సమ్మెలకు టీపీసీసీ అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం సంఘీభావం తెలిపి మాట్లాడారు. పారిశుద్ధ్య కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు, వారికి ఆరోగ్య భీమా, ప్రమాద బీమా వర్తింపజేయాలి, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.



రాయికల్: సమ్మె నోటీస్ ఇస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

సమస్యలు పరిష్కరించాలని సమ్మె నోటీసు

నవతెలంగాణ - రాయికల్ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఈ నెల 10, 11, 12 వంట బంద్‌చేసి నిరవధిక టోకెన్ సమ్మె చేయన్నట్లు మండల విద్యాధికారి కార్యాలయంలో మధ్యాహ్నం భోజన కార్మికులు గురువారం సమ్మె నోటీసును అందించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి 2022 మార్చి15న మధ్యాహ్న భోజన కార్మికులకు 2వేల రూపాయలు పెంచుతామన్న హామీ అమలు చేయాలన్నారు. పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేసి, నూతన మెనూను సవరించాలన్నారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు రాధా, లక్ష్మి, రాజవ్వ, శారద, రామ, శంకరమ్మ, సత్యశీ, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ స్కూల్లో బోనాల సంబరాలు



నవతెలంగాణ - జగిత్యాల : తెలంగాణ రాష్ట్రం అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది బోనాల పండుగ అని, ఈ పండుగకు చాలా ప్రాముఖ్యత ఉన్నదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కృష్ణానగర్ శివవీధిలో అల్ఫోర్స్ టెక్నో పాఠశాలలో గురువారం నిర్వహించిన అల్ఫోర్స్ బోనాల సంబరాలకు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సుమారు 120 మంది విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో బోనాలను ఎత్తుకొని పండుగ వాతావరణం సృష్టించారు. ప్రత్యేకంగా 50 మంది పోతురాజు వేషధారణలో విద్యార్థులు చేసిన విన్యాసాలు అబ్బురపరచాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



నవతెలంగాణ - కోరుట్ల : మండలంలోని చిన్నమెటుపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ దేవాలయానికి గ్రామంలోని మాదిగ సంఘం సభ్యులు గురువారం రూ.10వేలు విరాళం అందజేసారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ బండి భూమయ్యగౌడ్, సత్యంగౌడ్, ఆనంద్‌గౌడ్, బొల్లె నర్సయ్య, ఆర్మూర్ గంగాధర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటానికి పాలాభిషేకం



కెసిఆర్ కొప్పుల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ - పెగడపల్లి : పెగడపెల్లి మండలం బతికేపెల్లి గ్రామంలో రోడ్డు విస్తరణకు 30లక్షల నిధులు మంజూరు చేసినందుకు గ్రామస్తులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మడిగెల తిరుపతి, నాయకులు షకీల్, అందె వెంకటేశం, పొనుగంటి రాజయ్య, బాలుసాని లచ్చయ్య గౌడ్, ధనాల గంగమల్లు, పరీసే గంగారాం సర్వర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు



రాయికల్: కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ రాయికల్ : జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. మైతాపూర్ గ్రామంలో అబ్దుల కలమ్ హెల్పింగ్ హాండ్స్ బ్లడ్ డోనార్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. బిఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో ఇటిక్యాల్ గ్రామంలోని నివేదిత వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి పండ్లు, పాలు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో రాయికల్ మున్సిపల్ చైర్మెన్ మోర హన్మండ్లు, ఎంపీపీ లౌవుడియా సంధ్యారాణిసురేందర్, మున్సిపల్ వైస్ చేర్మన్ గండ్ర రమాదేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ మారంపెల్లి రాణి, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - జగిత్యాల టౌన్ : జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్, పెన్షనర్ల అసోసియేషన్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. పేదలకు వస్త్రాలు, గొడుగులను జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మెన్ జీఆర్.దేశాయ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎం.డి.యాకూబ్, కోశాధికారి వి.ప్రకాష్, నాయకులు పాల్గొన్నారు.

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా జగిత్యాల మున్సిపల్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, జగిత్యాల పట్టణ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా రోటరీ క్లబ్, ఆపి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జగిత్యాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మొక్కలు నాటారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి మంచాల కృష్ణ, రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఏవిఎల్ఎన్ చారితో పాటు రోటరీ అసిస్టెంట్ గవర్నర్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, నర్సింగ్ కళాశాల వార్డెన్ తిరుపతి, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ మధులత పాల్గొన్నారు.



జగిత్యాల : అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ - జగిత్యాల : ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జన్మదినం పురస్కరించుకొని పట్టణంలో వాల్మీకి ఆవాసంలో బీఆర్ఎస్ నాయకుడు బోయినపల్లి ప్రశాంత్ రావు ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 23వ వార్డు కౌన్సిలర్ జుంబర్తి రాజ్‌కుమార్, నాయకులు రెడ్డి, ఆరుముళ్ల పవన్, చందా పృథ్వీధర్‌రావు, అంజయ్య రాకేష్, కృష్ణస్వామి పాల్గొన్నారు.

ధర్మపురి పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ తనిఖీ



నవతెలంగాణ - జగిత్యాల టౌన్ : ధర్మపురి పోలీస్ స్టేషన్‌ను జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ గురువారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలన్నారు. ఆయనవెంట ధర్మపురి సిఐ రమణమూర్తి, ఎస్సై దత్తాత్రి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - జగిత్యాల టౌన్ : తన పుట్టిన రోజు సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గురువారం ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు ఎమ్మెల్సీ జన్మదిన శుభకాంక్షలు తెలిపారు.

టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ - జగిత్యాల : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఈ నెల 8న నిర్వహించే టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీ పరీక్షకు అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8న నాచుపల్లి కొండగట్టు జె ఎన్ టి యు లో జరిగే పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. ఉదయం జరిగే పరీక్షకు 9.30 గంటలు, మధ్యాహ్నం జరిగే పరీక్షకు 2గంటల తర్వాత పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమని తెలిపారు.

పలు అభివృద్ధి పనులకు నిధుల మంజూరు

నవతెలంగాణ - ధర్మపురి : ధర్మపురి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు సీఆర్ఆర్ గ్రాంట్ జీఓ నెంబర్ 99 కింద రూ.4కోట్లా 20 నిధులు మంజూరు చేసినట్టు సంక్షేమ శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ తెలిపారు. బుగ్గారం మండలం వెల్గొండ నుండి కమలాపూర్ ఫార్మేషన్ రోడ్డు నిర్మాణానికి 45 లక్షలు, ధర్మపురి మండలం దోనూర్ నుండి బొదరినక్కల చెరువు గూడెం వరకు రోడ్డు మరియు కల్వర్టు నిర్మాణానికి 35 లక్షలు, ధర్మపురి మండలం రాజారాం నుండి చిన్న నక్కల పేట వరకు రోడ్డు నిర్మాణానికి 55 లక్షలు, ధర్మపురి మండలం నేరెల్ల గ్రామంలో కోతుల వాగు కల్వర్టు నిర్మాణానికి 25 లక్షలు, ధర్మపురి మండలం నేరెల్ల గ్రామంలో ఎల్లమ్మ టెంపుల్ నుండి చాకలి ఇప్ప ఒర్రె వరకు రోడ్డు నిర్మాణానికి 10లక్షలు, గొల్లపల్లి మండలం శ్రీరాముల పల్లె (ఇబ్రహీం నగర్) నుండి బిబి రాజ్ పల్లె వరకు ఫార్మేషన్ రోడ్డు నిర్మాణానికి 10లక్షలు, పెగడపల్లి మండలం బతికెపల్లి గ్రామంలో మెన్ రోడ్డు నుండి హనుమాన్ టెంపుల్ వరకు సిసి రోడ్డు నిర్మాణానికి 40 లక్షలు, బతికెపల్లి గ్రామంలో కముటం రాజమల్లు ఇంటి నుండి ఎల్లమ్మ టెంపుల్ వరకు సీసీ రోడ్డు 35లక్షలు, వెల్గటూర్ మండలం పాతగూడూర్ నుండి పడకల్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి 1కోటీ 65లక్షలు నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు.

ప్రపంచ పశు సంక్రమిక వ్యాధుల అవగాహనా దినోత్సవం

నవతెలంగాణ - మెట్‌పల్లి : ప్రపంచ పశు సంక్రమిత వ్యాధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వెటర్నరీ హాస్పిటల్ డాక్టర్‌లు పశువుల, జంతువుల ద్వారా మానవులకు సంక్రమించే వ్యాధులు, నివారణకు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ బక్కన్న, డాక్టర్ మనీషా, డాక్టర్ శకింతు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దొంతుల ఆంజనేయులు, సెక్రెటరీ ముత్యాల ఆనంద్‌రెడ్డి, క్యాషియర్ బండారి రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - కోరుట్ల : పట్టణంలోని వెటర్నరీ కాలేజిలో గురువారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీన్ మాదవ్‌రావు మాట్లాడుతూ జంతువుల నుండి మానవాలికి సంక్రమించే వ్యాధులు ఎలా నివారించి అరికట్టాలో తెలిపారు. అనంతరం పెంపుడు జంతువులైన కుక్కలకు టీకాలు ఇచ్చారు. కార్యక్రమంలో వెటర్నరీ క్లినికల్ కాంప్లెంక్స్ హెడ్ నాగరాజు, డాక్టర్ సుజాతసింగ్, డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి, డాక్టర్ సకారం, డాక్టర్ కృష్ణ, డాక్టర్ సురేష్, డాక్టర్ రాజవర్ధన్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు



కోరుట్ల...

నవతెలంగాణ - జగిత్యాల టౌన్ : జగిత్యాల పట్టణంలో ప్రపంచ పశుసాంక్రమిక వ్యాధుల అవగాహన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పెంపుడు జంతువులకు హెల్త్ చెకప్, కుక్కలకు యాంటీ రాబిస్ ఉచిత ఇంజక్షన్స్ క్యాంప్‌ను జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ ప్రారంభించినారు.అడిషనల్ కలెక్టర్ మంద మకరండ్, మున్సిపల్ కమిషనర్ నరేష్, జిల్లా పశువైద్య అధికారి గోపాల్‌కృష్ణ, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ శ్రీధర్, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.



జగిత్యాల టౌన్...

ఆర్డీవో వినోద్‌కు సన్మానం



నవతెలంగాణ - కోరుట్ల : కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డీవో వినోద్ కుమార్ ఆర్మూర్‌కు బదిలీ అయిన సందర్భంగా ఆయన్ని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. అనంతరం సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ రూపొందించిన వయోధికుల సంక్షేమ, రక్షణ చట్టం అవగాహన ప్రచార పోస్టర్లు, పిలుపు పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ తల్లిదండ్రుల పోషణ బాధ్యతను ప్రతి ఒక్కరూ గుర్తెరగాలని, కోరుట్ల డివిజన్లో సీనియర్ సిటీజేన్స్ కేసుల్లో రాజీ అధికారులుగా, అసోసియేషన్ ప్రతినిధులుగా పనిచేస్తున్న పబ్బా శివానందం, రాజ్‌మోహన్, లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్‌ను అభినందించారు. కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజన్స్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటెడి రాజ్‌మోహన్, కోశాధికారి నల్ల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దిన్, సాజిద్ అలీ,ల్యాండ్ అక్విజిషన్ అధికారి పి.హన్మంత్‌రెడ్డి, మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జెల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సౌడాల కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

విభజన హామీలు అమలు చేయకుండా పర్యటించటం సిగ్గుచేటు

డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్



మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్

నవతెలంగాణ-కరీంనగర్ : తెలంగాణ రాష్ట్ర విభజన చట్టం హామీలను అమలుచేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక కార్యాలయంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణకు బయ్యారం ఉక్కు పరిశ్రమ, ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, మెడికల్ కాలేజీలు, ఐఐటీ, ఐఐఎం, త్రిపుల్ ఐటీ, గిరిజన, మైనింగ్ యూనివర్సిటీలనూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తొమ్మిది ఏండ్లు గడుస్తున్నా ఇప్పటివరకు ఇవ్వకుండా మోసం చేస్తుందని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం రాష్ట్రాల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య చిచ్చు పెట్టి రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా యువతను మోసం చేసిందన్నారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భవిష్యత్తులో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా విభజన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈనెల 8వ తేదీన తెలంగాణ రాష్ట్ర విభజన హమీలను అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బషీరుద్దీన్, తిరుపతి, జావెద్, జగన్, కార్తీక్, శివవర్మ, తిరుపతి నాయక్, క్రిష్ణ నాయక్, గడ్డం వెంకటేష్, నవీన్ లు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కు పంపిణీ

నవతెలంగాణ - జగిత్యాల : ధర్మపురి పోలీసు స్టేషన్‌లో పనిచేసేత కానిస్టేబుల్ వెంకటరమణాచారి గతేడాది రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఆయన కుటుంబానికి పోలీస్ భద్రత పథకం కింద రూ.16లక్షల చెక్కులు మంజూరయ్యాయి. వాటిని జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం వెంకటరమణాచారి భార్యకు అందజేశారు. కార్యక్రమంలో ఏఓ అమర్నాథ్ పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళి



కోరుట్ల: పోటోకు దండ వేస్తున్న చైర్మెన్ అన్నం లావణ్య అనీల్

నవతెలంగాణ - కోరుట్ల : భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద గురువారం ఆయన వర్ధంతిని నిర్వహించారు. విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్యఅనిల్, కమిషనర్ ఎండి.ఆయాజ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనీల్, పద్మశాలి జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, కౌన్సిలర్‌లు మోర్తాడ్ లక్ష్మీనారాయణ, బలిజ పద్మ రాజరెడ్డి, ఎండి.సాబీర్, మాడవేణి నరేష్, సజ్జు, పెద్ద సత్యం, ఆడెపు మధు, జర్నలిస్టులు ముక్రం, నవాబ్, బేగ్, బేగ్, బానాల శ్రీదర్, పండిత్ శంకరం బాబు జగ్జీవన్ మెమోరియల్ కమిటీ నాయకుడు భాస్కర్, అంబేద్కర్ సంఘ నాయకులు చిట్యాల కరుణాకర్, బలవంతుల సురేష్, చిట్యాల లక్ష్మయ్య పాల్గొన్నారు.



జగిత్యాల టౌన్..

జగిత్యాల టౌన్ : స్థానిక మంచినీళ్ల బావి వద్ద దళిత సంఘాల నాయకులు బాబు జగ్జీవన్ రాం వర్ధంతిని నిర్వహించి ఘనంగా నివాళ్లర్పించారు. కార్యక్రమంలో నాయకులు బలే శంకర్, జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు దుమాల రాజ్ కుమార్, కౌన్సిలర్ నక్క జీవన్, బొల్లి శేఖర్, మ్యాకల పవన్, దుబ్బ లింగయ్య, దొనకొండ ప్రసాద్, అన్మంత్, మాల్యాల అనిల్, శివ కష్ణ, మల్లేష్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

మల్యాల : మల్యాల మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి దళిత సంఘాలతో కలిసి కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రవశివంశీధర్, ఏఎంసి మాజీ డైరెక్టర్ జనగామ శేఖర్, దళిత సంఘాల నాయకులు నలువాల సంజీవ్, తోడే టి బాబు, ముప్పారపు రవీందర్, మల్యాల సతీష్, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE AT KARIMNAGAR
O.S.No. 620 of 2023

Between:-
1) Thallapally Srinivas
2) Thallapally Ashok
...Plaintiffs
AND
Whom so ever concern
...Defendant

To
Whom so ever concern

Take notice that above named Plaintiffs filed a suit for declare the Plaintiff is the legal heirs of the Thallapally Lingaiah and deceased Thallapally Laxmi., and that the above said case posted on 26 th Day of July 2023 has been fixed for the hearing thereof and that, if you intend to oppose the same, you must appear on the said on **26th Day of July 2023** at **10.30 a.m.** in this Court in person or by a duly authorized pleader, and that, in default of your appearance, the said application may be heard and determined in your absence

Any relation or friend of the said Thallapally Lingaiah and deceased Thallapally Laxmi shall appear and be heard upon the said suit and shall inspect and obtain a copy of the plaint, and it shall not be necessary to present any application for this purpose.

"By the order of the court"
Sd/-
J.SATYANARAYANA RAO
Advocate
H.No: 3-7-882, Vavilalapally
KARIMNAGAR-505 001 (T.S.)
Mobile: 9440517091.


ప్రమాద బీమా చెక్ అందజేత



నవతెలంగాణ - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలం ఫకీర్ కొండాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త అందే గణేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. బీఆర్ఎస్ సభ్యత్వ ప్రమాద బీమా ద్వారా మంజూరైన 2లక్షల రూపాయల చెక్కును గణేష్ కుటుంబ సభ్యులకు సీనియర్ నాయకుడు డాక్టర్ సంజయ్ గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నర్సయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లాల దశరథ్‌రెడ్డి, నాయకులు జాజల జగన్‌రావు, దేవయ్య పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ మరింత బలోపేతం కావాలి

పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



నవతెలంగాణ - రాయికల్ : రాబోయే ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు యువకులు కృషి చేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. గురువారం రాయికల్ మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఇద్దం సుధీర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడిగా బత్తిని నాగరాజును జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా మధు నియమించగా ఎమ్మెల్సీ నియామక పత్రం అందజేసి మాట్లాడారు. కొయ్యేడి మహిపాల్‌రెడ్డి, రాకేష్ నాయక్, బాపురపు రాజీవ్, గుజ్జుల కిరణ్‌రెడ్డి, వేణు రావు పాల్గొన్నారు.

కొండగట్టులో బీఆర్ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ దినేష్ చౌదరి పూజలు

నవతెలంగాణ - మల్యాల : మండలంలోని కొండగట్టు ఆంజనేయ స్వామిని గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ దినేష్ చౌదరి దర్శించుకొని మొక్కులు చెల్లించారు అర్చకులు ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనం చేశారు బుద్ధి శ్రీనివాస్ ఆలయ ఇన్స్పెక్టర్ సునీల్ స్వామివారి ప్రసాదం ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఆయనవెంట బీఆర్ఎస్ సోషల్ మీడియా సభ్యులు అరవింద్, శ్రీకాంత్, చింటూ, విష్ణు, కొడిమ్యాల మండల అధ్యక్షుడు పులి వెంకటేష్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు కొత్తూరి స్వామి పాల్గొన్నారు.

దళిత మహిళపై దాడిని ఖండించిన నాయకులు

నవతెలంగాణ - మెట్‌పల్లి : మెట్‌పల్లి మండలం రామారావుపల్లె గ్రామంలో దళిత మహిళ నర్మదపై జరిగిన దాడిని ఖండిస్తున్నట్లు దళిత సంఘాల నాయకులు తెలిపారు. గురువారం సంఘ నాయకుడు సుదర్శన్ మాట్లాడుతూ దళిత మహిళపై దాడి చేయడం దారుణమన్నారు. గ్రామాలలో వీడీసీల ఆధిపత్యం కొనసాగుతుందన్నారు. కమిటీల ఆగడాలకు స్థానిక ఎమ్మెల్యే వత్తాసు పలకడం హేయమైన చర్యని అన్నారు. దాడికి గురైన మహిళ నర్మదా మాట్లాడుతూ స్థానిక పోలీసులు సైతం సంఘటన స్థలంలో ఉండి తనపై ముదిరాజ్ కులస్తులు దాడి చేస్తున్నా పట్టించుకోలేదని ఆరోపించారు. వారివెంట క్యాయితీ శంకర్, శోభన్, బురం సంజీవ్, దయ్య రఘువీర్, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

రైతు వేదికన సందర్శించిన వ్యవసాయ కమిషనర్

నవతెలంగాణ - మల్యాల

మల్యాల మండలంలోని రైతు వేదికను గురువారం వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్ ఆకస్మికంగా సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ వెంట జగిత్యాల జిల్లా ఏడిఏ, డీఏఓ, ఏఓలు ఉన్నారు.

దళితులను ధనికులను చేసేందుకే దళితబంధు

ప్రభుత్వం చిన్న వ్యాపారులకు చేయూతనిస్తుంది

మంత్రులు కేటీఆర్, కొప్పుల ఈశ్వర్

128మంది కూటీర వ్యాపారులకు ఆర్థిక సహాయం



దళిత బంధు పథకం ద్వారా మిల్లర్‌ను లబ్ధిదారునికి అందిస్తున్న మంత్రి కేటీఆర్, కొప్పుల ఈశ్వర్



దళిత బంధు పథకం ద్వారా మిల్లర్‌ను లబ్ధిదారునికి అందిస్తున్న మంత్రి కేటీఆర్, కొప్పుల ఈశ్వర్

నవతెలంగాణ - సిరిసిల్ల/ తంగళ్లపల్లి: స్వాతంత్ర్యం వచ్చి 70ఏండ్లు గడుస్తున్నా దళితులు ఆర్థికంగా అట్టడుగునే ఉన్నారని, దళితులను ధనికులను చేసేందుకే దళిత బంధు పథకాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకువచ్చారని మంత్రులు కేటీఆర్ కొప్పుల ఈశ్వర్ అన్నారు. రాజన్నసిరిసిల్ల జిల్లాలో గురువారం రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, రాష్ట్ర ఎస్సీ, గిరిజన, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి పర్యటించారు. అనంతరం సిరిసిల్ల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయం సముదాయం ఆవరణలో దళిత బంధు పథకం కింద రెండు మునిసిపల్ సెప్టిక్ ట్యాంక్, బస్సు యూనిట్‌లను వాహనాలను ప్రారంభించారు. అనంతరం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో చిన్న తరహా వ్యాపారులు చెసుకునే 128మంది ఎస్సీ లబ్ధిదారులకు ప్రభుత్వ ద్వారా ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ కుటీర వ్యాపార పథకం కింద 128మంది ఎస్సీ లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందజేస్తున్నామన్నారు. సీఎం కేసిఆర్ నాయకత్వంలో దేశంలో ఎక్కడా లేని విధంగా దళితులను ధనికులుగా చేసేందుకు దళిత బంధు కార్యక్రమం చేపట్టారన్నారు. దళిత బంధు పథకం ఫలితాలు అందుతుంటే సంతోషంగా ఉందన్నారు. రెండో విడతలో నియోజకవర్గానికి 1100చొప్పున యూనిట్‌లు పంపిణీ చేస్తామన్నారు. దళిత సమాజంలో పరివర్తన కృషి చేస్తున్నామని, దళితబంధు మొదటి విడతలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో సుస్థిర జీవనోపాధి లబ్ధిదారులు పొందేలా యూనిట్‌లను మంజూరు చేశామన్నారు. సంపద సృష్టించేలా రాజన్న సిరిసిల్ల జిల్లాలో దళిత బంధు యూనిట్ ల గ్రౌండింగ్ చేశామని తెలిపారు. ఇందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణాన్ని రూపురేఖలు మార్చి, అభివృద్ధి అంటే ఇట్లా ఉంటాదని చూపిన వ్యక్తి మంత్రి కేటీఆర్ అని కొనియాడారు. ముఖ్యమంత్రి అన్ని వర్గాలు బాగుండాలని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని, సంక్షేమ పథకాలలో దేశం తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తున్నదన్నారు. వ్యవసాయం, విద్య, వైద్యం అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందని, దళితులు దళితబంధు ద్వారా ధనికులు అయ్యారన్నారు. ఇప్పటి వరకూ 40వేల మందికి దళిత బందు పథకం క్రింద యూనిట్‌లు గ్రౌండ్ అయ్యాయని తెలిపారు. వీటిలో 98శాతం యూనిట్ లు సక్సెస్ అయ్యాయని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 15లక్షల మంది దళిత కుటుంబాలకు దశల వారీగా దళిత బంధు వస్తుందని వెల్లడించారు. చిన్న వ్యాపారులను ఆదుకోవాలని 50వేల ఆర్థిక సహాయం అందిస్తామని, దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ అరుణ, వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు,రాష్ట్ర టెక్స్టైల్, పవర్లూం చైర్మెన్ ప్రవీణ్,సెస్ చైర్మెన్ రామారావు, గ్రంథాలయ శాఖ చైర్మెన్ శంకరయ్య రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నర్సయ్య, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్మన్లు కళ, మాధవి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

వర్షాలు లేకున్నా... సాగు నీరు అందిస్తున్నాం..

వర్షాకాలంలో వర్షాలు పడకున్నా కూడా రాష్ట్రంలో వ్యవసాయానికి నీరు అందుతోందని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామ శివారులో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం కళాశాల ఆవరణలో భారత ఉపరాష్ట్రపతి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని మంత్రి కొప్పుల ఈశ్వర్ మంత్రి కేటీఆర్‌లు గురువారం ఆవిష్కరించారు. అలాగే వ్యవసాయ కళాశాలకు బాబు జగ్జీవన్ రామ్ కళాశాలగా నామకరణం చేశారు. అనరతరం.. ఇటీవల జిల్లెల్ల కారోబర్ గుండెపోటుతోమృతి చెందగా మంత్రి కేటీఆర్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. కారోబర్ ప్రభాకర్ భార్యకు అగ్రికల్చర్ కాలేజీలో ఔట్ సోర్సింగ్‌లో ఉద్యోగం ఇస్తామని భరోసా ఇచ్చారు.



బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రులు కేటీఆర్, కొప్పుల ఈశ్వర్

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి కేటీఆర్



మృతుని కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న మంత్రి

నవతెలంగాణ-బోయినిపల్లి: మండలంలోని విలాసాగర్ గ్రామంలో గురువారం బీఆర్ ఎస్ నాయకులు సుంకపాక మనోజ్ తండ్రి విశ్రాంత సెస్ ఏఈ సుంకపాక రాజయ్య ఇటీవల మరణించారు. ఈ నేపథ్యంలో మంత్రి కేటీఆర్ వారి నివాసానికి వెళ్లి మనోజ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రాజయ్య చిత్రపటానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. పార్టీ కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని, ఎవరూ అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. ఆయనతో పాటు మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే రవి శంకర్, జడ్పీ చైర్‌పర్సన్ నేలకొండ అరుణ రాఘవరెడ్డి, ఎంపీపీ పర్లపల్లి వేణు గోపాల్, జడ్పీటీసీ కత్తెరపాక ఉమా కొండయ్యయ తదితరులు ఉన్నారు.

నిరవధిక సమ్మెలోకి గ్రామ పంచాయతీ కార్మికులు

నవ తెలంగాణ-పెద్దపల్లి: అపరిష్కృతంగా ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గురువారం నుండి గ్రామ పంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు గ్రామ పంచాయతీ కార్మికులు, ఉద్యోగులు సమ్మెలోకి వెళుతున్నారని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి జ్యోతి తెలిపారు. సమ్మె శిబిరాన్ని ప్రారంభించి వారు మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ కాజా, పెద్దపల్లి మండల అధ్యక్షులు మామిడి పెళ్లి తిరుపతి, ఓదెలు, దొంతు కనకయ్య, కొరిక్యాల రాజయ్య, చంటి శ్రీను, బందరి అశోక్, లోకిని శారద మల్లారపు మల్లేశం, కట్ల శ్రీను, శ్యాంసుందర్, వివిధ గ్రామాల గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలి

సమ్మెకు కేవీపీఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటించిన కేబీపీఎస్

జిల్లా కార్యదర్శి కల్లేపల్లి అశోక్

నవతెలంగాణ-పెద్దపల్లి: సమస్యలను పరిష్కరించి గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెను తక్షణమే విరమింపజేయాలని, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) పెద్దపల్లి జిల్లా జిల్లా కార్యదర్శి కన్నెపల్లి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలకుర్తి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు జరుగుతున్న జీపీ కార్మికుల సమ్మెలో పాల్గొని వారికి మద్దతు ప్రకటించారు. అనంతరం మాట్లాడుతూ కార్మికుల నిరవధిక సమ్మెకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మరపల్లి సాంబయ్య కార్యదర్శి మంకాలి ఆనంద్,బూడిద రామస్వామి, కట్లస్వామి, క్రిస్టయ్యా, అంజలి, లక్ష్మీ, స్వరూప, శేఖర్, పోచారం, రాజనర్స్, మల్లేష్, దీపికా పాల్గొన్నారు.

ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉంచాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

నవ తెలంగాణ-పెద్దపల్లి: రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం పెద్దపల్లి శివారులో మంథని ఫ్లై ఓవర్ వద్ద జిల్లా ఎరువుల నిల్వ కేంద్రంలో ఎరువుల నిర్వహణను కలెక్టర్ పరిశీలించారు. వానాకాలం 2023 పంటకు జిల్లాలో అవసరమైన మేర ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు గానే స్టాక్ పెట్టుకుని రైతులకు సమస్య లేకుండా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మన జిల్లాలో సైతం ఎరువుల నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడా కొరత రాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామంలో ఆయిల్‌ఫామ్ సాగు చేస్తున్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే లాభాల గురించి వివరించారు. అప్పన్నపేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎరువుల లావాదేవీ కేంద్రాన్ని పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తాం



నవతెలంగాణ - వీర్నపల్లి: సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తాం ఎంపిటిసి అరుణ్ కుమార్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా గురువారం జీపీ కార్మికులు నిరవధిక సమ్మె బాట పట్టారు. అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి సమ్మె శిభిరానికి ర్యాలీగా వచ్చి సమ్మె ప్రారంభించారు. స్థానిక ఎంపిటిసి మల్లారపు అరుణ్ కుమార్ కార్మికులకు సంపూర్ణ మద్దత్తు తెలిపారు. గ్రామపంచాయతీలు కార్మికుల శ్రమ ఫలితంగానే నేడు గ్రామల్లో పచ్చని పల్లెలు పరిశుభ్రంగా ఉన్నాయని, అలాంటి కార్మికులపై ప్రభుత్వం చిన్నచూపు చూడడం సిగ్గుచేటని అన్నారు. గ్రామాల అభివద్దిలో కార్మికులు కీలకపాత్ర వహిస్తున్నారని ప్రభుత్వాలు, అధికారులు అవార్డులు తీసుకుంటున్నారు తప్ప కార్మికుల కష్టాన్ని గుర్తించడం లేదన్నారు. చీపురు పట్టుకొని స్వచ్ భారత్ ఫోటోలు దిగే మోడీకి కార్మికుల బాధలు కనబడటం లేదా అని ప్రశ్నించారు. మరో వైపు కేసీఆర్ కేటీఆర్ కార్మికులను పట్టించుకోవడం లేదని కార్మికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో విఫలం అయ్యారన్నారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం అధ్యక్షులు నర్సయ్య, కార్యదర్శి శేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షలు జాలపల్లి మనోజ్ కుమార్, నాయకులు సురేష్, కమల్, శ్రీను,నగేష్, రమేష్ ,యాదగిరి , హరీష్, నర్సవ్వ, భూమవ్వ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

త్రైపాక్షిక రక్షణ సమీక్ష సమావేశం నిర్వహించిన ఆర్జీ-3 జీఎం



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జీఎం

నవతెలంగాణ-రామగిరి: ప్రతి ఏరియాలో రక్షణపై సంపూర్ణ అవగాహన కల్పించేందుకు మైనింగ్ ఇన్స్పెక్టరేట్, కార్మిక సంఘ నాయకులు, సింగరేణి యాజమాన్యంతో త్రైపాక్షిక రక్షణ సమావేశం, ఈ నెల 12న ఆర్జీ-3, ఏపిఏకి సంబంధించిన ట్రైపార్టైట్ సేఫ్టీ మీటింగ్ నిర్వహించనున్నట్లు జీఎం ఎస్.సుధాకర రావు తెలిపారు. గురువారం త్రైపాక్షిక రక్షణ సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశాల ఏర్పాట్లు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేయాలని అన్ని డిపార్టుమెంట్ల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ పి.ఎలీషా, ఎస్ఓటు జీఎంలు డి.బైద్య, జి.రఘుపతి, ఏరియా రక్షణ అధికారి సీహెచ్ వెంకట రమణ, ప్రాజెక్ట్ అధికారులు ఎస్.రాధకృష్ణ, కె.రాజేందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్లు ఆర్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


సీఐటీయూ జిల్లా నాయకులు సీపెల్లి రవీందర్



సమ్మెలో పాల్గొన్న సీఐటీయూ నాయకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది

నవతెలంగాణ-జూలపల్లి: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జూలపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు సీపెల్లి రవీందర్ హాజరై మాట్లాడారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ఆసనపెల్లి బానయ్య, వైద్య సంపత్ కుమార్, కారోబార్లు అమరగాని పురుషోత్తం, అనిల్, మధు, మల్లేశం, గ్రామ పంచాయతీ సిబ్బంది, చిప్ప సత్యం, స్వామి నాగయ్య, రాజయ్య భాస్కర్, లచ్చయ్య అమరాజి శంకర్, రామచంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌కమ్ ట్యాక్స్ తప్పుడు ఫైలింగ్ చేయొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారి లక్ష్మీ గాయత్రి

నవతెలంగాణ - రామగిరి: ఇన్‌కమ్ ట్యాక్స్ తప్పుడు ఫైలింగ్ చేసి రిఫండ్ తీసుకోరాదని ఇన్‌కమ్ ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ కరీంనగర్ లక్ష్మీ గాయత్రి ఐఆర్ఎస్ అన్నారు. గురువారం సింగరేణి ఆర్ జి-3 ఏరియా ఏఎల్ పి రెండవ షిఫ్ట్‌లో జరిగిన కార్యక్రమంలో ఇన్కమ్ టాక్స్ రిటర్న్స్, ఫైలింగ్ అంశాలపై ఆమె అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులు ఇన్‌కమ్ ట్యాక్స్ రిఫండ్ కొరకు తప్పుడు రిటర్న్స్ ఫైలింగ్ చేయరాదని, ఇది అందరూ గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్కమ్‌ట్యాక్స్ ఇన్స్పెక్టర్ రవి, షిఫ్ట్ ఇంచార్జ్ విజయ్ కుమార్ సోనీ, సీనియర్ పర్సనల్ అధికారి రవిచంద్ర, సంక్షేమ అధికారి(ట్రైనీ) సాయి కృష్ణ పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీలు పేద ప్రజలను దోచుకుంటున్న పార్టీలే

పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు

విజయ రమణరావు

నవతెలంగాణ - సుల్తానాబాద్ రూరల్: సుల్తానాబాద్ మండలంలోని అల్లీపూర్, నీరుకుల్ల గ్రామాల్లో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ - పల్లే పల్లెకు విజ్జన్న అనే నినాదంతో పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు పాదయాత్ర చేస్తున్నారు. ఈ సంరద్భంగా విజయరమణరావు మాట్లాడుతూ.. సుల్తానాబాద్ మండలం, అల్లీపూర్, నీరుకుల్ల గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యల పోరాటానికి, కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలను వివరిస్తూ పాదయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇదే సందర్భంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేసే అభివృద్ధిని కూడా వివరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మినుపాల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్,చిలుక సతీష్,దన్నాయక్ దామోదర్, రావు, పొన్నం అశోక్,కోటగిరి రమేష్, దాసరి సతీష్, తుడి సతీష్, మల్లయ్య, తిరుపతి, రవి, మహేష్ పాల్గొన్నారు.

నష్టపరిహారం అందించి న్యాయం చేయాలి

ఆర్డీఓకు పుట్టపాక గ్రామస్తుల వినతి



మంథని ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న పుట్టపాక గ్రామ ప్రజలు, రైతులు

నవతెలంగాణ - మంథని: గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణంలో భాగంగా పంట భూములు, ఇండ్లు కోల్పోతున్న వారికి మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని మంథని ఆర్డీఓ వీరబ్రహ్మచారికి పుట్టపాక గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. భూసేకరణలో బాగంగా గురువారం పుట్టపాక గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ రొడ్డ మమత శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి హజరైన ఆర్డీఓకు గ్రామస్తులు తమ సమస్యలు వివరించారు. గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణంలో పుట్టపాక గ్రామంంలో పంట భూములు,ఇండ్లను కోల్పోతున్నామని, గ్రామస్తులకు సరైన నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని వినతిలో కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పెగడ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఐలి శ్రీనివాస్, రామగిరి మండల పార్టీ అధ్యక్షుడు శంకేషి రవీందర్,స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు గ్రామస్తులు,మహిళలు పాల్గొన్నారు.

చెరువు మత్తడి ధ్వంసం.. పోలీసులకు ఫిర్యాదు



నవతెలంగాణ - ఓదెల : మండలంలోని శానగొండ గ్రామంలోని ఊర చెరువు మత్తడిని గత నెల 27న గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ ఘటనలో మత్తడిని దుండగులు కాంప్రేషర్‌ను ఉపయోగించి డిటోనేటర్లతో పెల్చినట్లు ఆనవాలు కనబడుతున్నట్లు గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై స్పందించిన గ్రామ సర్పంచ్, గ్రామంలోని ప్రజా ప్రతినిధులు స్పందించి ఎస్సారెస్పీ అధికారులకు సమాచారం అందించి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై జులై 4న ఎస్సారెస్పీ ఓదెల ఏఈ వెంకట శివరాజ్, సర్పంచ్ గుంటి సునీత శ్రీనివాస్ శానగొండ ఎంపీటీసీ జీల తిరుపతిలు పొత్కపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించి, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్ఐ లక్ష్మి రాజం తెలిపారు.


పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె



సమ్మె చేస్తున్న కార్మికులు

నవతెలంగాణ - ఇల్లంతకుంట: మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం సమ్మెకు దిగారు. యూనియన్ దీక్షకు మద్దతుగా ఎస్ఎఫ్ఐ సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు మంద అనిల్ కుమార్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు మల్లేశం, నల్ల చందన, శీలం బాబు, కంసాల లక్ష్మణ్,మంద బాలలక్ష్మి, మహేందర్, ఎల్లయ్య యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె




సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

నవతెలంగాణ - ఓదెల : ఓదెల మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు మండల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ - కొనరావుపేట: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి అన్నారు. గురువారం గ్రామపంచాయతీ కార్మికుల నిర్వాదిక సమ్మెలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



జగ్జీవన్‌రాం సేవలు మరువలేనివి



బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ - మంథని: మాజీ ఉప ప్రధాని,సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా మంథనిలోని జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్,ఎంపీపీ కొండ శంకర్,జెడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్,మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల గట్టయ్య రైతుసమితి అధ్యక్షుడు ఆకుల కిరణ్,పట్టణ అధ్యక్షుడు బత్తుల సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

పెద్దపల్లి టౌన్: బాబు జగ్జీవన్ రావు 37వ వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మహనీయుల ఆశయ సాధన సంఘం అధ్యక్షులు బొంకూరి కైలాసం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ భిక్షపతి, మాటూరి దుర్గయ్య, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు, కండే కరుణాకర్ మహనీయుల సంఘం పట్టణ అధ్యక్షులు పాత వీరస్వామి, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు కుక్క రాజు,అంబల మహేష్ పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లికి ఘనంగా భోనాలు

నవతెలంగాణ-మంథని : మంథని మున్సిపల్ పరిధిలోని బోయినిపేట ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి బోనాల జాతర కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కాయితి సమ్మయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పోలు కనకరాజు,సంఘం నాయకులు పాల్గొన్నారు.

జూలై 12న జాబ్ మేళా

జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు

నవ తెలంగాణ-పెద్దపల్లి: జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు జూలై 12న ఉదయం 11 గంటలకు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత్ ఫైనాన్షియల్ ఇంక్లూజన్ లిమిటెడ్ హైదరాబాద్ కంపెనీ ఆధ్వర్యంలో ఫీల్డ్ అసిస్టెంట్, బ్రాంచ్ క్రెడిట్ మేనేజర్, బ్రాంచ్ మేనేజర్ పోస్టులకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 నుండి 30 సంవత్సరాల లోపు వయస్సు, ఇంటర్, డిగ్రీ అర్హత గల నిరుద్యోగ యువతీ, యువకులు జాబ్ మేళాకు అన్ని సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని సూచించారు. ఎంపికైన వారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాంతంలో పని చేయాల్సి ఉంటుందని, మరిన్ని వివరాలకు 8985336947, 9502642441 సెల్ నంబర్లలో సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ కోచింగ్‌కు దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి

నవతెలంగాణ-పెద్దపల్లి: సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ కోచింగ్ (ప్రిలిమ్స్-కమ్-మెయిన్స్) కోసం అర్హులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించే సివిల్ సర్వీస్ లాంగ్ టర్మ్ కోచింగ్ (ప్రిలిమ్స్-కమ్-మెయిన్స్) కోసం పెద్దపల్లి జిల్లాలోని బీసీ,ఎస్సీ,ఎస్టీ, ఈబీసీ డిగ్రీ పాసైన అభ్యర్థులు ఉచిత శిక్షణ కోసం అన్‌లైన్‌లో జులై 10లోగా https://studycircle.cgg.gov.in/tsbcw/Index.do ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 040- 27077929, 7780359322 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

జూలై 12న ఫిజియోథెరపిస్టు పోస్టుకు వాక్‌ఇన్ ఇంటర్వ్యూ

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్

నవ తెలంగాణ-పెద్దపల్లి: జూలై 12న ఫిజియోథెరపిస్టు పోస్టుకు వాక్‌ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్, ఎన్.సి.డి ప్రోగ్రాం కింద పాలియేటివ్ కేర్‌లో ఖాళీగా ఉన్న ఒక ఫిజియోథెరపిస్టు పోస్టును కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ కోసం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ప్రభుత్వం గుర్తించిన, తెలంగాణ పారా మెడికల్ బోర్డు వద్ద రిజిస్టరైన విశ్వవిద్యాలయం నుంచి ఫిజియోథెరపీలో బ్యాచిలర్ డిగ్రీ కలిగి ఉండాలని, అభ్యర్థి వయసు 18 సంవత్సరాల నుంచి 44 సంవత్సరాల లోపు ఉండాలని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు జూలై 12న ఉదయం 11 గంటలకు ఒకటవ తరగతి నుంచి 7వ తరగతి స్టడీ సర్టిఫికెట్లు ఒరిజినల్, జిరాక్స్ విద్యార్హత సర్టిఫికెట్లతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు.

నిర్దేశిత ప్రభుత్వ లక్ష్యాలను బ్యాంకర్లు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్

నవ తెలంగాణ-పెద్దపల్లి: నిర్దేశిత ప్రభుత్వ లక్ష్యాలను బ్యాంకర్లు నిబంధనల మేరకు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ హాజరై మాట్లాడారు. పంట రుణాల లక్ష్య సాధనలో 82.56 శాతం సాధించామని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మరింత మెరుగ్గా రైతులకు రుణ సౌకర్యం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ విస్తరణ అధికారులతో కలిసి అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. రైతు రుణాల పై బ్యాంకుల వారీగా అదనపు కలెక్టర్ సమీక్షించారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు మహిళా సంఘాలకు రుణాలు అందించే విధంగా సంబంధిత అధికారులు బ్యాంకర్లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అనంతరం 2023-24కు సంబంధించిన వార్షిక రుణ ప్రణాళిక వివరాలు తెలియజేశారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ సీహెచ్.వెంకటేశ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, వివిధ బ్యాంకు మేనేజర్లు, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మిల్లింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



రైస్ మిల్లులో తనిఖీ నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్

నవతెలంగాణ - సుల్తానాబాద్ రూరల్: మిల్లింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేస్తూ ఎప్పటి కప్పుడు ఎఫ్‌సిఐకు రైస్ డెలివరీ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత రైస్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల గ్రామంలోని గౌరీనాథ్ ఇండస్ట్రీస్, కాట్నపల్లి గ్రామాంలోని కనకదుర్గ ఇండస్ట్రీస్‌లను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖరీఫ్ 2022కు సంబంధించి రైస్ మిల్లింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేస్తూ ఎప్పటి కప్పుడు ఎఫ్‌సీఐకు రైస్ డెలివరీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైస్ మిల్లుకు కేటాయించిన దాన్యం, సరఫరా చేసిన బియ్యం, రైస్ మిల్లులో అందుబాటులో ఉన్న ధాన్యం తదితర వివరాల రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జూలపల్లి తహసీల్దార్ అబూబకర్, శ్రీరాంపూర్ తహసీల్దార్ ధీరజ్, తదితరులు ఉన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి తోడ్పాటు



భవన నిర్మాణ కార్మికులతో సమావేశంలో సీఐ

నవతెలంగాణ - సుల్తానా బాద్: భవన నిర్మాణ కార్మికులకు పోలీస్ శాఖ తోడ్పాటు అందిస్తుందని సుల్తానాబాద్ సిఐ జగదీష్ అన్నారు గురు వారం సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘాలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా సీఐ జగదీష్ మాట్లాడుతూ కార్మికులు కష్టతరమైన పని చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ప్రమాదాలు జరిగితే కుటుంబాలు రోడ్డున పడతాయని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బీమా చేయించుకోవాలని సూచించారు. త్వరలోనే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో మాట్లాడి భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డ్స్‌తోపాటు కార్మికులందరికీ ఇన్సూరెన్స్ తీసుకునేలా ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ ఎస్సైలు విజేందర్, అశోక్ రెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాదిగ జేఏసీ మంథని డివిజన్ అధ్యక్షులుగా బూడిద శంకర్

నవతెలంగాణ - మంథని: మాదిగ జేఏసీ మంథని డివిజన్ అధ్యక్షులుగా బూడిద శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మంథని కాలేజీ గ్రౌండ్‌లో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు అక్కపాక సంపత్ కుమార్ అధ్యక్షతన ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాగారం గ్రామానికి చెందిన బూడిద శంకర్ మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డా.పిడమర్తి రవి ఆదేశాల మేరకు బూడిద శంకర్ ఎన్నిక అయ్యారని అక్కపాక సంపత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బూడిద రాజయ్య, ముత్యాల లింగయ్య, కర్ణ కృష్ణ, బూడిద రాజు, మంథని రాకేష్, నక్క శేఖర్, రాజేశ్వర్ రావు, అక్కపాక సదానందం, నాయకులు పాల్గొన్నారు.



హామీలను నెరవేర్చని మంత్రి కేటీఆర్...
కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

సిరిసిల్ల నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఎల్లారెడ్డిపేట మండలానికి 30పడకల ఆసుపత్రి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సిరిసిల్లలో మహిళా డిగ్రీ కళాశాల మంజూరు చేస్తానని మరిచిపోయారన్నారు. రాజరాజేశ్వర జలాశయం నుండి తొమ్మిదవ ప్యాకేజి కింద మల్కపేట రిజర్వాయర్ నుండి ఎగువ మానేరుకు ఇప్పటివరకు సాగునీరు అందించలేదన్నారు. హామీలు ఇవ్వడం తప్ప వాటిని ఆచరణలో



సమావేశంలో మాట్లాడుతున్న కేకే మహేందర్‌రెడ్డి

చూపించడంలేదన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, చెన్ని బాబు, గంట బుచ్చాగౌడ్‌లు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలి

- పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను విజయవంతం చేయండి
- తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్



డైరీ అందజేస్తున్న యూనియన్ జిల్లా అధ్యక్షుడు

నవతెలంగాణ-ముత్తారం:

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని డిపార్ట్మెంట్లలో ఉన్న 1.72లక్షల పైచిలుకు ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానం తీవ్రమైన నష్టం కలిగిస్తుందని, తక్షణమే సిపిఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్ సీపీఎస్ ఈయూ) జిల్లా అధ్యక్షులు లింగం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. టీఎస్ సిపిఎస్ ఈయు ఆధ్వర్యంలో నిర్వహించనున్న పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ముత్తారం తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె.వరంధన్‌కు ఆయన యూనియన్ డైరీని గురువారం అందజేశారు. ఈ సందర్భంగానాయన మాట్లాడుతూ ఈనెల 16న ప్రారంభమవుతున్న పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలను కలుపుకొని జులై 31 వరకు అన్ని జిల్లాల్లోని ఉద్యోగులందర్నీ సమీకరించాలని, తద్వారా ఉద్యోగులు కోరుకుంటున్నటువంటి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనే ఆకాంక్షను వ్యక్తపరుస్తామన్నారు. జులై 16న సంకల్పయాత్ర జోగులంబ గద్వాల్ జిల్లాలో ప్రారంభమవుతుందన్నారు. పాత పెన్షన్ సాధనే అంతిమ లక్ష్యంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి భవాని, డిప్యూటీ తహశీల్దార్ ఉదయ్, రాజీ రెడ్డి, మదన్ కుమార్, శ్రీధర్, రెవెన్యూ ఉద్యోగులున్నారు.

గోదావరిఖనిలో సాయి చంద్ సంతాప సభ

నవతెలంగాణ-గోదావరిఖని:



నివాళి అర్పిస్తున్న కళాకారులు

తెలంగాణ ఉద్యమ గాయకులు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, అమర కళాకారుడు సాయి చందు సంతాప సభను గోదావరి కళా సంఘాల సమాఖ్య గోదావరిఖని వారి ఆధ్వర్యంలో స్థానిక సింగరేణి ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం స్ఫూర్తి భవన్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి చందు చిత్రపటానికి పూలమాలవేసి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కళా సంఘాల అధ్యక్షులు కనకం రమణయ్య మాట్లాడుతూ అనతి కాలంలోనే సాయి చందు మరణం తెలంగాణ కళా రంగానికి తీరని లోటన్నారు. కార్యక్రమంలో సోగాల వెంకటి, మాధరి శ్రీనివాస్, కాశిపాక రాజమౌళి, ఎల్‌వి రావు, నాగుల శ్రీనివాస్, ధన సింగ్, మేకప్ అంజన్న, సిరిపురం శ్రీనివాస్, తీగల లక్ష్మీనారాయణ, గాయకులు యూసుఫ్, అభినయ, రాజమౌళి, సలిగంటి సంపత్ తదితరులున్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-గోదావరిఖని:



వినతి అందజేస్తున్న నాయకులు

ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టిఎస్‌టియుసి నాయకులు బెక్కం వీరేందర్ అన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం పెద్దపల్లి డిఈవోకు ఆయన వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రభుత్వం ప్రకటించిన మన ఊరు మన బడి కార్యక్రమానికి సముచిత నిధులు కేటాయించి మౌళిక సదుపాయాలు కల్పించాలని, పాఠశాల విద్యాలో ఖాళీగా ఉన్న టీచింగ్, యంఇవో, డిఇవో పోస్టులను వెంటనే భర్తీ చేయాలి, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించాలని, సర్కారు బడులను సత్వరమే పుస్తకాలు, దుస్తులు అందించాలని, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్ట తీసుకురావాలని, పుస్తకాలు, యూనిఫామ్స్ సకాలంలో పంపిణీ చేయాలని కోరారు. వినతి అందించిన వారిలో నాయకులు బి.సురేష్ కుమార్ తదితరులున్నారు.

జనావాసంలో నెమలి

నవతెలంగాణ - గోదావరిఖని:

రామగుండం కార్పొరేషన్ 44వ డివిజన్ గోదావరిఖని పట్టణంలోని జవహర్ నగర్ జనవాసంలో జాతీయ పక్షి నెమలి గురువారం ప్రత్యక్షమైంది. జవహర్ నగర్‌లోని 44వ డివిజన్ కార్పొరేటర్ ఎండి.ముస్తాఫా ఇంటి వద్ద నెమలి కనిపించడంతో అందరూ తిలకించారు. స్థానికుల సహాయంతో నెమలిని పట్టుకున్న కార్పొరేటర్ ఎండి ముస్తాఫా అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చి వారికి అప్పగించారు.

ఔదార్యం చాటిన గోదావరి అర్బన్ బ్యాంక్ సిబ్బంది

నవతెలంగాణ-గోదావరిఖని:



పౌష్టికాహారం అందజేస్తున్న బ్యాంక్ సిబ్బంది

గోదావరి అర్బన్ బ్యాంక్ గోదావరిఖని శాఖ సిబ్బంది తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. గోదావరిఖనిలోని వీర్లపల్లిలో గల ఈశ్వర కృప వృద్ధ ఆశ్రమంలో గోదావరి అర్బన్ బ్యాంక్ పదవ వార్షికోత్సవం సందర్భంగా వృద్ధులకు గురువారం పౌష్టికాహారాన్ని అందజేశారు. ముఖ్య అతిథిగా అర్బన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ వంగల బలరాం రెడ్డి హాజరై ఆశ్రమంలో ఉంటున్న దాదాపు 18 మంది వృద్ధులకు పాలు, బ్రెడ్ ప్యాకెట్లు, వివిధ రకాల పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గోదావరి అర్బన్ బ్యాంక్ సిబ్బంది ఎస్. చంద్రశేఖర్, రాంరెడ్డి, శ్రీధర్, రాకేష్ తదితరులున్నారు.

జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-గోదావరిఖని: భారత మాజీ ఉప ప్రధాని, దివంగత బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా గోదావరిఖనిలో ఆయనకు ఘన నివాళి అర్పించారు. తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, చైర్మన్ నాతరి రాయమల్లు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కుర్మపల్లి సర్పంచ్, మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్, టిబిజికెఎస్ ఆర్జీ-1 జీఎం కమిటీ సభ్యులు వడ్డేపల్లి శంకర్, ఎలక్ట్రికల్ ఏడిఈ శ్రీనివాస్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్ అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 37వ వర్ధంతి కార్యక్రమాన్ని, గోదావరిఖని పట్టణంలోని తెలంగాణ అంబేద్కర్ భవన్‌లో, గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్, మైస రాజేష్ అధ్యక్షతన వేర్వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.



బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి, చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న నాయకులు

భారీగా పటిక పట్టివేత

నవతెలంగాణ-గోదావరిఖని క్రైం:



వివరాలను వెలడిస్తున్న సిఐ

రామగుండం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యైటింక్లయిన్ కాలనీ రాజీవ్ నగర్ తండాకు చెందిన లావుడ్యా రాజేష్ ఇంటిలో గురువారం ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. గుడుంబా తయారీలో ఉపయోగించే పటికను నిల్వచేసి అమ్ముతున్నాడనే పక్కా సమాచారం మేరకు రామగుండం ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో 150 కిలోల పట్టిక లభించిందని రామగుండం ఎక్సైజ్ సిఐ సుంకరి రమేష్ తెలిపారు. పట్టుబడిన వాటిక విలువ 15 వేల రూపాయలు ఉంటుందని చెప్పారు. పట్టికను సీజ్ చేసి, అక్రమ దందా చేస్తున్న లావుడ్యా రాజేష్‌ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్సైలు శారద, విజయభాస్కర్, సిబ్బంది ఖదీర్, ప్రసాద్, శ్రావణ్, నరేష్ తదితరులున్నారు.

బోర్ ఏర్పాటు పనుల ప్రారంభం

నవతెలంగాణ-ముత్తారం:



పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలోని రాంరెడ్డి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న బోరు పనులకు గురువారం గ్రామ సర్పంచ్ సముద్రాల రమేష్ భూమి పూజ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిటిసి అల్లం తిరుపతితోపాటు గ్రామస్తులున్నారు.

ఎమ్మెల్యే కోరుకంటి కృషితో వైద్య కళాశాలలో
సింగరేణి ఉద్యోగుల పిల్లలకు అడ్మిషన్‌లో 5శాతం రిజర్వేషన్

నవతెలంగాణ-గోదావరిఖని:

ఎమ్మెల్యే కోరుకంటి కృషితో వైద్య కళాశాలలో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు అడ్మిషన్‌లో 5శాతం రిజర్వేషన్ అమలుయింది. రామగుండం మెడికల్ కళాశాలలో సింగరేణి కార్మికులు, ఉద్యోగుల పిల్లలకు ఎంబిబిఎస్ సీట్లలో రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. రామగుండం మెడికల్ కాలేజీలో మొత్తం 150ఎంబిబిఎస్ సీట్లు ఉండగా, 23 సీట్లు ఆల్ ఇండియా కోటాకి పోను మిగతా 127ఎంబిబిఎస్ సీట్లలో 5శాతం రిజర్వేషన్ ప్రకారం, అంటే 7సీట్లు సింగరేణి కార్మికులు, ఉద్యోగుల పిల్లలకు కేటాయించడం జరిగింది. ఈ మేరకు జిఓఎంఎస్ నెం:75, తేదీ:04-07-2023 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ సెక్రటరీ ఎస్ఏఎం రిజ్వీ ఉత్తర్వులు జారీ చేసారు. నీట్ మెరిట్ ప్రకారం భర్తీ చేసే ఈ సీట్ల విషయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు పరిగణలోకి తీసుకుంటారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా రామగుండం నియోజకవర్గానికి మెడికల్ కళాశాల కేటాయించాలని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అసెంబ్లీలో ప్రస్తావించారు. ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక, ఐటి శాఖమంత్రి కేటీఆర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు పదేపదే విజ్ఞప్తి చేశారు. ఆయన వినతిని దృష్టిలో పెట్టుకొని, సింగరేణి కార్మికుల పరిస్థితులను అర్థం చేసుకొని జిల్లా కేంద్రం కాకపోయినా సీఎం కేసీఆర్ రామగుండంకు మెడికల్ కళాశాలను కేటాయించారు. ఎమ్మెల్యే చందర్ మెడికల్ కళాశాలలో సింగరేణి కార్మికులు, ఉద్యోగుల పిల్లలకు రిజర్వేషన్ కల్పించాలని, కార్మికులకు ప్రత్యేక వార్డు కేటాయించాలని, కళాశాలకు సింగరేణి పేరు పెట్టాలని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్లారు. దాంతో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న సీఎం కేసీఆర్ ఈమేరకు సింగరేణి కార్మికులు, ఉద్యోగుల పిల్లలకు ఎంబిబిఎస్ సీట్లలో రిజర్వేషన్ కల్పించారు. రిజర్వేషన్ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్, ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుకు ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

ఆదాయపు పన్ను రద్దు ఏమైంది?

- సింగరేణి సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం దోపిడీ చేస్తోంది
- ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య

నవతెలంగాణ - గోదావరిఖని: సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్ను రద్దు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నికలు జరిగి ఆరు సంవత్సరాలు గడిచినా ఇచ్చిన హామీ ఏమైందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య ప్రశ్నించారు. గురువారం సింగరేణి ఆర్జీ 1 ఏరియా లోని జిడికే 11, 2ఏ ఇంక్లయిన్ లలో జరిగిన గేట్ మీటింగ్‌లకు ఆయన హాజరై మాట్లాడారు. సింగరేణి కార్మికులు దేశానికి సైనికులు లాంటి వారని వారికి ఆదాయపు పన్ను ఏంటని, రద్దు చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి సింగరేణి ఎన్నికల్లో టిబిజికేఎస్ యూనియన్ గెలిచిన తర్వాత ఇచ్చిన హామీని మరచిపోయాడన్నారు. కనీసం కోల్ ఇండియాలో కార్మికులకు అలవెన్స్‌లపై ఆదాయపు పన్ను చెల్లిస్తున్నారని, దానిని సింగరేణిలో అమలు చేయించడంలో టిబిజికేఎస్ యూనియన్ వైఫల్యం చెందిందన్నారు. సింగరేణి కార్మికులు కష్టపడి బొగ్గు ఉత్పత్తి చేసి సింగరేణికి లాభాలు తీసుకువస్తే వాటిని రాష్ట్ర ప్రభుత్వం వివిధ స్కీముల పేరుతో దోపిడీ చేస్తున్నదన్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు ఆరేల్లి పోషం, మడ్డి ఎల్లా గౌడ్, రంగు శ్రీనివాస్, మాదన మహేష్, ఎస్.వెంకట్ రెడ్డి, పి.నాగేంద్ర కుమార్, రమేష్ గౌడ్, గంగారపు చంద్రయ్య, చెప్యాల భాస్కర్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న మిర్యాల రంగయ్య

ఓటరు నమోదు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్

జమాతే ఇస్లామి హింద్ పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో ఓటరు నమోదు కేంద్రం గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో చురుకైన భాగస్వా మ్యాన్ని ప్రోత్సహించడానికి, మన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే ప్రయత్నంలో, ఫరాన్ మసీదు సముదాయంలో ఓటర్ ఐడి నమోదు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. జూలై 5 నుండి జూలై 20వరకు నమోదుకేంద్రం పని చేస్తుందని, అర్హులైన పౌరులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.


ఎస్సై సత్యనారాయణకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం

నవతెలంగాణ - ధర్మారం :



మండల కేంద్రానికి నూతన ఎస్సైగా విచ్చేసిన ఎస్సై టి.సత్యనారాయణను లయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం అధ్యక్షులు పి మునిందర్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోర్ టీం ప్రతినిధి సామ ఎల్లారెడ్డి, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ తన్నీరు రాజేందర్, డిస్ట్రిక్ట్ కమిటీ చైర్‌పర్సన్ డాక్టర్ కామని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శినాడెం శ్రీనివాస్, కోశాధికారి వుపులంచ దయానంద్, జాయింట్ సెక్రెటరీ ఎండి ముజాహిద్ పాల్గొన్నారు.

ఓదెల మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే దాసరికి ఆహ్వానం



నవతెలంగాణ - ఓదెల : పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద సర్విక్షేత్రమైన వదల మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా జులై 9న పెద్ద పట్న మహోత్సవం జరగనుంది. ఈ పెద్దపట్న మహోత్సవానికి హాజరుకావాలని గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి ఆలయ పాలకవర్గం ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ మేకల మల్లేష్ యాదవ్,ఆలయ ఈవో సదయ్య, ధర్మకర్తలు ఉన్నారు.

పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడిగా బొట్ల లక్షణమూర్తి

నవతెలంగాణ - ధర్మారం :మండలంలోని బొట్లవనపర్తి గ్రామ పద్మశాలి సేవా సంఘం కమిటీ అధ్యక్షునిగా ఓట్ల దక్షిణామూర్తి ఎన్నికయ్యారు. గురువారం రోజున పద్మశాలి కుల సంఘ సభ్యులు పద్మశాలి సంఘ భవనంలో సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఉప్పులంచ దయానంద్ అధ్యక్షునిగా బొట్ల లక్మణమూర్తి ఉపాధ్యక్షులుగా సిరిపురం కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా బొట్ల సంపత్, సహాయ కార్యదర్శి గా మోర బుచ్చిరాములు, కోశాధికారిగా సిరిపురం వెంకటేశం, సహాయకోశాధికాగా దూస లక్ష్మినర్సయ్య, ప్రచారకార్యదర్శిగా బొట్ల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా చిలువేరు భూమయ్య, క్యాతం నరేష్, క్యాతం హరీష్‌న, నడిమెట్ల రాయమల్లు, బొట్ల సత్యనారాయణ, బొట్ల శంకరయ్య, బొట్ల వెంకటేశంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



బొట్లవనపర్తి గ్రామ నూతన కమిటీ కార్యవర్గం

చిందు కులాలకు ప్రభుత్వం న్యాయం చేయాలి

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ :



ఎమ్మెల్యే దాసరికి వినతిపత్రం అందిస్తున్న చిందు కులస్తులు

తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత చిందు కులం నిరాధరణకు లోను అవుతుందని తెలంగాణ చిందు హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గడ్డం మారుతి ఆవేదన వ్యక్త చేశారు. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన చిందు కులాలను ఆదుకునే బాధ్యతను ప్రభుత్వం చేపట్టాలని గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మారుతి మాట్లాడుతూ చిందు కుల సంఘభవనానికి 500గజాల స్థలాన్ని కేటాయించాలని, దళితబంధు, డబులు బెడ్ రూం ఇండ్లు, మూడు ఎకరాల వ్యవసాయభూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు.

టీడీపీలోకి వైఎస్సార్‌టిపి జిల్లా యువజన అధ్యక్షుడు

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు జ్ఞానేశ్వర్

వైఎస్ఆర్టిపి పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పలకల చంద్రారెడ్డి రాజీనామా చేశారు. తెలుగుదేశం పార్టీ ఐటిడిపి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు హరిక్రిష్ణ ఆధ్వర్యంలో గురువారం టిడిపిలో చేరారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ చంద్రారెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఓదెల మండల యూత్ అధ్యక్షుడు కొలిపాక రాజు ముదిరాజ్ పాల్గొన్నారు.

పది నుంచి పీడీఎస్ బియ్యం పంపిణీ

నవతెలంగాణ - వీర్నపల్లి : వీర్నపల్లి మండలం సీసీఎస్ సూచనల మేరకు పిడిఎస్ బియ్యం పంపిణీ జూలై 10 తేది నుండి పంపిణీ చేస్తారని రేషన్ కార్డు దారులు ప్రజలు అందరు సహకరించాలని తహసీల్దార్ తాఫజుల్ హుసేన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR KARIMNAGAR
ARB.NO. 195 of 2023

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, JAMMIKUNTA Branch, D.Hanumanth Rao S/o Bhoomaiah Aged about 51 Years,R/o. Karimnagar. ... Disputant

A N D

MACHARLA PRIYADARSHINI & others ... Opponents
2. JANGAPALLI MALLAIAH, S/o. RAJALINGU J, aged about 53 years, Occ: General Mazdoor, R/o. Q.NO.T2-405, IB COLONYGODAVARIKHANI, Ramagundam, Peddapalli 505209,TELANGANA.
5.GUMMADI KRISHNA MURTHY, S/o. NARSAIAH G, aged about 46 years, Occ: General Mazdoor, R/o. H.NO.50-175, ALLURISEETHARAMA RAJU NAGAR, RAMAKRISHNAPUR, MANCHERIAL 504301,TELANGANA.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. 27-07-2023 For your appearance. On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR KARIMNAGAR
ARB.NO. 254 of 2022

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager,Husnabad now in Huzurabad-2 merge Branch, D.Hanumanth Rao S/o Bhoomaiah Aged about 51 Years, R/o. Karimnagar .... Disputant

A N D

GANGARAPU MALLESHAM & others ... Opponents
3. SHEELAMPELLI HARIKRISHNA, S/o Janardhan, aged about 33 years, Occ: Artisan Gr-2 O/o TS NPDCL Warangal, R/o.H.No.3-4-184, Sainagar, Karimnagar, Karimnagar,TELANGANA.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. 27-07-2023 For your appearance. On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR KARIMNAGAR
ARB.NO. 201 of 2023

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, JAMMIKUNTA Branch, D.Hanumanth Rao S/o Bhoomaiah Aged about 51 Years, R/o. Karimnagar. ... Disputant

A N D

VEMULA.KALAVATHI & others ... Opponents
2.GUNDLA ARAVIND, s/o. RAMESH G, aged about 24 years, Occ: Jr Mining Engineer, R/o. H.NO.7-6-59, KRISHNA COLONY,JAMMIKUNTA, KARIMNAGAR 505122,TELANGANA.
4. MACHAMALLA SRINIVAS, S/O.RAJAIAH, aged about 38 years, Occ: V.R.O In Revenue Office At Husnabad Karimnagar, R/o. H.NO:4-111, SANGAMWADA, BOMMANAPALLI, CHIGURUMAMIDI- 505472, KARIMNAGAR,TELANGANA.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. 27-07-2023 For your appearance. On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR KARIMNAGAR
ARB.NO. 200 of 2023

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Manager, JAMMIKUNTA Branch, D.Hanumanth Rao S/o Bhoomaiah Aged about 51 Years, R/o. Karimnagar. ... Disputant

A N D

BANDARI RAGHU BABU & others ... Opponents
2. GANGARAPU SURESH, S/O.MALLAIAH, aged about 36 years, Occ: Track MNTR-IV IN SOUTH CENTRAL RAILWAY ATPOTHKAPALLY, R/o. H.NO:1-64/3, MADIPALLY, JAMMIKUNTA- 505122, KARIMNAGAR,TELANGANA.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. 27-07-2023 For your appearance. On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR KARIMNAGAR
ARB.NO. 253 of 2022

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager,Husnabad now in Huzurabad-2 merge Branch,D.Hanumanth Rao S/o Bhoomaiah Aged about 51 Years, R/o. Karimnagar .... Disputant

A N D

Rayabaarapu Suresh & others ... Opponents
3. Pothula Karunakar, S/O. Manikyam, Aged About 32 Years, Occ: Police Constable O/O. Task Force Karimnagar, R/O.Q.No 97, Police Head Quarters, Karimnagar-505469, Karimnagar, Telangana.
4.Vanthadupula Rajaiah, S/O. Odelu, Aged About 47 Years, Occ: Jr Asst O/O. D.I.E.T Neredmet Hyderabad,R/O.H.No. 12-1-1325, Shanthinagar, Lalpet, Secunderabad-500017, Hyd,Telangana.
5. Syed Hidayathulla, S/O. Bhashu, Aged About 39 Years, Occ: Star Travells At Husnabad, R/O. H.No.3-2,Potlapally, Husnabad-505467, Siddipet,Telangana.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. 27-07-2023 For your appearance. On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR KARIMNAGAR
ARB.NO. 198 of 2023

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, JAMMIKUNTA Branch, D.Hanumanth Rao S/o Bhoomaiah Aged about 51 Years, R/o. Karimnagar. ... Disputant

A N D

CHANDUPATLA SRIKANTH & others ... Opponents
1. CHANDUPATLA SRIKANTH, S/o. S/o Chakrapani, aged about: 31years, Occ: Student, R/o.H.NO.9-1-58, EMPLOYEES-COLONY, JAMMIKUNTA, KARIMNAGAR,TELANGANA.
5.ADEPU SRINIVAS, s/o THIRUPATHAIAH A, aged about 45 years, Occ: Police Constable Rps At Kazipet, R/o. H.NO.10-29/1,CHELPUR, SHALAPALLY, HUZURABAD KARIMNAGAR, TELANGANA.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. 27-07-2023 For your appearance. On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR KARIMNAGAR
ARB.NO. 187 of 2023

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, Huzurabad Branch, D.Hanumanth Rao S/o Bhoomaiah Aged about 51 Years, R/o. Karimnagar. ... Disputant

A N D

GADDAM SATHYANARAYANA MURTHI & others ... Opponents
1. Mr. GADDAM SATHYANARAYANA MURTHI, S/o. Rajaiah, aged about: 46years, Occ: Senior Asst In Govt Junior CollegeSaidapur Karimnagar, R/o. H NO.6-5-414, KARKANAGADDA, NAKA CHOWRASTHA ROAD-505001,KARIMNAGAR,TELANGANA.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same.The above dispute is posted on. 27-07-2023 For your appearance. On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR KARIMNAGAR
ARB.NO. 194 of 2023

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, JAMMIKUNTABranch, D.Hanumanth Rao S/o Bhoomaiah Aged about 51 Years, R/o. Karimnagar. ... Disputant

A N D

KOTHAPALLI CHINNA RAJAIAH & others ... Opponents
2.DASARI MAHENDER, S/O.RAJAIAH D, aged about 37 years, Occ: S G T M P Ps At Beerapor, R/o. H.NO.15-2-360, RAMESHNAGAR, GODAVARIKHANI 505206, PEDDAPALLY,TELANGANA.
3. GANDE VINAY, S/O.UPENDER G, aged about 39 years, Occ: S G T M P P S At Chinnaraj Pally, R/o. H.NO.7-4-126,EMPLOYEES COLONY, JAMMIKUNTA 505122, KARIMNAGAR,TELANGANA.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. 27-07-2023 For your appearance. On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR KARIMNAGAR
ARB.NO. 192 of 2023

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Manager, JAMMIKUNTA Branch, D.Hanumanth Rao S/o Bhoomaiah Aged about 51 Years,R/o. Karimnagar. ... Disputant

A N D

HARI SEETHARAMULU & others ... Opponents
6. LEKKALA VEERESHAM, S/O.CHANDRAMOULI L, aged about 46 years, Occ: Mandal Planning And Asst Statidtical Officer AtKamalapur, R/o. H.NO.2-55, DHARMARAM, JAMMIKUNTA 505122, KARIMNAGAR,TELANGANA.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. 27-07-2023 For your appearance. On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATION KARIMNAGAR

ఒక్కఅడుగు ముందుకేయి పది అడుగులు నీతో కలిసి నడుస్తాయి... పది అడుగులు నిన్ను అనుసరిస్తాయి... కదలని అడుగులకై ఆలోచించి నీ అడుగును ఆపకు... అడుగు భవిష్యత్ అయ్యి అభివృద్ధి పథంవైపు నడవాలి. అడుగేయడం అంటే మాటలు కాదు. దానికి మనోబలం కావాలి. ఒకరి అడుగుల్లో అడిగేసి నడవడం సులభమే. కానీ తానే ఓ కొత్త అడుగై నడవడం, ఆ అడుగు సమాజ హితానికై వేయడం, ఆలోచించదగిన విషయం. నేను నా కుటుంబం అన్న స్వార్థపూరిత ఆలోచనలు వదులుకొని నేను నా సమాజం అనే ఆదర్శవంతమైన ఆలోచనలతో అడిగేయడం కొందరికే సాధ్యమవుతుంది. అందులో సమాజ హితైషిగా అడుగులు వేస్తున్న **లొల్ల పావని** ఒకరు.



కాలుష్య రహిత దేశమే లక్ష్యంగా...

సాధారణంగా ఉదయాన్నే లేచి ఇల్లంతా అద్దంలా శుభ్రం చేసుకుంటే తప్ప మనకు ప్రశాంతత ఉండదు. కానీ పావనికి భారతదేశమంతా పడి ఉన్న చెత్తను శుభ్రం చేసి, పచ్చని దేశంగా మార్చాలని కల. కాలుష్య రహిత దేశమే తన లక్ష్యంగా పెట్టుకుంది. "కలలు కనడమే కాదు కలను విశ్వసించాలి. కల కోసం పనిచేయాలి" అంటారు ఆమె. పర్యావరణ పరిరక్షణకై విద్యార్థి దశ నుంచే ఆలోచన మొదలుపెట్టిన ప్రకృతి ప్రేమికురాలు పావని. చిన్నప్పటినుండి ప్రకృతన్నా, పర్యావరణమన్నా ఎంతో ఇష్టం. టపాకాయలు కాల్చడం వల్ల పర్యావరణ కాలుష్యం అవుతుందని తెలుసుకొని చిన్న నాటి నుండి వాటిని కాల్చడం ఆపేసింది. ఎదిగిన తర్వాత పర్యావరణ పరిరక్షణకై "వాప్రా" అనే యంత్ర నిర్మాణానికి పూనుకున్నది.

తల్లి ప్రోత్సాహంతో...

పావని హైదరాబాద్‌లోనే పుట్టి పెరిగింది. తండ్రి బాబి బిఎస్ఎన్ఎల్‌లో పనిచేస్తారు. తల్లి లక్ష్మి టైలరింగ్ చేసేవారు. అలాగే పచ్చళ్ళు కూడా తయారు చేసేవారు. ఆడపిల్ల పుట్టాలని ఇష్టపడి ఆమె పావనిని కన్నది. ఆడపిల్లల పట్ల ప్రత్యేకమైన అభిప్రాయాలు కలిగిన వ్యక్తిత్వం ఆ తల్లిది. అందుకే పావని ఎదగడానికి అడుగడుగున ప్రోత్సాహాన్ని అందించింది. మహిళలు ఆర్థికంగా ఇతరులపై ఆధారపడకూడదని, స్వయంగా తమ కాళ్లపై తామే నిలబడాలని కూతురుకి బోధించేది. పావని అన్నయ్య మణికంఠ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి.

చదువుకునే రోజుల్లోనే...

ఇంజనీరింగ్ చదివేటపుడే పావని ఎకో క్లబ్ పేరుతో స్టూడెంట్స్ ఫోరంను ఏర్పాటు చేసుకుంది. తరగతి గదిలో డస్ట్ బిన్స్ వాడాలని యాజమాన్యాన్ని కూడా అప్రమత్తం చేసింది. కాలేజీ చుట్టుపక్కల ఉన్న గ్రామాలన్నీ తిరిగి ప్లాస్టిక్, చెత్త, ఇతర వ్యర్థాల వల్ల వచ్చే నష్టాలపై అవగాహన కల్పించేది. గ్రామాలలో తన స్నేహితుల సహకారంతో అవగాహన శిబిరాలు కూడా ఏర్పరిచింది. చెత్త బుట్టలు పంపిణీ చేసింది. అయినా ప్రజల్లో చైతన్యం రాలేదు. చెత్త బుట్టల వినియోగం కూడా జరగలేదు.

చెత్తను ఎరువుగా మార్చాలని

అప్పుడు పావనిలో ఆలోచన మొదలైంది. చెత్తను సేకరించడం కన్నా చెత్తని ఎరువుగా మారిస్తే తిరిగి అది ఉపయుక్తమౌతుంది కదా! అన్న ఆలోచన తల్లితో పంచుకుంది. తల్లి ప్రోత్సహించింది. వ్యర్థాలను ఎరువుగా మార్చే యంత్రాలపై అవగాహన పెంచుకుంది. తనే స్వయంగా కంపోస్టు తయారు చేసే యూనిట్లను తయారు చేసి తోట పని చేసే వారికి ఉచితంగా అందించింది. వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకొని తిరిగి మెరుగైన యంత్ర నిర్మాణానికి పూనుకుంది. ఇంజనీరింగ్ తర్వాత ఎంబీఏ చేస్తూనే "వప్రా"





కంపోస్ట్ ఎరువులు తయారు చేసే యంత్రానికి పురుడు పోసింది. ఇది వారం రోజుల్లోనే ఆహార వ్యర్థాలను కంపోస్ట్‌గా తయారు చేస్తుంది. దీనికి స్నేహితుడు సిద్ధిష్ సహకారం తీసుకుంది. "ఫ్యూచర్ స్టెప్" ఎంటర్‌ప్రైజెస్ అనే పేరుతో కంపెనీని ప్రారంభించింది.



పాఠాలు నేర్చుకుంది

వాప్రా పేరుతో చెత్తని ఎరువుగా మార్చే యంత్రం, ఆర్గానిక్ మైక్రోబియా లిక్విడ్స్, గ్రీన్ మిక్స్ పౌడర్ తయారు చేసి మార్కెటింగ్ చేసింది. దీనిపై ప్రజల్లో అవగాహన కలిగించింది. మెల్లిమెల్లిగా వ్యాపారం ఊపందుకుంది. అయితే అనేక సంక్షోభాలు కూడా ఎదుర్కొంది. వ్యర్థాలకు సరైన జవాబు చూపకపోతే తన చదువు వృధా అనుకున్నది. అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకున్నది. మరింత ప్రొఫెషనలిజం కోసం వి హబ్‌ను సంప్రదించింది. ఆమె ఆలోచనలు నచ్చి ఇంక్యుబేషన్ కార్యక్రమానికి ఎంపిక చేశారు వారు. వి హబ్ ఒక మెంటల్‌ను కూడా కేటాయించింది. వారి సహకారంతో మార్కెటింగ్, సోషల్ మీడియా తదితర అంశాలపై పట్టు సాధించింది. దాంతో వ్యాపారం 14 రాష్ట్రాలకు విస్తరించింది.

మహిళలే ఎక్కువ

కంపెనీలో అత్యధిక శాతం మహిళలే పనిచేస్తున్నారు. ప్రతి మహిళ ఎంతో కొంత ఆర్థిక పరిస్థితులు కలిగి ఉండి తన కాళ్ళపై నిలబడాలన్నది పావని ఆలోచన. భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత పర్యావరణాన్ని అందించాలన్నది ఆమె లక్ష్యం. ప్రతి ఇంటిలోని వ్యర్థపదార్థాలను రీసైకిలింగ్ చేసి కంపోస్ట్‌గా మార్చాలన్నది ఆమె కల. వాప్రాను ప్లాస్టిక్‌తో రూపొందించాలన్నది వీరి ఆశయం. ప్రతి ఒక్కరూ చెత్త బయట వేయకండి. ఆ చెత్తను రీసైకిల్ చేసి కంపోస్ట్‌గా మార్చడానికి ప్రయత్నించండి. కంపోస్టు సులువుగా చేసే ప్రక్రియ కోసం www.vapracomposting.in ని సంప్రదించండని పావని కోరుకుంటుంది.

- డాక్టర్. శారదా హన్మాండ్లు
sharadahanmandlu@gmail.com

పర్యావరణానికి మేలు చేసేవే

పావని కంపెనీ ద్వారా ఉత్పత్తి చేయబడే ప్రొడక్ట్స్ అన్ని కూడా పర్యావరణానికి మేలు కలిగించేవే. పంట చేతికొచ్చాక మిగిలిన కర్రను కాల్చకుండా నేరుగా ఎరువుగా మార్చేందుకు వాప్రా బ్రౌన్ లిక్విడ్‌ను ప్రవేశపెట్టింది. వంటింటి చెత్తను వారం రోజుల్లో కంపోస్టుగా మార్చేందుకు వాప్రా హోమ్ కంపోస్టింగ్ కిట్‌ను అందుబాటు లోకి తెచ్చింది. గేటెడ్ కమ్యూనిటీ కోసం సొసైటీ కంపోస్టు మిషన్, డస్ట్ బిన్‌లోని చెత్తను ఎరువుగా మార్చే గ్రీన్ మిక్స్ పౌడర్, ఆర్గానిక్ వ్యర్థాల నుంచి తయారుచేసిన ప్లాంట్ ఫీట్ కంపోస్ట్‌ను విక్రయిస్తున్నది.



ఇవి తీసుకుంటే...

వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. రుతుపవనాల రాక కాస్త ఆలస్యమవ్వడంతో నిన్న మొన్నటి వరకు వేసవి తాపం ప్రభావం చూపించింది. ప్రస్తుతం వాతావరణం కాస్త చల్లగానే ఉంది. అయితే వేడి నుండి చల్లదనానికి వాతావరణం మారడంతో శరీరంలోనూ కొన్ని మార్పులు చోటుచేసుకుంటాయి. చిన్న చిన్న ఇన్‌ఫెక్షన్‌లు శరీరంపై ప్రభావం చూపిస్తాయి. వాటి నుంచి ఉపశమనం పొందాలంటే కొన్ని చిట్కాలు పాటించాలి. అవేంటో చూద్దాం.



- పసుపు పాలు చక్కని ఔషధం. ఇది యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్‌గా పని చేస్తుంది. పసుపు పాలను తీసుకుంటే జలుబు వంటి సమస్యలు దరిచేరవు.
- ఉసిరికాయ కొందరు నేరుగా తింటే మరికొందరు జ్యూస్ చేసుకొని తాగుతారు. ఉసిరిని ఎలా తిన్నా ఆరోగ్యానికి మంచిదే. యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉండడం వల్ల శీతాకాలంలో ఉసిరి ఎంతో మేలు చేస్తుంది.
- నెయ్యి తక్షణ శక్తిని అందిస్తుంది. క్రమం తప్పకుండా ఆహారంలో నెయ్యి తీసుకుంటే ఎంతో మంచిది. అయితే కొందరికి ఇందులో మినహాయింపు ఉంటుంది.
- బెల్లంలో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. బెల్లం తినడం వల్ల దగ్గు, జలుబు సమస్యలు దరిచేరవు.
- చల్లని వాతావరణంలో నువ్వులు తింటే శరీరానికి లోపలి నుంచి వేడి అందుతుంది. రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది.

ఇలా చేయొద్దు...



యుక్త వయసు అమ్మాయిలంటే ఎప్పుడూ ఎంతో సంతోషంగా వుంటారు. ఈ మధ్య కాలంలో ఏదో టెన్షన్ ఫీలవుతూ, ఆందోళనగా కనిపిస్తున్నారని మానసిక నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అందుకు ముఖ్య కారణం ప్రతి చిన్న విషయాన్ని ఆలోచించడమేనని, దీని వల్ల తీవ్ర ఒత్తిడి, మానసిక ఆందోళన చెందుతున్నారని వారు స్పష్టం చేశారు. అటువంటి వారు ఆనందం, ఉత్సాహం, బాధ.. ఏది కలిగినా దాన్ని పట్టలేరని భావోద్వేగాల్ని అదుపులో ఉంచుకోలేనప్పుడు ఇలాంటి పరిస్థితి ఏర్పడుతుందంటున్నారు.

- జీవితమన్నాక మంచీ చెడూ, ఆనందం, విషాదం వంటివి సహజమే కదా అనుకుని, వాటిని అదుపులో ఉంచుకునేందుకు ప్రయత్నం చేయాలని సూచిస్తున్నారు. సమస్య చిన్నది కావచ్చు, పెద్దది కావచ్చు, ఎవరికి వారే తీవ్రంగా ఆలోచించి, భయపడటం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదంటున్నారు. ఆందోళనతో నిర్ణయాలు తీసుకోవడం వల్ల మరిన్ని చిక్కుల్లో పడే అవకాశం ఉందని, ఆ విషయాన్ని అమ్మకో, నాన్నకో, స్నేహితురాలికో చెప్తే ఓ మంచి మార్గం దొరుకుతుందని సలహా ఇస్తున్నారు.
- కొన్ని సందర్భాలలో తెలియని ఆందోళన, ఒత్తిడి ఏర్పడుతుంది. అటువంటి సమయాల్లో మిమ్మల్ని ఎవరూ అర్థం చేసుకోవడం లేదు అనిపిస్తుంది. అయితే అది సహజమేనని గుర్తించండి. అసలు ఏం కావాలీ, ఏం కోరుకుంటున్నారన్న విషయంపై స్పష్టత తెచ్చుకోండి. అవతలి వారు మీ మాటను పట్టించుకోవడం లేదనుకోవడం కంటే మీరు ఆ విషయాన్ని వాళ్లకి అర్థమయ్యేంత బాగా చెప్పలేకపోయారని అనుకోండి. మీ మాటల్ని ఎవరూ సమర్థించకపోవడానికి ఇతర కారణాలేమైనా ఉన్నాయా అని సానుకూల దృక్పథంతో ఆలోచించండి.
- ఏ విషయంలోనైనా పోటీతత్వం ఉండాలి. కానీ అది ఆరోగ్యకరంగా ఉండాలన్న ప్రాథమిక నియమాన్ని మరిచిపోవద్దు. అవతలి వారి విజయాలను చూసినప్పుడు, వారి నుంచి ఏం నేర్చుకోవాలా అని ఆలోచించాలి. అప్పుడే ముందడుగు వేయగలుగుతారు.

జల్.. జంగల్.. జమీన్ కల సాకారం

(మొదటిపేజీ తరువాయి)

సంక్షేమంలో దేశంలోనే ముందు వరుసలో ఉందన్నారు. కొమురం భీమ్ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆయన పేరుతో కొమురం భీమ్ జిల్లాను ఏర్పాటు చేసుకున్నామన్నారు. అదే స్ఫూర్తితో గిరిజనులకు 6శాతం ఉన్న రిజర్వేషన్లను 10శాతానికి పెంచినట్టు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాలను మెరుగుపరచడంతోపాటు ఇంటింటికీ సాగునీరు, విద్య, వైద్యం చేరువ చేశామన్నారు. రాష్ట్రంలో లక్ష 50మంది గిరిజనులకు 44.6లక్షల ఎకరాలపై భూమి హక్కు పత్రాలు ఇచ్చామని, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 1,614మంది రైతులకు 2,850ఎకరాలపై యాజమాన్య హక్కు పత్రాలను అందిస్తున్నట్టు వివరించారు. ఎస్సీ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. గిరిజనుల గడప గడపకూ సంక్షేమ ఫలాలను తీసుకెళ్లి అన్ని రంగాల్లో వారు ఎదిగేందుకు దోహదం చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు, పవర్‌లూమ్ టెక్స్‌టైల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ గూడూరి ప్రవీణ్, కలెక్టర్ అనురాగ్ జయంతి, జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, సెస్ చైర్మెన్ చిక్కాల రామారావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

త్వరలో ధరణి ఫైల్స్

15 తర్వాత బయటపెడతామని వెల్లడించారు.

కాంగ్రెస్ భూమి డిక్లరేషన్‌లోని కీలక అంశాలివే...

- లక్షల మంది రైతులు పడుతున్న ఇబ్బందులను దష్టిలో పెట్టుకొని ధరణిని రద్దు చేసి దీని స్థానంలో భూమి వాస్తవ పరిస్థితికి అద్దంపట్టి, తప్పులు లేని, అందరికీ అందుబాటులో ఉండే కొత్త కంప్యూటర్ రికార్డును రూపొందిస్తాం.
- ఇప్పుడున్న రికార్డు సమస్యలను అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి పరిష్కరిస్తాం.
- నిషేధిత జాబితా లో చేర్చిన పట్టా భూములను కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన 100 రోజుల్లోగా తొలగిస్తాం.
- అన్ని రకాల భూముల సమగ్ర సర్వే చేసి కొత్త రికార్డులు రూపొందిస్తాం. వ్యవసాయ భూములకు, ఇంటి స్థలాలకు కొత్త పట్టాలు ఇస్తాం. భద్రమైన హక్కులు కల్పిస్తాం.
- కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత జరిగే తొలి శాసన సభా సమావేశంలోనే కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం రూపొందించిన ముసాయిదా మేరకు టైటిల్ గ్యారంటీ చట్టం చేసి ప్రభుత్వమే భూమి హక్కులకు పూర్తి హామీ ఇచ్చే వ్యవస్థను తెస్తాం.
- వందకు పైగా ఉన్న భూచట్టాల స్థానంలో ఒకే భూమి చట్టం తెస్తాం.
- కౌలుదారులకు రుణ అర్హత కార్డులు ఇచ్చేందుకు ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన అధీకత సాగుదారుల చట్టాన్ని అమలు చేస్తాం.
- కాంగ్రెస్ తెచ్చిన భూ సంస్కరణల ద్వారా ఇప్పటి వరకు పేదలకు పంచిన పాతిక లక్షల ఎకరాల భూములపై సంపూర్ణ హక్కులు కల్పిస్తాం.
- 2006లో కాంగ్రెస్ తెచ్చిన అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేసి అర్హులందరికీ పోడు భూములకు పట్టాలు ఇస్తాం.
- కేంద్రం లో అప్పటి యూపీఏ ప్రభుత్వం తెచ్చిన భూసేకరణ చట్టాన్ని యథాతథంగా అమలు చేస్తాం. రైతుల అనుమతి లేకుండా భూములు సేకరించం. అసైన్డ్ భూములకు, పోడు భూములకు కూడా పట్టా భూములతో సమానంగా నష్ట పరిహారం చెల్లిస్తాం. ఇప్పటి వరకు అలా నష్ట పరిహారం రాని వారికి న్యాయం చేయడానికి రిటైర్డ్ జడ్జి ఆధ్వర్యం లో కమిషన్ ఏర్పాటు చేస్తాం.
- భూపరిపాలన వ్యవస్థను బలోపేతం చేస్తాం. గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు సిబ్బందిని నియమించి రైతులకు హక్కుల చిక్కులు లేకుండా చేస్తాం.
- భూ సమస్యల పరిష్కారానికి జిల్లాకొక భూమి ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తాం.

తెలంగాణ హైకోర్టు సీజేగా అలోక్ అరదే

(మొదటిపేజీ తరువాయి)

న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ , జస్టిస్ సంజీవ్ ఖన్నాలతో కూడిన కొలీజియం ఆమోదించిన తీర్మానాలను బుధవారం రాత్రి అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశారు. కర్నాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరదే తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ,బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ధీరాజ్ సింగ్ ఠాకూర్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియామకానికి సిఫారసు చేసింది. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సునీతా అగర్వాల్‌ను గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, గుజరాత్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆశిష్ జె దేశాయ్‌ను కేరళ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, ఒడిశా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుభాసిస్ తలపాత్రను అదే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సిద్ధార్థ్ మృదుల్‌ను మణిపూర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయను బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించేందుకు సిఫారసు చేశారు. వీరి నియామకానికి సంబంధించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలపాల్సి ఉంది

జస్టిస్ అలోక్ అరదే నేపథ్యం

జస్టిస్ అలోక్ అరదే 1964లో అప్పటి మధ్యప్రదేశ్‌లోని రాయ్‌పూర్‌లో జన్మించారు. 1988లో జబల్‌పూర్‌లోని మధ్యప్రదేశ్ హైకోర్టులో ప్రాక్టీస్ ప్రారంభించారు. 2007లో సీనియర్ న్యాయవాదిగా నియమితులయ్యారు. 2009లో అక్కడి హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

2016 సెప్టెంబర్ 16 జమ్మూకాశ్మీర్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2018 మే 11న జమ్మూ కాశ్మీర్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. 2018 నవంబర్ 17 నుంచి కర్నాటక హైకోర్టు న్యాయమూర్తిగా కొనసాగుతున్నారు. కర్నాటక హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా కూడా పనిచేశారు. తాజాగా తెలంగాణ హైకోర్టు సిజెగా జస్టిస్ అలోక్ అరదేను కొలీజియం సిఫారసు చేసింది.

జస్టిస్ ధీరజ్ సింగ్ నేపథ్యం

జమ్మూకాశ్మీర్‌కు చెందిన జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ 1964 ఏప్రిల్ 25న జన్మించారు. 1989 అక్టోబర్ 18న ఆయన బార్ కౌన్సిల్ ఆఫ్ ఢిల్లీలో, తరువాత బార్ కౌన్సిల్ ఆఫ్ జమ్ము కాశ్మీర్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 2011లో సీనియర్ న్యాయవాదిగా పదోన్నతి పొందారు. 2013 మార్చి8న జమ్మూకశ్మీర్ హైకోర్టుకు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన 2022 జూన్ 10 నుంచి ముంబాయి హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 9న జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌ను మణిపూర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. అయితే ఆ సిఫార్సు కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉండటంతో, దాన్ని కొలీజియం రద్దు చేసింది. తాజాగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సీజేగా జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌ను సిఫారసు చేసింది.

కమ్యూనిస్టులతో కయ్యం వద్దు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న భూ కబ్జాకోరులను వదిలిపెట్టి పేదలు తలదా చుకునేందుకు సర్కార్ భూముల్లో గుడిసెలేసుకుంటే...వారి పై కేసులు పెడుతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. పేదల పక్షాన పోరాడుతున్న కమ్యూనిస్టులతో కయ్యం వద్దనీ, అవసరమైతే పేదల కోసం మీరో మేమో తెల్చుకునేందుకు సిద్ధమని సర్కారుకు హెచ్చరించారు. హైదరాబాద్ నగరంలో 14వందల మురికి వాడలున్నాయనీ, వాటిని 'స్లమ్స్' అంటూ ఉచ్చరించటానికి ఈ సర్కారుకు సిగ్గు అనిపించటం లేదా? అని ప్రశ్నించారు. ఇండ్లు లేని వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. 'భూదాన్ భూముల్లో గుడిసేలుసుకున్న పేదలకు పట్టాలు' ఇవ్వాలంటూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ 75ఏండ్ల స్వతంత్ర దేశంలో కోట్లాది మందికి కనీసం తలదాచుకునేందుకు చోటు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరోక్షంగా పన్నుల రూపంలో పేదలనుంచి వసూలు చేసిన డబ్బునంతా సంపన్నులకు ఖర్చు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనూ అదే పరిస్థితి ఉందని చెప్పారు. ప్రభుత్వం వాగ్దానాలు చేయటం కాదనీ, వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేదల బాధలు పట్టని ప్రభుత్వం ఉంటే ఎంత?చస్తే ఎంతని మండిపడ్డారు. మునుగోడు ఉప ఎన్నికల్లో తమ మద్దతు వల్లనే ప్రభుత్వం నిలబడిందని గుర్తుచేశారు. భూదాన్ బోర్డ్ భూములను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నంచే వారికి పోలీసులు మద్దతుగా నిలుస్తున్నారని, పేదలు గుడిసెలు వేసుకుంటే మాత్రం కేసులు పెడుతున్నారన్నారు. ఈ పద్దతి మార్చుకోకపోతే.. 'మీరో మేమో తేల్చుకుంటామ'ని హెచ్చరించారు. 58 జీవో ప్రకారం ప్రతి గుడిసెకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎర్రజెండాను తక్కువ చెయ్యొద్దని సూచించారు. ప్రభుత్వం చేసే వాగ్దానాలను జీవో రూపంలో ఇవ్వాలనీ, అప్పుడే ప్రజలు విశ్వసిస్తారని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాషా తెలిపారు. అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామంటూ చెబుతున్న ప్రభుత్వం, మురికివాడలను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. మురికివాడల్లో మాత్రమే డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించారనీ, పేదల దగ్గర దళారులు డబ్బులు తీసుకొని ఇళ్లను కేటాయించారని విమర్శించారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పరోక్ష పన్నుల ద్వారా ప్రజల రక్తాన్ని జలగల్లాగా పీలుస్తున్నాయన్నారు. ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న తమపై కేసులు పెడుతున్నారనీ, కేసులు కమ్యూనిస్టులకు కొత్త కాదన్నారు. పాలకులు మారినా ప్రజల బతుకుల్లో మార్పుల రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నాకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి.నరసింహ అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్, పశ్య పద్మ, ఎన్.బాలమల్లేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల వల్లే అవార్డులు

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జీపీ కార్మికులు గురువారం సమ్మెలోకెళ్లారు. విధులను బహిష్కరించి ఎంపీడీవో కార్యాలయాల ఎదుట దీక్షలు ప్రారంభించారు. ఖమ్మం జిల్లా బోనకల్, ఎర్రుపాలెం మండల ఎంపీడీవో కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికుల దీక్షలను పాలడుగు భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల కృషి వల్లే రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక అవార్డులు పొందగలిగిందని చెప్పారు. అటువంటి కార్మికులను పర్మినెంట్ చేయకుండా.. వేతనాలు పెంచకుండా సీఎం కేసీఆర్ తీవ్రం నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. మల్టీ పర్పస్ విధానం రద్దు చేసి.. 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు ఆందోళన కార్యక్రమాలు చేపట్టినా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. జీవో 60 ప్రకారం పంచాయతీ సిబ్బందికి రూ.19,500 కనీస వేతనం అమలు పరచాలని డిమాండ్ చేశారు. చింతకానిలో సీఐటీయూ జిల్లా నాయకులు ఎర్ర శ్రీకాంత్ జీపీ కార్మికులకు పూలమాలలేసి దీక్షలను ప్రారంభించారు. కొణిజర్లలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వై.విక్రమ్ దీక్షలను ప్రారంభించారు. ముదిగొండలో కార్మికులు భారీ ర్యాలీ చేపట్టారు. మధిరలో టీడీపీ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి రామనాథం సంఘీభావం తెలిపారు. తల్లాడలో సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు దీక్షలను ప్రారంభించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట జేఏసీ జిల్లా కన్వీనర్ ఏజే రమేష్, సీఐటీయూ జిల్లా నాయకులు ఎంబి నర్సారెడ్డి దీక్షను ప్రారంభించారు. మణుగూరులో ఐఎఫ్‌టీయూ నాయకులు సంఘీభావం తెలిపారు. చర్లలో కేవీపీఎస్, మహిళా సంఘం, ఆటో యూనియన్ సంఘీభావం తెలిపాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సమ్మెలో భాగంగా తొలి రోజు కలెక్టరేట్ల వద్ద నిరసన చేపట్టారు. ఆదిలాబాద్ జిల్లాలోని కలెక్టరేట్ వద్ద చేపట్టిన సమ్మెలో తెలంగాణ గ్రామ పంచాయతీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు సుధాకర్ మాట్లాడారు. కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లా కేంద్రాల్లోనూ పంచాయతీ కార్మికులు విధులు బహిష్కరించారు.మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ కార్మికులు సమ్మెచేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ.. నెల నెలా జీతాలు చెల్లించాలని, మల్టీపర్పస్ పని విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలంలో శ్రీశైలం ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. చేవెళ్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు. శంకర్‌పలిలో ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. షాబాద్‌లో బాబు జగ్జీవన్‌రాం విగ్రహానికి నివాళి అర్పించారు. మంచాల, యాచారం మండలాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల ఎదుట పంచాయతీ కార్మికుల దీక్షల్లో రంగారెడ్డి జిల్లా జేఏసీ చైర్మెన్ గ్యార పాండు పాల్గొని మాట్లాడారు. తాండూర్ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట దీక్ష చేపట్టారు.యాదాద్రిభువనగిరి జిల్లా పోచంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి సమ్మెకు మద్దతు తెలిపారు. నల్లగొండ జిల్లా కేతెపల్లి మండలం కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. నల్లగొండ ఎంపీడీవో ఆఫీస్ ముందు కార్మికుల నిరవధిక సమ్మె ప్రారంభించారు. పెద్దవూరలో గ్రామపంచాయతీ కార్మికులు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సూర్యాపేట జిల్లా మునగాల మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. జనగామ జిల్లా పరిషత్, ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ సిబ్బంది, కార్మికులు నిరసన తెలిపారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో మండల పరిషత్ కార్యాలయం ఎదుట సమ్మె ప్రారంభించారు. సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లోని మండల కేంద్రాల్లో కార్మికులు టెంట్ వేసుకుని సమ్మె చేశారు. వీరికి సీఐటీయూ నాయకులు మద్దతు తెలిపారు.

19న అఖిలపక్ష సమావేశం

(మొదటిపేజీ తరువాయి)

జరిగే అవకాశం కనిపిస్తోంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈ నెల 20 నుంచి ఆగస్టు 11 వరకు జరుగుతాయి. ఈ సమావేశాల్లో యూసీసీతోపాటు మరికొన్ని కీలక బిల్లులను ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు, దేశ రాజధాని నగరం ఢిల్లీ ప్రభుత్వ సవరణ ఆర్డినెన్స్‌లను ప్రవేశపెట్టవచ్చు. యూసీసీపై జులై 3న జరిగిన పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశంలో కాంగ్రెస్, డీఎంకే పార్టీలు.. ఉమ్మడి పౌర స్మృతికి వ్యతిరేకంగా స్పష్టమైన వైఖరిని ప్రదర్శించాయి. బీజేపీ నేత, పార్లమెంటరీ ప్యానెల్ చైర్మెన్ సుశీల్ కుమార్ మోడీ మాట్లాడుతూ ఈశాన్య రాష్ట్రాలు, గిరిజన ప్రాంతాలకు దీని నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. రాజ్యాంగంలోని 6వ షెడ్యూలు, అధికరణ 371 ప్రకారం వీరికి రక్షణ ఉందని తెలిపారు. యూసీసీపై లీగల్ అఫైర్స్ డిపార్ట్‌మెంట్, లెజిస్లేటివ్ డిపార్ట్‌మెంట్, లా కమిషన్ అభిప్రాయాలను ఈ ప్యానెల్ స్వీకరించింది.

అందరూ థెరపిస్టులే

(మొదటిపేజీ తరువాయి)

సదరు మహిళకు ఒక సందేశం రావటం గమనార్హం.

మానసిక ఆరోగ్యం గురించి బహిరంగ చర్చలకు దూరంగా ఉన్న సమాజంలో థెరపీ కీలకంగా మారింది. అయితే, ఇలాంటి తరుణంలో ఆన్‌లైన్ సెషన్‌లు అతిపెద్ద వద్ధిని సాధించాయి. అనేక ఫోన్ యాప్‌లు, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్, వ్యక్తిగత వెబ్‌సైట్లు, క్లినిక్‌లు వంటి వేదికలు కౌన్సెలింగ్ సేవలను అందిస్తున్నాయని నిపుణులు చెప్పారు. ప్రభావశీలురు కూడా చికిత్సకులుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఇది సమాజంలోని ప్రజల ఆరోగ్యంపై దుష్పరిణామాలను చూపే అవకాశమున్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

థెరపిస్టులుగా వ్యవహరిస్తున్న వ్యక్తుల టాక్ సెషన్‌లు, లిజనింగ్ లేదా లైఫ్ కోచింగ్ వంటి పదాలను ఉపయోగించే కౌన్సెలింగ్ వ్యాపారం విస్తరిస్తున్నది. మానసిక వ్యాధుల పట్ల అవగాహన పెరగడం వల్ల ఈ సేవలకు డిమాండ్ పెరిగింది. కానీ వైద్య వృత్తికి భిన్నంగా, కౌన్సెలింగ్ ఫీల్డ్ ప్రస్తుతం తాత్కాలిక ప్రమాదకరమైన దశలో ఉన్నదనీ, దీనిపై సరైన నియంత్రణ లేదని ఆరోగ్య నిపుణులు, విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. " కేవలం మాస్టర్స్ డిగ్రీ లేదా షార్ట్ బ్రిడ్జ్ కోర్సు ఉన్న దాదాపు ఎవరైనా థెరపిస్ట్‌గా మారవచ్చు. ఇది తమను తాము కౌన్సెలర్లుగా చెప్పుకునే అర్హత లేని వ్యక్తుల ప్రవేశానికి దారి తీస్తుంది" అని చెపుతున్నారు. "వ్యవస్థ చాలా విచ్ఛిన్నమైంది. సోషల్ మీడియా కారణంగా, ప్రతి వ్యక్తి థెరపిస్ట్ అని చెప్పుకుంటున్నారు. అది మరింత దారుణం. అర్హత లేని, అసమర్థ థెరపిస్ట్‌ల వద్దకు వెళ్లి ఇప్పుడు తిరిగి థెరపీకి వెళ్లాలని కోరుకోని వ్యక్తులు ఉన్నారు "అని నోయిడా, ఢిల్లీలో కేంద్రాలను నిర్వహిస్తున్న 'ఐ యామ్ వెల్‌బీయింగ్ ఆర్గనైజేషన్' వ్యవస్థాపకురాలు ఆకాంక్ష చండేలే చెప్పారు.

నవచిత్రం

మెప్పించే ఫైర్ మాస్ ఎంటర్‌టైనర్



చిరంజీవి



చిరంజీవి, మెహర్ రమేష్ కాంబినేషన్‌లో రూపొందుతున్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోళా శంకర్'. ఇటీవలే ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. తాజాగా చిరంజీవి తన డబ్బింగ్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా డబ్బింగ్ స్టూడియోలో దిగిన కొన్ని ఫోటోలను చిరు తన అభిమానులతో షేర్ చేసుకున్నారు.సినిమా రూపుదిద్దుకున్న తీరు చాలా ఆనందంగా ఉంది. ఈ ఫైర్ మాస్ ఎంటర్‌టైనర్ ఖచ్చితంగా ప్రేక్షకులందరినీ ఆకట్టు కుంటుంది. మీ క్యాలెండర్‌లను మార్క్ చేసుకోండి. థియేటర్స్‌లో కలుద్దాం. భోళాశంకర్ ఆగస్టు 11' అని ట్వీట్ కూడా చేశారు మెగాస్టార్. ఇటీవలే విడుదలైన ఈ చిత్రం టీజర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సినిమాలోని ఫస్ట్ సింగిల్ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. మిగిలిన పాటలు ఒకదాని తర్వాత ఒకటి విడుదలౌతాయి. మహతి స్వర సాగర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు. అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఆగస్టు 11న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ చిత్రంలో తమన్నా, కీర్తి సురేష్, సుశాంత్, రఘు బాబు, మురళీ శర్మ, రవిశంకర్, వెన్నెల కిషోర్, తులసి, సురేఖా వాణి, శ్రీ ముఖి, హైపర్ ఆది, వైవా హర్ష, ప్రదీప్, అనీ, బిత్తిరి సత్తి, సత్య, గెటప్ శ్రీను, వేణు టిల్లు, తాగుబోతు రమేష్, రష్మి గౌతమ్, ఉత్తేజ్, వీర్, షావర్ అలీ, తరుణ్ అరోరా తదితరులు ఇతర ముఖ్య పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి డీవోపీ: డడ్లీ, ఎడిటర్: మార్తాండ్ కె వెంకటేష్, ప్రొడక్షన్ డిజైనర్: ఏఎస్ ప్రకాష్, కథా పర్యవేక్షణ: సత్యానంద్, డైలాగ్స్: తిరుపతి మామిడాల, ఫైట్ మాస్టర్స్: రామ్-లక్ష్మణ్, దిలీప్ సుబ్బరాయన్, కాచే కంపాక్డీ.

సొంత కథలా ఫీల్ అవుతారు



ఎస్‌కెఎన్


ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య ప్రధాన పాత్రధారులుగా నటించిన చిత్రం 'బేబీ'. 'కలర్ ఫోటో'ని ప్రొడ్యూస్ చేసిన సాయి రాజేష్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఫీల్ గుడ్ లవ్ స్టోరీ ఈనెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తన పుట్టిన రోజు సందర్భంగా నిర్మాత ఎస్‌కేఎన్ మీడియాతో మాట్లాడుతూ, 'ఈ సినిమా హై ఇంటెన్స్ ఎమోషనల్ ప్రేమ కథ. సంగీతం కూడా చాలా బాగుంటుంది. ఈ మధ్య కాలంలో ఈ స్థాయి చిత్రాలలో బెస్ట్ మ్యూజిక్ అని చెప్పొచ్చు. సీన్స్, డైలాగ్స్ చాలా కొత్తగా ఉంటాయి. ప్రతి ఒక్కరు.. ప్రతి ప్రెస్‌మీట్‌లో కొత్తదనం అనే పదం వాడి చాలా పాతది చేశారు. కానీ నేను గర్వంగా చెబుతున్నా. ఈ సినిమాలో ఇది వరకు చూడని సీన్లు.. చూడని పరిస్థితులు ఉన్నాయి. ఆ పరిస్థితులను దర్శకుడు తీర్చిదిద్దిన విధానం నచ్చింది. ప్రధాన పాత్రలైన ముగ్గురు మధ్య జరిగే సీన్లలో కొత్త అప్రోచ్ ఉంటుంది. ఇంటర్వెల్ ముందు పెద్ద షాక్ ఉంటుంది. ఈ షాక్ నచ్చే సినిమాను నేను సోలోగా ప్రొడ్యూస్ చేయాలని ఫిక్స్ అయ్యా. డైరెక్టర్ మారుతి కూడా ఈ సినిమాలో ఓ పార్ట్‌నర్. ఈ సినిమాను నా స్టోరీ అని చాలా మంది ఆడియన్స్ కనెక్ట్ అవుతారు. సినిమా నుంచి బయటకు వెళ్లేటప్పుడు నా కథ అనుకుని బరువెక్కిన గుండెతో వెళతారు. ఈ సినిమా నటుడిగా ఆనంద్‌కు ఓ మైలురాయిగా మిగిలిపోతుంది. రానున్న రోజుల్లో సాయి రాజేష్‌తో రెండు సినిమాలు, కలర్ ఫోటో డైరెక్టర్‌తో రెండు సినిమాలు, వీఏ ఆనంద్‌తో ఒక సినిమా, శ్యామ్ సింగరాయ్ దర్శకుడు రాహుల్‌తో మరో సినిమా చేస్తా. ట్యాక్సీవాలా సీక్వెల్ ప్లాన్ ఏం లేదు' అని తెలిపారు.

సరైన మార్పుకి నాంది



మైత్రి.. ది ఫీమేల్ ఫస్ట్ కలెక్టీవ్ పేరుతో ప్రైమ్ వీడియో చెన్నైలో తొలి సెషన్‌ని రిలీజ్ చేసింది. ఐశ్వర్య రాజేష్, మాళవిక మోహనన్, మధుబాల వంటి నాయికలతోపాటు రేష్మ ఘటల, స్వాతి రఘురామన్, యామిని యజ్ఞమూర్తి, అపర్ణ పురోహిత్, స్మృతి కిరణ్ వంటి తదితర సాంకేతిక నిపుణులు ముఖ్యంగా వినోద పరిశ్రమలకు ప్రాతినిధ్యం వహిస్తున్న వీళ్ళంతా నటించారు. గురువారం 'మైత్రి: ఫీమేల్ ఫస్ట్ కలెక్టివ్' తాజా సెషన్‌ను విడుదల చేశారు. ఈ సెషన్‌లో అందరూ తమ వ్యక్తిగత కథనాలతోపాటు చిత్ర పరిశ్రమలో ఉన్న లింగ విబేధాల గురించి, స్టీరియోటైపింగ్, వర్ణవాదం, వయోవివక్ష మొదలైన వాటితో సహా, మహిళా వృత్తినిపుణులు ఎదుర్కొంటున్న సవాళ్లు, రంగాలు వేరు అయినప్పటికీ అన్ని సమస్యలు ఒకే విధంగా ఉన్నాయని వీరందని అభిప్రాయాలతో వ్యక్తమైంది. మైత్రి సరైన దిశలో మార్పుని తెచ్చింది. మహిళలకు, యువతులకు సమాన ప్రాధాన్యత ఇస్తే వీళ్ళు సృష్టించే సరికొత్త ప్రపంచంతో చాలా మందికి ఉపాధి దొరికే అవకాశం ఉందన్నారు.

అంచనాలు పెంచిన టీజర్



ప్రభాస్

ప్రభాస్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో హెూంబలే ఫిలింస్ బ్యానర్‌పై రూపొందుతోన్న పాన్ ఇండియా మూవీ 'సలార్ పార్ట్ 1: సీస్ ఫైర్'. ఈ సినిమా గురించి ప్రకటన వెలువడిన రోజు నుంచి ప్రభాస్ ఫ్యాన్స్, ప్రేక్షకులు ఎంతో ఎగ్జైట్‌మెంట్‌తో వెయిట్ చేస్తున్నారు. ఈ సినిమా టీజర్‌ను గురువారం ఉదయం 5 గంటల 12 నిమిషాలకు విడుదల చేస్తామని ప్రకటించి, ఈ ఎగ్జైట్‌మెంట్‌ని మేకర్స్ మరింతగా పెంచారు. అందరూ ఊహించినట్లే దర్శకుడు ప్రశాంత్ నీల్ తన యూనివర్స్ నుంచి థ్రిల్లింగ్ యాక్షన్ టీజర్‌ను రిలీజ్ చేశారు. పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో ఉన్న టీజర్‌ను చూస్తుంటే ఈ భారీ బడ్జెట్ సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో బాక్సాఫీస్ రికార్డులను తిరగ రాయడం ఖాయమని చిత్ర బృందం నమ్మకాన్ని వ్యక్తం చేసింది. డైరెక్టర్ ప్రశాంత్ నీల్ సృష్టించిన ప్రత్యేకమైన ప్రపంచం 'సలార్'. ఈ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ సినిమాను రూపొందించిన నీల్ దానికి కొనసాగింపుగా ఎన్నో సీక్వెల్స్‌ను రూపొందించుకునేలా ప్లాన్ చేసుకున్నారు. భారీ బడ్జెట్, భారీ తారాగణంతో రూపొందిన 'సలార్' ప్రేక్షకులకు కళ్లు చెదిరే టీజర్‌ను అందించింది. ఇది సలార్ యూనివర్స్‌లోని పార్ట్ 1కు సంబంధించిన టీజర్ మాత్రమే. ఇక థియేట్రికల్ ట్రైలర్‌లో ఇంకెన్ని ఆసక్తికరమైన విషయాలుంటాయనేది అందరిలోనూ క్యూరియాసిటీని ఇది క్రియేట్ చేసింది. ప్రభాస్‌తో పాటు పృథ్వీరాజ్ సుకుమారన్, శ్రుతీహాసన్, జగపతిబాబు వంటి భారీ తారాగణంతో ప్రశాంత్ నీల్ అన్ కాంప్రమైజ్డ్‌గా రూపొందిస్తున్నారు. సెప్టెంబర్ 28న తెలుగు, కన్నడ, హిందీ, మలయాళ, తమిళ భాషల్లో ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా భారీ రేంజ్‌లో విడుదల కానుంది.



ఆటలు

విరాట్.. మళ్లీ అదే తప్పు!

- బలహీనతగా ఆఫ్ సైడ్ ఆవల బంతి
- రాణించిన యశస్వి జైస్వాల్
- విండీస్‌లో భారత్ ప్రాక్టీస్ గేమ్

ఐసీసీ 2025 ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ వేటను మొదలుపెట్టే వేళ టీమ్ ఇండియా స్టార్ బ్యాటర్ ఫామ్ ఆందోళనకు గురి చేస్తోంది. టెస్టు క్రికెట్‌లో విరాట్ కోహ్లి నిష్క్రమణలు ఇటీవల ఒకే తరహాలో ఉంటున్నాయి. తాజాగా టీమ్ ఇండియా అంతర్గత ప్రాక్టీస్ గేమ్‌లోనూ విరాట్ కోహ్లి పాత బలహీనతను బయటపెట్టుకున్నాడు. యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ సాధికారిక ఇన్నింగ్స్‌తో అరంగేట్రానికి రంగం సిద్ధం చేసుకున్నాడు.

నవతెలంగాణ-బ్రిడ్జ్‌టౌన్



ఆఫ్ సైడ్ ఆవల బంతిని ఎదుర్కోవటంలో విరాట్ కోహ్లి వైఫల్యం కొనసాగుతుంది. వెస్టిండీస్‌తో రెండు టెస్టుల సిరీస్‌కు ముందు భారత జట్టు బ్రిడ్జ్‌టౌన్‌లో (బార్బడోస్) రెండు రోజుల అంతర్గత వార్మప్ మ్యాచ్ ఆడుతోంది. 16 మంది భారత ఆటగాళ్లు, కొందరు స్థానిక క్రికెట్ క్లబ్ క్రికెటర్లతో కలిసి టీమ్ ఇండియా రెండు బృందాలుగా విడిపోయి ప్రాక్టీస్ గేమ్ ఆడుతుంది. ప్రాక్టీస్ గేమ్‌లో జైదేవ్ ఉనద్కత్ ఆఫ్ సైడ్‌కు ఆవలగా సంధించిన బంతిని ఆడేందుకు ప్రయత్నించిన విరాట్ కోహ్లి తొలి స్లిప్స్‌లో క్యాచౌట్‌గా దొరికిపోయాడు. ఆఫ్ స్టంప్‌కు దూరంగా వెళ్తోన్న బంతిని వెంటాడి కోహ్లి వికెట్ కోల్పోవటం ఇది తొలిసారి కాదు. విరాట్ కోహ్లి ట్రేడ్ మార్క్ షాట్ కవర్ డ్రైవ్. నాలో, ఐదో స్టంప్ మీదుగా వెళ్తోన్న బంతులను విరాట్ కోహ్లి కవర్ డ్రైవ్‌లు కొడితే చూడముచ్చటగా ఉంటుంది. ఆ బలహీనతే కోహ్లిని ఆఫ్ సైడ్‌కు ఆవలగా వెళ్తోన్న బంతులను ఆడేందుకు ఉసి గొల్పుతుంది. ఇష్టమైన షాట్‌కు కొట్టే ప్రయత్నంలో.. విరాట్ కోహ్లి పదేపదే ఒకే తరహాలో వికెట్ పారేసుకుంటున్నాడు. ప్రాక్టీస్ గేమ్‌లో ఉనద్కత్ వేసిన బంతిని కోహ్లి సరైన ఫుట్‌వర్క్ లేకుండా ఆడాడు. అందుకు మూల్యం చెల్లించాడు. లోకల్ ఫీల్డర్ చేతికి చిక్కి నిష్క్రమించాడు. విరాట్ కోహ్లి బలహీనత తెలిసిన జైదేవ్ ఉనద్కత్ పక్కా లైన్, లెంగ్త్‌తో బంతిని సంధించాడు. విరాట్ కోహ్లి వికెట్‌ను పడగొట్టిన ఘనతను సొంతం చేసుకున్నాడు. వెస్టిండీస్‌తో టెస్టుల్లో విరాట్ కోహ్లి కవర్ డ్రైవ్ షాట్ ఆచితూచి ఆడతాడా? లేదా ఆఫ్ సైడ్ ఆవల బంతులను వెంటాడి పెవిలియన్ బాట పడతాడా? అనేది ఆసక్తికరం.

జైస్వాల్ జోరు : యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ (20) ప్రాక్టీస్ గేమ్‌లో మెరిశాడు. టీమ్ ఇండియా టాప్ ఆర్డర్ బ్యాటర్లు అందరూ ఓ జట్టులో ఉండగా.. ప్రధాన బౌలర్లు అందరూ మరో జట్టులో నిలిచారు. కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి ఓపెనర్‌గా బ్యాటింగ్‌కు వచ్చిన యశస్వి జైస్వాల్ ఆకట్టుకునే ఇన్నింగ్స్ నమోదు చేశాడు. మహ్మద్ సిరాజ్ ఓవర్లో ఆన్ డ్రైవ్, జైదేవ్ ఉనద్కత్‌పై స్కేర్ కట్‌తో కదం తొక్కిన యశస్వి జైస్వాల్ 76 బంతుల్లో అజేయంగా 54 పరుగులు చేశాడు. అజేయ అర్థ శతక ఇన్నింగ్స్‌లో స్వేచ్ఛగా బ్యాటింగ్ చేసిన జైస్వాల్.. ఎటువంటి అసౌకర్యానికి గురి కాలేదు. కెప్టెన్ రోహిత్ శర్మ 67 బంతులు ఎదుర్కొన్న అనంతరం రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగగా.. జైస్వాల్ 76 బంతుల తర్వాత విరామం తీసుకున్నాడు. బ్యాటర్లు అందరూ 50-70 బంతులు ఆడిన అనంతరం ఇతరులకు అవకాశం ఇచ్చేందుకు వెనుదిరిగారు.

నం.3గా గిల్? : భారత టెస్టు జట్టులో నం.3 స్థానంలో సుదీర్ఘ కాలం రాణించిన బ్యాటర్ చతేశ్వర్ పుజార. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ అనంతరం సెలక్టర్లు పుజారాపై వేటు వేశారు. దీంతో నం.3 స్థానంలో యువ క్రికెటర్ అరంగేట్రానికి రంగం సిద్ధమైంది. యశస్వి జైస్వాల్ సహజంగా ఓపెనింగ్ బ్యాటర్. దీంతో అతడిని ఆ స్థానంలోనే ఆడించేందుకు జట్టు మేనేజ్‌మెంట్ సిద్ధమవుతోంది. ఇదే సమయంలో అండర్-19 క్రికెట్, భారత్-ఏ తరఫున శుభ్‌మన్ గిల్ నం.3 బ్యాటర్‌గా, మిడిల్ ఆర్డర్ బ్యాటర్‌గా ఆడాడు. దీంతో శుభ్‌మన్ గిల్‌ను మిడిల్ ఆర్డర్ బ్యాటర్‌గా ప్రయోగించేందుకు చీఫ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ ప్రణాళికలు సిద్ధం చేశారు. అందుకే ప్రాక్టీస్ గేమ్‌లో జైస్వాల్‌ను ఓపెనర్‌గా, గిల్‌ను మిడిల్ ఆర్డర్‌లో పంపించారు. దీర్ఘకాలిక ప్రణాళికలను దృష్టిలో ఉంచుకుని జట్టు మేనేజ్‌మెంట్ ఈ ప్రయోగానికి సిద్ధమవుతోంది.

ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో శుభ్‌మన్ గిల్ ఓపెనర్‌గా బరిలోకి దిగాడు. విరాట్ కోహ్లి నం.4, అజింక్య రహానె నం.5, రవీంద్ర జడేజా నం.6, కె.ఎస్ భరత్ నం.7 స్థానాల్లో బ్యాటింగ్‌కు రావటం లాంఛనమే. దీంతో బ్యాటింగ్ ఆర్డర్‌లో నం.3, ఓ ఓపెనింగ్ స్థానంపైనే స్పష్టత రావాల్సి ఉంది.

ఆ ఒక్క స్థానమే : బ్యాటింగ్ విభాగంలో తుది జట్టులో నిలిచే ఆటగాళ్లు ఖాయం. ఏ స్థానంలో ఆడతారనేది కొంత సస్పెన్స్ ఉంది. కానీ బౌలింగ్ విభాగంలో ఓ స్థానంపై ఉత్కంఠ కొనసాగుతుంది. రెండో స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ నిలువనుండగా.. పేస్ ఆల్‌రౌండర్ శార్దుల్ ఠాకూర్ చోటు సాధించనున్నాడు. హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ నూతన పేస్ దళపతి. సిరాజ్, శార్దుల్‌కు తోడుగా పేస్ బాధ్యతలు పంచుకునే రెండో సీమర్ ఎవరనేది ప్రశ్నార్థకం. ముకేశ్ కుమార్ సీమ్ బౌలింగ్, నవదీప్ సైని అదనపు పేస్‌తో రేసులో నిలువగా.. జైదేవ్ ఉనద్కత్ లెఫ్ట్ ఆర్మ్ పేస్ వైవిధ్యంతో రెండో స్థానం కోసం పోటీపడుతున్నాడు.



2011 రిపీట్ కావాలి!

ఐసీసీ 2023 వన్డే వరల్డ్ కప్ ట్రోఫీ టూర్ కోల్‌కతకు చేరుకుంది. జులై 14 వరకు భారత్‌లో ప్రపంచకప్ ట్రోఫీ టూర్ సాగనుండగా గురువారం కోల్‌కతలోని మోడ్రన్ హైస్కూల్‌లో జరిగిన ట్రోఫీ టూర్ కార్యక్రమానికి భారత క్రికెట్ దిగ్గజం జులన్ గోస్వామి హాజరయ్యారు. రోహిత్‌సేన 2023లో 2011 ధోనీసేన ప్రదర్శన పునరావృతం చేయాలని స్కూల్ విద్యార్థులతో కలిసి ఆకాంక్షించారు. 'గెలుపు, ఓటమి ఆటలో భాగం. కానీ ప్రపంచకప్ క్రికెటర్లు ఎప్పటికీ మనకు హీరోలు. ప్రపంచకప్ జట్టుకు మద్దతుగా నిలిచి.. గెలుపులో భాగమవ్వండి' అని జులన్ గోస్వామి అన్నారు. ప్రపంచకప్ ట్రోఫీ టూర్ తర్వాత తిరువనంతపురం, కోచి నగరాలకు చేరనుంది.

మెరిసిన మయాంక్, తిలక్

- సౌత్ జోన్ 195 ఆలౌట్
- దులీప్ ట్రోఫీ సెమీఫైనల్



బెంగళూర్ : భారత సీనియర్ జట్టుకు ఎంపికైన ఉత్సాహంలో ఉన్న హైదరాబాదీ కుర్రాడు తిలక్ వర్మ.. దులీప్ ట్రోఫీలో కదం తొక్కాడు. బుధవారం ప్రకటించిన భారత టీ20 జట్టులో తిలక్ వర్మ చోటు సాధించాడు. మిడిల్ లోయర్ ఆర్డర్‌లో ఫినిషర్ స్థానం కోసం రింకూ సింగ్‌తో గట్టి పోటీ చవిచూసిన తిలక్ వర్మ.. తొలిసారి జాతీయ జట్టులోకి అడుగుపెట్టాడు. ఇక బెంగళూర్‌లో నార్త్‌జోన్‌తో జరుగుతున్న దులీప్ ట్రోఫీ సెమీఫైనల్ మ్యాచ్‌లో తిలక్ వర్మ (46, 101 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. మయాంక్ అగర్వాల్ (76, 115 బంతుల్లో 10 ఫోర్లు) అర్థ సెంచరీతో మెరిశాడు. కెప్టెన్ హనుమ విహారి (0) సున్నా పరుగులకే నిష్క్రమించాడు. మయాంక్ అగర్వాల్, తిలక్ వర్మ రాణించటంతో సౌత్ జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 195 పరుగులకు ఆలౌటైంది. నార్త్ జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 3 పరుగుల స్వల్ప ఆధిక్యం దక్కించుకుంది. నార్త్ జోన్ రెండో ఇన్నింగ్స్‌లో 51/2తో ఆడుతుంది. ప్రస్తుతం నార్త్ జోన్ 54 పరుగుల ముందంజలో నిలిచింది. మరో సెమీఫైనల్లో సెంట్రల్ జోన్ 128 పరుగులకే కుప్పకూలింది. వెస్ట్ జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 220 పరుగులు చేయగా.. రెండో ఇన్నింగ్స్‌లో 149/3తో ఆడుతోంది. వెస్ట్ జోన్ 241 పరుగుల భారీ ఆధిక్యంలో కొనసాగుతుంది.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు

- కెటిఆర్ జన్మదినం సందర్భంగా నిర్వహణ
- శాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ వెల్లడి



నవతెలంగాణ-హైదరాబాద్ : రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించనున్నట్టు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ వెల్లడించారు. 'తెలంగాణ అభివృద్ధి, హైదరాబాద్ విశ్వనగర ఖ్యాతి మరింత ఇనుమడింప చేయడానికి నిరంతరం కృషి చేస్తున్న యూత్ ఐకాన్ కెటిఆర్. ఆయన పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల నిర్వహణకు పలు క్రీడా సంఘాలు ముందుకు రావటం అభినందనీయం. క్రీడా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే పోటీలకు శాట్స్ సంపూర్ణ సహకారం ఉంటుందని' ఆంజేయ గౌడ్ అన్నారు. జులై 24న కెటిఆర్ పుట్టిన రోజు రాష్ట్ర క్రీడా పోటీలు ఫైనల్స్ నిర్వహించేలా ప్రణాళిక రూపొందించారు. ఈ మేరకు గురువారం ఎల్బీ స్టేడియంలోని శాట్స్ చైర్మెన్ కార్యాలయంలో తెలంగాణ సైక్లింగ్, రోలర్ స్కేటింగ్, రెజ్లింగ్ అసోసియేషన్ ప్రతినిధులు ఆంజనేయ గౌడ్‌తో సమావేశమయ్యారు. సైక్లింగ్, స్కేటింగ్, రెజ్లింగ్ (మహిళలు) పోటీల నిర్వహణపై అసోసియేషన్ ప్రతినిధులతో శాట్స్ చైర్మెన్ చర్చించారు. క్రీడా పోటీల షెడ్యూల్‌ను త్వరలో విడుదల చేయనున్నారు.

ప్రపంచకప్‌కు నెదర్లాండ్స్

- పదో జట్టుగా అర్హత సాధించిన డచ్ జట్టు



న్యూఢిల్లీ : ఐసీసీ వన్డే వరల్డ్‌కప్‌కు నెదర్లాండ్స్ అర్హత సాధించింది. ఐసీసీ వరల్డ్‌కప్ క్వాలిఫయర్ మ్యాచ్‌లో స్కాట్లాండ్‌పై నాలుగు వికెట్ల తేడాతో గెలుపొందిన నెదర్లాండ్స్.. 2023 వరల్డ్‌కప్‌కు టికెట్ బుక్ చేసుకుంది. చివరగా 2011 వన్డే వరల్డ్‌కప్‌లో కనిపించిన డచ్ జట్టు.. 1996, 2003, 2007 ప్రపంచకప్‌లలో సైతం మెరిసింది. రెండు సార్లు చాంపియన్ వెస్టిండీస్ ప్రపంచకప్ పోటీకి దూరం కాగా.. అర్హత టోర్నీలో ఆకట్టుకున్న శ్రీలంక, నెదర్లాండ్స్‌లు చివరి రెండు బెర్త్‌లు దక్కించుకున్నాయి. స్కాట్లాండ్ నిర్దేశించిన 278 పరుగుల లక్ష్యాన్ని 43 ఓవర్లలోనే ఊదేసిన నెదర్లాండ్స్.. మెగా ఈవెంట్‌కు సిద్ధమవుతోంది.

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.